ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 16.03.2025 | సంపుటి : 11 సంచిక : 244 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



పసుపు ధరలు పెంచి

## రైతులను ఆదుకోండి

కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్,మార్చి15(జనంసాక్షి) పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు

మిగతా 2లో..



జగదీశ్‌రెడ్డిపై

## సస్పెన్షన్ ఎత్తివేయాలి

హరీశ్‌రావు వినతి

హైదరాబాద్(జనంసాక్షి): సభాపతిపై జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. జగదీశ్‌రెడ్డికి అవకాశం ఉంటే వివరణ ఇచ్చేవారని చెప్పారు. ఆయనపై సస్పెన్షన్

మిగతా 2లో..



# కేసీఆర్.. అసెంబ్లీకి రా.. కృష్ణా జలాలపై చర్చిద్దాం..

## జర్నలిస్టులంటే నిర్వచనం తేల్చేస్తాం

నోటికొచ్చింది మాట్లాడి.. పోస్టులు పెడితే తోడ్కలు తీస్తా

సోషల్ మీడియాలో తనపై ఇష్టారీతిన పోస్టులపై సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్,మార్చి15(జనంసాక్షి):గత కొన్ని రోజులుగా 'భూ భారతి' పేరుతో తనపై సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెట్టిన అంశంపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనానికి గురయ్యారు. భూభారతిని తీసుకొచ్చి పేదల భూములను పేదలకు ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నందుకు తనపై కోపం పెంచుకుంటున్నారా? అని ధ్వజమెత్తారు. అసలు తనపై అక్కసు వెళ్లగక్కాల్సిన అవసరం ఏమొచ్చిందని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించారు. ''పెయిడ్ ఆర్టిస్టులను తీసుకొచ్చి పార్టీ ఆఫీసులో పెడుతున్నారు. వాళ్లు రికార్డు చేసి

మిగతా 2లో..

## నువ్వు అసెంబ్లీకి వచ్చింది రెండు రోజులు.. తీసుకున్న జీతం రూ. 57లక్షలు

మాజీ సీఎంపై మండిపడ్డ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రధాని మోదీని కలవడంలో రాజకీయం ఏముంది?

కమీషన్లు తీసుకొని హైదరాబాద్ నగరాన్ని సర్వనాశనం చేశారు

రాష్ట్రంలో చెరువులు, కుంటలు మాయం చేశారు

అప్పులకుప్ప చేసింది కాకుండా తిరిగి మాపైనే విమర్శలా..

కేసీఆర్ వందేళ్లు ఆయురారోగ్యాలతో ప్రతిపక్షంలోనే ఉండాలి..

అసెంబ్లీ, మండలిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి15(జనంసాక్షి):మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం

మిగతా 2లో..

## రెండోసారీ నేనే సీఎంని..

నాడు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓట్లు వేస్తే నేడు చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి

మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

2లో

కృష్ణా జలాల్లో తెలంగాణా వాటా

# వదులుకోం

ఈ విషయమై కేంద్రం వద్ద పోరాడుతున్నాం

ఆంధ్రా ప్రాజెక్టులకు బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు తోడ్పాటునందించింది

రాయలసీమ ఎత్తిపోతల పథకమే అందుకు నిదర్శనం

కృష్ణా జలాశయాలను పరిరక్షిస్తాం :మంత్రి ఉత్తమ్

హైదరాబాద్(జనంసాక్షి):కృష్ణా జలాశయాల్లో తెలంగాణా వాటాను వదులు కునే ప్రసక్తే లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు. న్యాయమైన వాటా కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు శనివారం రాష్ట్ర శాసనసభలో బి.ఆర్.ఎస్ సభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి లేవనెత్తిన అంశంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అనుగుణంగా పదేళ్ల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం తోడ్పాటు నందించిందని ఆయన మండిపడ్డారు. కృష్ణా జలాల పంపిణీలో ఆంధ్రప్ర



దేశ్ ప్రభుత్వానికి నాటి బి.ఆర్.ఎస్ పాలకులు పూర్తిగా సహకరించారని,811 టి.యం.సి ల నీటిలో ఆంధ్రప్రదేశ్ కు 511 టి.యం.సి లు తెలంగాణా కు 299 టి.యం.సి లను కేటాయించిన రోజునే బి.ఆర్.ఎస్ నిర్వాహకం బట్ట బయలు అయిందని ఆయన ఎద్దేవా

మిగతా 2లో..

## అమెరికాలో తుపాను బీభత్సం



10 మంది మృతి

న్యూయార్క్(జనంసాక్షి):అమెరికాను పెను తుపాను వణికిస్తోంది! పెద్దఎత్తున టోర్నడోలు విరుచుకుపడుతున్నాయి. దుమ్మూధూళితో కూడిన బలమైన గాలులు ప్రమాదాలకు కారణ మవుతున్నాయి. ఆయా రాష్ట్రాల్లో

మిగతా 2లో..

త్రిభాషా విధానం

## దేశంలో కొత్తదేమీ కాదు

డీలిమిటేషన్‌తో సీట్లు తగ్గవు అది కేవలం దుష్ప్రచారం మాత్రమే

విమానాశ్రయాల తరహాలో రైల్వేస్టేషన్‌ల అభివృద్ధి : కిషన్‌రెడ్డి



హైదరాబాద్(జనంసాక్షి): అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్రప్రభుత్వం వివిధ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి బేగంపేట రైల్వేస్టేషన్‌ను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. రైల్వేలో విప్లవాత్మక మా ర్పులు వస్తున్నాయన్నారు. త్వరలోనే బేగంపేట రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తామని చెప్పారు. మరో పది శాతం పనులు పూర్తికావాల్సి ఉందని వివరించారు. విమానాశ్ర యాల తరహాలో రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామ న్నారు.''రూ.26.55 కోట్లతో మొదటివిడత పనులు జరుగుతున్నాయి. మరో రూ.12 కోట్లతో రెండోవిడత పనులు పూర్తి చేస్తాం. ప్రయాణికులకు ఇబ్బందిలేకుండా దశలవారీగా అభివృద్ధి

మిగతా 2లో..

## సునీతా విలియమ్స్ రాకకు మార్గం సుగమం

ఆమెను తిరిగి భూమిపైకి తీసుకురావడానికి రోదసీలోకి దూసుకెళ్లిన ఫాల్కన్



వాషింగ్టన్,మార్చి15(జనంసాక్షి):మూడోసారి రోదసీలోకి వెళ్లి అంతరిక్షకేంద్రంలోనే చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ త్వరలోనే భూమ్మీద కాలుమోపే దిశగా అడుగులు పడ్డాయి. నాసా-స్పేస్ ఎక్స్‌లు తాజాగా క్రూ-10 మిషన్‌ను చేపట్టాయి. నలుగురు వ్యోమగాముల తో కూడిన ఫాల్కన్ 9 రాకెట్ భారత కాలమానం

మిగతా 2లో..

## కాంగ్రెస్ హయాంలో నేనూ జైలు జీవితం అనుభవించా

కేంద్ర హోం మంత్రి అమిత్ షా



గువాహటి(జనంసాక్షి): అస్సాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తాను కూడా నిర్బంధాలను ఎదుర్కొన్నానని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు నిర్వహించిన ఆందోళన కారణంగా తనని జైల్లో పెట్టారని, తనపట్ల కఠినంగా వ్యవహరించారని పేర్కొన్నారు. డెర్గావ్‌లోని లచిత్ బర్ఫుకాన్ పోలీసు అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం తన విద్యార్థి జీవితాన్ని అమిత్ షా గుర్తు చేసుకున్నారు.''అస్సాంలో హితేశ్వర్ సైకియా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు


మిగతా 2లో..

అమెరికా క్షిపణి దాడిలో

## ఐసిస్ అగ్రనేత మృతి

అబు ఖదీజాను అంతమొందించిన అగ్రరాజ్యం

మార్చి 13న ఇరాకీ ఇంటెలిజెన్స్, భద్రతా దళాల సంయుక్త సహకారంతో ఇరాక్‌లో విజయవంతంగా ఆపరేషన్ ● బలంతోనే శాంతిని సాధించామన్న ట్రంప్





బాగ్దాద్/న్యూయార్క్(జనంసాక్షి): ఉగ్రవాద కట్టడిలో అమెరికాకు భారీ విజయం లభించింది. ఇస్లామిక్ స్టేట్ గ్లోబల్ ఆపరేషన్స్ చీఫ్ అబ్దుల్లా మక్కీ ముస్లిహ్ అల్ రిఫాయ్ అలియాస్ అబు ఖదీజాను అగ్రరాజ్యం మట్టుబెట్టింది. ఇరాకీ ఇంటెలిజెన్స్, భద్రతా దళాల సంయుక్త సహకారంతో ఇరాక్‌లో జరిపిన ఆపరేషన్‌లో అతడిని క్షిపణి ప్రయోగించి హతమార్చింది. ఇందుకు సంబంధించిన వీడియో దృశ్యాలను అమెరికా సెంట్రల్ కమాండ్ విడుదల చేసింది. మార్చి 13న జరిగిన ఈ సీక్రెట్ ఆపరేషన్ వివరాలు తాజాగా బయటికొచ్చాయి. అబు ఖదీజా కారులో వెళ్తుండగా అమెరికా దళాలు క్షిపణి ప్రయోగించింది. దీం తో ఘటనాస్థలంలోనే అతడు మరణించాడు. అతడితో పాటు మరో ఐసిస్ ఉగ్రవాది కూడా చనిపోయినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. దాడి అనంతరం మృతదేహా లను స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరి శరీరాలకు సూసైడ్ బాంబులు అమర్చి ఉన్నాయని, మరిన్ని ఆయుధాలు కూడా వెంట ఉన్నట్లు భద్రతా దళాలు తెలిపాయి. గతంలో ఓ ఆపరేషన్ నుంచి అబు ఖదీజా త్రుటిలో తప్పించుకోగా.. అప్పట్లో అతడి డీఎన్ఏ నమూనాను సేకరించారు. దాని ఆధారంగా తాజాగా డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి ఖదీజా మృతిని ధ్రువీకరించారు. తొలుత ఇరాక్ ప్రధాని అతడి మృతి వార్తను ప్రకటించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా స్పందించారు. ''ఇరాక్‌లో ఐసిస్ అగ్రనేతను హతమార్చాం. అతడి కోసం మా ధైర్యవంతమైన యుద్ధ యోధులు నిర్విరామంగా వేటాడారు. ఇప్పుడు అతడి

మిగతా 2లో..

## జన జీవనంలోకి మావోయిస్టులు

భద్రాద్రి పోలీసుల ఎదుట 64 మంది లొంగుబాటు



భద్రాద్రి కొత్తగూడెం(జనంసాక్షి): తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టు పార్టీలో పని చేసే 64 మంది భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయారు. వీరిలో ఏసీఎం సభ్యులు సహా పార్టీ సభ్యులు ఉన్నారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. దీనికి జిల్లా ఎస్పీ, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా కృషి చేశారని అన్నారు. లొంగిపోయిన 64 మందిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.16 లక్షలు అందజేశారు. పునరావాసంతో పాటు పని, భూమి కల్పిస్తామని ఐజీపీ హామీ ఇచ్చారు. తెలంగాణ సరిహద్దులో ఇంకా 95 మందికి పైగా మావోయిస్టులు ఉన్నారని సమాచారం

మిగతా 2లో..

41 దేశాలపై

## ట్రావెల్ బ్యాన్?



మరో సంచలన నిర్ణయం అమలుకు ట్రంప్ సిద్ధం?

వాషింగ్టన్,మార్చి15 (జనంసాక్షి): ఉద్యోగాల కోతలు, దేశాలపై సుంకాలతో దూకుడు పాలన సాగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక నిర్ణయానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. పదుల కొద్దీ దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే అంశాన్ని ట్రంప్ సర్కారు పరిశీలిస్తున్నారని సమాచారం. 41 దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా త్వరలో ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఒక ఇంటర్నల్ మెమో బయటికొచ్చింది. అందులో మొత్తం ఈ 41 దేశాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు సమాచారం. పది దేశాలతో ఉన్న మొదటి గ్రూప్‌లో ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తరకొరియా వంటివి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాల పౌరులకు వీసాల జారీ

మిగతా 2లో..

రష్యా, ఉక్రెయిన్ యుద్ధ సమస్యను

## పరిష్కరిస్తా

ఆ దిశగా విజయం సాధిస్తా : ట్రంప్

నాడు 24 గంటల్లో యుద్ధం ఆపేస్తానని వ్యంగ్యంగా చెప్పా

9లో

బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య

## రహస్య ఒప్పందాలు జరిగిఉండొచ్చు

బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం

డీలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదు

తెలంగాణలో భారాస పని ఐపోయింది: బండి

కరీంనగర్,మార్చి15(జనంసాక్షి) :బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాష్ట్రంలో పాలన అదుపు తప్పిదని.. కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై బండి స్పందించారు.

మిగతా 2లో..



## ఆయుధాలు వదిలేసి లొంగిపోండి

కనీసం ప్రాణాలైనా దక్కుతాయి

ఉక్రెయిన్ సేనలకు పుతిన్ హెచ్చరిక

మాస్కో(జనంసాక్షి): ఉక్రెయిన్‌తో యుద్ధంలో కాల్పుల విరమణ ఒప్పందం కోసం ఓవైపు చర్చలు జరుగుతున్న వేళ రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్స్క్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్న ఉక్రెయిన్ సేనలు లొంగిపోతే వారు ప్రాణాలతో ఉంటారని హెచ్చరించారు. కీవ్ సేనలపై కనికరం చూపాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విజ్ఞప్తి చేసిన వేళ పుతిన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ''మానవతా అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్న ట్రంప్ పిలుపు నాకు అర్థమైంది. ఆయన సూచన మేరకు ఓ విషయాన్ని స్పష్టంగా చెబుతున్నా. ఒకవేళ వారు (ఉక్రెయిన్ బలగాలు) ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపోతే వారి ప్రాణాలకు గ్యారెంటీ ఇవ్వగలను. రష్యా ఫెడరేషన్‌తో పాటు అంతర్జాతీయ చట్టాల ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటాం'' అని పుతిన్ వెల్లడించారు. అధ్యక్షుడి వ్యాఖ్యలను రష్యా టెలివిజన్ ప్రసారం చేసింది. పశ్చిమ రష్యాలోని కర్స్క్‌లో కొంత భూభాగాన్ని కీవ్ సేనలు తమ అధీనంలోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అక్కడ ఉక్రెయిన్ బలగాలు పౌరులపై నేరాలకు పాల్పడుతున్నారని పుతిన్ ఆరోపించారు. దీన్ని కీవ్ తీవ్రంగా ఖండించింది. అక్కడ తమ సైన్యం పరిస్థితి చాలా క్లిష్టంగా ఉందని పేర్కొంది. ఉక్రెయిన్-రష్యా యుద్ధం నిలిపివేసేందుకు ట్రంప్ ప్రతిపాదించిన 30 రోజుల కాల్పుల విరమణ ఒప్పందానికి పుతిన్ సూత్రప్రాయంగా అంగీకరించిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు స్వయంగా వెల్లడిస్తూ హర్షం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణకు సంబంధించి రష్యా నుంచి మంచి సంకేతాలు వస్తున్నాయని, మాస్కోతో జరిపిన చర్చలు

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
16.03.2025

## సునీతా విలియమ్స్‌కు రాకకు మార్గం సుగమం

ప్రకారం శనివారం ఉదయం 4.33 గంటలకు కెన్నడీ స్పేస్‌సెంటర్ నుంచి నింగిలోకి తీసుకెళ్లింది. దాదాపు తొమ్మిది నెలలుగా సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌అంతరిక్ష కేంద్రం లోనే ఉంటున్న విషయం తెలిసిందే. వారిని భూమిపైకి తీసుకొచ్చేందుకు మూడు రోజుల క్రితం క్రూ-10 మిషన్ ను చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే చివరి నిమిషంలో సాంకేతిక కారణాలతో ఆ ప్రయోగాన్ని నిలిపేశారు. తాజాగా వారిని తీసుకొచ్చేందుకు మళ్లీ ప్రయోగం చేపట్టారు. డ్రాగన్ క్యాప్సుల్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన వారిలో అన్నె మె÷-లకెయిన్, నికోల్ అయర్స్, టకుయా ఒనిషి, కిరిల్ పెస్కోవ్ వ్యోమగాములు ఉన్నారు. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక స్టార్‌లైనర్‌లో ఐఎస్ఎస్‌కు సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌లు చేరుకున్నారు. స్టార్‌లైనర్‌లో సమస్యలు తలెత్తడంతో వారు లేకుండానే అది భూమిపైకి చేరింది. దీంతో వారిని తీసుకురావడానికి పలు అవాంతరాల దాదాపు తొమ్మిది నెలల తర్వాత నలుగురు వ్యోమగాములను ఐఎస్ఎస్‌కు పంపించారు.

## కాంగ్రెస్ హయాంలో నేనూ జైలు జీవితం అనుభవించా

ప్రధాని ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా విద్యార్థులంతా కలిసి ఆందోళన నిర్వహించాం. అప్పట్లో నన్ను 7 రోజుల పాటు జైల్లో పెట్టారు. నా పట్ల కఠినంగా వ్యవహరించారు. నాపై భౌతికంగా దాడి చేశారు కూడా" అని అమిత్ షా అన్నారు. సైకియా అస్సాంకు కాంగ్రెస్ తరఫున రెండు పర్యాయాల పాటు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా అస్సాంలో శాంతికి ఏమాత్రం కృషి చేయలేదని అమిత్ షా దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వచ్చిన 10 ఏళ్లలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగయ్యాయని చెప్పారు. 10 వేల మంది యువత ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. ఈ పోలీసు అకాడమీకి లచినత్ బర్ఫుకన్ పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మకు కృతజ్ఞతలు తెలిపారు. మొఘలుల సామ్రాజ్యకాంక్షను, వారి దాష్టీకాలను ఎదుర్కొన్న వారిలో లచిత్ బర్ఫుకన్ ఒకరు. ఆయన చరిత్ర కేవలం అస్సాంకు మాత్రమే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా తెలియాల్సిన అవసరం ఉందని అమిత్ షా అన్నారు.

## 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్ ?

పూర్తిగా నిలిపివేయ నున్నారని ప్రచారం. ఇక, రెండో గ్రూప్‌లో ఇరిట్రియా, హైతీ, లావోస్, మ యన్మార్, దక్షిణ సూడాన్ దేశాలున్నాయి. వీటిపై పాక్షిక ఆంక్షలు అమలుచేయనున్నారని ఆ మె మోలో పేర్కొన్నారు. ఈ దేశాలకు పర్యటక, వి ద్యార్థి వీసాల వంటివి జారీ చేయకూడదని భావి స్తున్నారు. అయితే వీటికి కొన్ని మినహాయిం పులు కల్పించే అవకాశాలున్నాయి. మూడో గ్రూప్‌లో పాకిస్థాన్, భూటాన్ సహా 26 దేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాలు 60 రోజుల్లోపు తమ 'లోపాలను పరిష్కరించుకోవడానికి' ప్రయత్నాలు చేయకపోతే అక్కడి పౌరులకు వీసా జారీని పాక్షికంగా నిలిపివేయాలని యూఎస్ యంత్రాంగం భావిస్తున్నట్లు ఆ మెమోలో ఉంది. ప్రస్తుతానికి ఈ జాబితాను అమెరికా మీడియా సంస్థలు ప్రచారం చేయగా.. ఇందులో మార్పులు ఉండొచ్చని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆమోదం తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు సమాచారం. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఇలాంటి నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇరాన్ సహా ఏడు ముస్లిం మెజారిటీ దేశాల ప్రయాణికులపై నిషేధం విధించారు. అప్పట్లో ఈ నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. ఇక, 2023లోనూ ట్రంప్ ఈ ప్రణాళికల గురించి ప్రస్తావించారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపడితే గాజా స్ట్రిప్, లిబియా, సోమాలియా, సిరియా యెమెన్ వంటి దేశాల నుంచి పౌరుల రాకపై ఆంక్షలు విధిస్తానని తెలిపారు. దేశ భద్రతకు ముప్పు అని భావించేవారిని అమెరికాలోనికి ఎన్నటికీ రానివ్వబోమని అన్నారు.

## త్రిభాషా విధానం దేశంలో కొత్తదేమీ కాదు

పనులను పూర్తి చేస్తు న్నాం. ఒకప్పుడు రైల్వేస్టేషన్‌కు వస్తే ముక్కు మూసుకొని రావాల్సిన పరిస్థితి ఉండేది. ప్రధాని మోదీ స్వచ్ఛభారత్ ద్వారా స్వచ్ఛ రైల్వేస్టేషన్ పేరుతో వినూత్న మార్పులను తీసుకొచ్చారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ని కూడా అధునాతనంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నాం. బేగంపేట రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే ఉద్యోగులు ఉండేలా చూస్తాం. త్రిభాషా విధానం దేశంలో కొత్తదేమీ కాదు. కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తమపై హిందీ రుద్దుతోందని దుష్ప్రచారం చేస్తున్నారు. ఏ ఒక్కరిపై కూడా బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నం చేయలేదు. ఏ భాష కావాలంటే అందులో చదువుకునే అవకాశం ఉంది. తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీలో డబ్ చేసి రూ.కోట్లు లాభాలను నిర్మాతలు పొందుతున్నారు. వాళ్లకా లాభాలు ఎలా వస్తున్నాయి? భాష పేరుతో దేశాన్ని విభజించాలని చూడటం సరికాదు. ముఖ్యమంత్రిగా స్టాలిన్ ఏం చేశాడో చెప్పి తమిళనాడు ప్రజల్ని ఓట్లు అడగాలి. ఆయనేం చేయలేదు కాబట్టే భాష పేరు మీద దుష్ప్రచారం చేస్తూ ఎన్నికలు దాటేయాలని చూస్తున్నారు. పునర్విభజనకు సంబంధించి 2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానం రాలేదు. డీ లిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయనేది దుష్ప్రచారం మాత్రమే" అని కిషన్‌రెడ్డి చెప్పారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య రహస్య ఒప్పందాలు జరిగిఉండొచ్చు

బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు.. బీజేపీని అడిగే ఇచ్చారా అని ప్రశ్నించారు. పంటలు ఎండుతుంటే కాంగ్రెస్‌కు పట్టదా అని నిలదీశారు. బీఆర్ఎస్‌ను జాకీ పెట్టి లేపినా ఇక లేవదని విమర్శించారు. డీలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు. ఒక వర్గం, ప్రాంతం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు. కేంద్రం ప్రకటన చేయకముందే ప్రతిపక్షాలు హడావుడి చేస్తున్నాయని అన్నారు.

## పసుపు ధరలు పెంచి రైతులను ఆదుకోండి

ఆయన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. పసుపు ధర పడిపోయే సూచనలు కనిపిస్తున్నాయం మంత్రి లేఖ రాశారు. రాష్ట్రంలో పసుపు ధరలపై దృష్టి సారించి పసుపు రైతులను ఆదుకోవాలని తుమ్మల లేఖలో కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద పసుపును కొనుగోలు చేయాలని కోరారు. ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపు సేకరణ చేయాలనీ కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌ను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో పసుపు సాగు సుమారు 42,093 ఎకరాలు అని.. 1,25,436 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. ప్రస్తుతం, పసుపు ధర క్వింటాల్‌కు రూ.17,000 నుంచి రూ.11,000 మధ్య ఉందన్నారు. అయితే ఇది మరింత తగ్గే సూచనలు ఉన్నాయన్నారు. ఇంకా గత సంవత్సరం పసుపు నిల్వలు అమ్ముడుపోలేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో పసుపు ధరల నాణ్యత ఆధారంగా దాదాపు 17? నుంచి 27? వరకు తగ్గాయన్నారు. రైతులను ఆర్థిక నష్టాల నుంచి రక్షించడానికి తక్షణ జోక్యం చేసుకోవాలని వినతి చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సు మేరకు సాగు ఖర్చు ఆధారంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రైస్‌తో ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపును కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలో కోరారు. అంతకు ముందు కూడా కేంద్రమంత్రికి లేఖ రాసిన మంత్రి.. మార్చి నెలలో అధిక మొత్తంలో పసుపు పంట మార్కెట్ కు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

# కేసీఆర్.. అసెంబ్లీకి రా.. కృష్ణాజలాలపై చర్చిద్దాం..

మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయలసీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్ట్ పనులే చేపట్టలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సానుభూతి చూపించాల్సిన బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ మండిపడ్డారు. 'మీ స్ట్రేచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదా. బీఆర్ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉందని అన్నా.. తప్పేముంది. నేను కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీష్ రావు విమర్శిస్తున్నారు. కేసీఆర్ వందేళ్లు జీవించి ప్రతిపక్షంలోనే ఉండాలని కోరుకుంటున్నా' అంటూ సీఎం వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వానికి ప్రజాస్వామ్య విలువలు పాటించలేదని విమర్శించారు. మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం అవమానించిందన్నారు. గవర్నర్ ప్రసంగం గాంధీభవన్‌లో కార్యకర్త ప్రసంగంలా ఉందని కొందరు తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉండదని.. తమ కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాపాలన అని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తి కాదన్నారు. బలహీనవర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అవహేళన చేసిందంటూ వ్యాఖ్యలు చేశారు సీఎం. అయితే సీఎం మాట్లాడుతున్న సమయంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం ప్రసంగాన్ని వినబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నానే మిగులుతుందంటూ ఎద్దేవా చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన అంశాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయని తెలిపారు. కనీస అవగాహన లేకుండా విపక్ష నేతలు మాట్లాడుతున్నారన్నారు. ప్రజల కోసం విపక్షాలు సూచనలు చేస్తే స్వీకరిస్తామన్నారు. గత ప్రభుత్వం కేబినెట్ ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగం ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు గవర్నర్ వ్యవస్థపై నమ్మకం లేదన్నారు. అప్పులతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. మొదటి ఏడాదిలోనే రూ.20 వేల కోట్లకుపైగా రుణమాఫీ చేశామన్నారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామన్నారు. రైతుల నుంచి ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తామని వెల్లడించారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. గతంలో ఎక్కడ పంట పండినా కాళేశ్వరం వల్లే అన్నారని.. కానీ కాళేశ్వరం నీళ్లు లేకున్నా రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిందని తెలిపారు. గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేసిందన్నారు. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ అనలేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

కేసీఆర్ అసెంబ్లీకి వచ్చింది రెండ్రోజులు..

తీసుకున్న జీతం రూ.57లక్షలు: సీఎం రేవంత్‌రెడ్డి

భారాస అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం లేదని అధికార పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శాసన సభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.'కేసీఆర్ శాసనసభకు వచ్చింది రెండు సార్లు మాత్రమే. శాసనసభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా ఆయన తీసుకున్న జీత భత్యాలు రూ.57,84,124. డిసెంబరు 2023 నుంచి 28 ఫిబ్రవరి 2025 వరకు.. దాదాపు 15 నెలలుగా జీత భత్యాల రూపంలో ఆయన తీసుకున్న ప్రభుత్వ సొమ్ము ఇది. శాసనసభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసింది. ఆయన మాత్రం రెండు సార్లే అసెంబ్లీకి వచ్చారు. నియోజకవర్గ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎక్కడా పర్యటనలకు కూడా వెళ్లలేదు. ప్రజా సమస్యలపై చట్ట సభల్లో ప్రస్తావించిన సందర్భాలు లేవు. కొవిడ్ సమయంలో వర్క్ ఫ్రమ్ హోం ఫెసిలిటీ ఉండేది. ఇప్పుడు అది కూడా లేదు. రాజకీయాల్లో వర్క్ ఫ్రమ్ హోం.. వర్క్ ఫ్రమ్ ఫామ్ హౌస్ వంటిది ఏమైనా ఉందా? వారి బాధ్యతలు నెరవేర్చడం లేదు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

ప్రధాని మోదీని కలవడంలో రాజకీయం ఏముంది?

దిల్లీ పర్యటన పేరుతో ఎలాంటి దుబారా చేయడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రాల సీఎంలకు పెద్దన్న లాంటివారని..ఆయన్ను తాను కలవడంలో రాజకీయం ఏముందని ప్రశ్నించారు. ప్రధాని, కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు రాష్ట్రాల అభివృద్ధికి దోహదపడతాయని.. అందువల్ల కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు. కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసమే ప్రధాని మోదీని కలిశానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "ప్రధానిని గౌరవించే విజ్ఞత మాది. రాజకీయాలకు వచ్చినప్పుడు నేను కాంగ్రెస్ నేతను.. ఆయన భాజపా నాయకుడు. అవసరమైతే మహేశ్వర్‌రెడ్డిని దిల్లీ తీసుకెళ్తాం. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నాలుగు సార్లు కలిశాం. నిర్మలాసీతారామన్, అమిత్ షాలను కూడా కలిశాం" అని సీఎం వివరించారు.కమీషన్లు తీసుకొని హైదరాబాద్ నగరాన్ని సర్వనాశనం చేశారని సీఎం విమర్శించారు. చెరువులు, కుంటలు మాయం చేశారన్నారు. అపార్ట్‌మెంట్‌లకు తగినట్లు డ్రైనేజీ వ్యవస్థ లేకుండా పోయిందన్నారు.

## జర్నలిస్టులంటే నిర్వచనం తేల్చేస్తాం

సోషల్ మీడియాలో పెడితే పోలీసులు కేసు పెట్టారు. వారు సామాజిక మాధ్యమాల్లో పెట్టిన భాషను ఒకసారి చూడండి. అసలు జర్నలిస్టు అంటే ఎవరు?అని ఈ సందర్భంగా నేను అడగాలనుకుంటున్నా. ఎవరు పడితే వాళ్లు ఒక ట్యూబ్ (ఛానెల్) పట్టుకొని ఇష్టారాజ్యంగా మాట్లాడితే వాళ్లు జర్నలిస్టులు అవుతారా? వాళ్లు వాడే భాష చూస్తే రక్తం మరిగిపోతోంది. ప్రజా జీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడుతున్నాం. కుటుంబసభ్యులను అంతేసి మాటలు అంటుంటే.. అసలు మీరు మనుషులేనా? మీకు భార్యాబిడ్డలు, తల్లిదండ్రులు లేరా? మీ అమ్మనో.. చెల్లినో.. భార్యనో.. ఈ రకంగా మాట్లాడితే నువ్వు వింటావా?""నా భార్యను, బిడ్డను తిడితే నాకు నొప్పి అవుతుంది. ఒక ఆడపిల్లను అవమానిస్తుంటే మీకు నొప్పి రాదా? ఏ సంస్కృతిలో ఉన్నామని నేను అడుతున్నా. ముఖ్యమంత్రిగా చెబుతున్నా.. ఒక్కొక్కరి తోడ్కలు తీస్తా. ప్రజా జీవితంలో ఉన్న మా గురించి మాట్లాడండి.. విమర్శించండి. అంతేకానీ ఇంట్లో ఉన్న ఆడవాళ్లపై మాట్లాడే సంస్కృతి ఎక్కడి నుంచి వచ్చింది. నోటికొచ్చింది మాట్లాడి.. వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేయించడం ఏ పైశాచిక ఆనందం. వాళ్లు తిట్టిన తిట్ల చోట నా పేరు తీసేసి మీ పేరు రాసుకొని వినండి. అవి విన్నాక అన్నం తినబుద్ధి అవుతుందేమో చూడండి" అని సీఎం అసహనం వ్యక్తం చేశారు.

## రెండోసారీ నేనే సీఎంని..

హైదరాబాద్,మార్చి15(జనంసాక్షి):రెండో సారి కూడా తానే ముఖ్యమంత్రి అవుతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనమండలి వాయిదా అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'మొదటి సారి భారాసపై వ్యతిరేకతతో ఓటు వేశారు. రెండో సారి మా మీద నమ్మకంతో ప్రజలు ఓటేస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తా. ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసి ప్రజల వద్దకు వెళతాం. సంక్షేమ పథకాల లబ్దిదారులే మా ఓటర్లు అని అన్నారు. నేను పనిని నమ్ముకొని ముందుకు వెళ్తున్నా. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ జరిగింది. కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తాం. వారంతా ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు మాకే వేస్తారు. గతంలో నేను చెప్పింది జరిగింది.. భవిష్యత్‌లోనూ నేను చెప్పిందే జరుగుతుంది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు వందశాతం బకాయిలు చెల్లిస్తాం. ఆదాయాన్ని పెంచి..పేదలకు పంచడమే మా విధానం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల వద్దకు వెళతానని ఆయన శాసనమండలిలో మీడియాతో ముచ్చటించిన సందర్భంలో అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని రేవంత్ చెప్పారు. . తాను పనిని నమ్ముకుని ముందుకు వెళుతున్నానని, సంక్షేమ పథకాల లబ్దిదారులే తమ ఓటర్లని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు ప్రజలు తనను నమ్మి మళ్లీ గెలిపిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## కృష్ణా జలాల్లో తెలంగాణా వాటా

# వదులుకోం

చేశారు.పైగా కృష్ణా బేసిన్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాజెక్టు లు నిర్మిస్తుంటే వారికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆయన దుయ్యబట్టారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం అందుకు నిదర్శనమన్నారు కృష్ణా జలాశయాలలో తెలంగాణాకు జరిగిన అన్యాయంపై ఆయన గణాంకాలతో వివరించారు. కే.ఆర్.యం.బి లెక్కల ప్రకారం 2014 లో బి.ఆర్.ఎస్ పార్టీ పాలనా పగ్గాలు చేపట్టిన రోజు నుండి 2021 వరకు కృష్ణా జలాశయాలలో ఆంధ్రప్రదేశ్ 64 శాతం వినియోగిస్తే తెలంగాణా కేవలం వాడుకున్న నీటి శాతం కేవలం 36 శాతం మాత్రమే నన్నారు.బి.ఆర్.ఎస్ పాలకుల పాలనలో ఇదే కృష్ణా జలాశయాలలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 44,000 క్యూసెక్కుల నుండి 2023 నాటికి 92,600 క్యూసెక్కుల పెంచుకున్నారని,అదే విదంగా ఆర్.ఎల్.ఐ. సి,వెలిగొండ ప్రాజెక్టు ల నిర్మాణాన్ని అడ్డుకోలేక పోయారని ఆయన విమర్శించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణాలు తెలంగాణా లోని కల్వకుర్తి, నెట్టెంపాడు,పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు లపై తీవ్ర ప్రభావం చూపయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బి.ఆర్.ఎస్ పాలనలో జరిగిన పోరపాట్లను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం దగ్గర పోరాడుతుందన్నారుఉభయ రాష్ట్రాలలో ఎవరు ఎంత నీరు వినియోగిస్తున్నారో అన్నది తెలుసుకునేందుకు వినియోగించాల్సిన టెలిమెట్రి పరికరాలను అమర్చడంలో కూడా బి.ఆర్.ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం టెలిమెట్రి పరికరాలను అమర్చేందుకు నిర్ణయం తీసుకుందని ఇండకయ్యే ఖర్చులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వాటా మొత్తాన్ని ఇవ్వక పోయిన తెలంగాణ ప్రభుత్వం సొంత నిధులతో ఏర్పాటు చెయ్యబోతున్నట్లు ఆయన వెల్లడించారు. అంతే గాకుండా కృష్ణా జలాశయాలలో తెలంగాణా వాటాను తేల్చేందుకు కేంద్రవద్ద పోరాడు తున్నామని పేర్కొన్నారు.

## అమెరికాలో తుపాను బీభత్సం

100కుపైగా కార్చిచ్చులు చెలరేగాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఇప్పటివరకు పది మృతి చెందారు. మిసోరీలోని బేకర్స్‌ఫీల్డ్ ప్రాంతంలో టోర్నడో ధాటికి ఇద్దరు మృతి చెందగా.. పలువురికి గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. టెక్సాస్ పాన్‌హ్యాండిల్‌లోని అమరిల్లో కౌంటీలో మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు.మిస్సోరీలో టోర్నడోలు బెంబేలెత్తిస్తున్నాయి. దీంతో స్థానికంగా పలు భవనాలు దెబ్బతిన్నాయి. అలబామా, కెంటకీ, మిసిసిపీ, టెనసీ, ఇల్లినోయీ, ఇండియానా, టెక్సాస్, టెన్నెసీ రాష్ట్రాలకూ టోర్నడోల ముప్పు పొంచి ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. కెనడా సరిహద్దు నుంచి టెక్సాస్ వరకు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అంచనా. ఓక్లహోమా, మిస్సోరీ, న్యూ మెక్సికో, టెక్సాస్, కాన్సస్‌లలో కార్చిచ్చులు చెలరేగడంతో ఆయా ప్రాంతాల నుంచి ఖాళీ చేయాలని నివాసితులను ఆదేశించింది.మరోవైపు.. మిన్నెసోటా, సౌత్ డకోటాలోని కొన్ని ప్రాంతాలకు మంచు తుపాను ముప్పు పొంచి ఉందని వాతావరణ అధికారులు హెచ్చరించారు. మార్చిలో ఇలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు అసాధారణమేమీ కాదని, అయితే.. ఈసారి విస్తృతి, తీవ్రత అధికంగా ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం నిపుణుడు బిల్ బంటింగ్ చెప్పారు.

## జన జీవనంలోకి మావోయిస్టులు

– భద్రాద్రి పోలీసుల ఎదుట 64 మంది లొంగుబాటు

ఉందని, వారు కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఎస్పీ, సీఆర్?పీఎఫ్? సిబ్బంది, పోలీస్ సిబ్బందిని ఐజీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## అమెరికా క్షిపణి దాడిలో ఐసిస్ అగ్రనేత మృతి

దుర్భర జీవితం ముగిసింది. బలంతోనే శాంతిని సాధించాం" అని తన ట్రూత్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. అబు ఖదీజా ఐసిస్ ముఠాలో రెండో అత్యంత శక్తిమంతమైన నాయకుడిగా ఉన్నాడు. ఈ సంస్థ గ్లోబల్ ఆపరేషన్స్‌ను పర్యవేక్షిస్తున్న అతడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రమాదకర ఉగ్రవాదుల్లో ఒకడు. 2023లో అతడిపై అగ్రరాజ్యం ఆంక్షలు విధించింది. ఐసిస్‌కు వ్యతిరేకంగా అమెరికా నేతృత్వంలోని సంకీర్ణ భద్రతా దళం కొన్నేళ్లుగా కీలక మిలిటరీ ఆపరేషన్లు చేపట్టింది. ఫలితంగా 2017 నాటికి ఇరాక్, 2019 నాటికి సిరియాలో ఈ సంస్థను చాలావరకు నిర్వీర్యం చేశారు. అయినప్పటికీ ఈ రెండు దేశాల్లో మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికీ ఈ గ్రూప్ నాయకులు నక్కి తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు.

## ఆయుధాలు వదిలేసి లొంగిపోండి..

ఫలప్రదమయ్యాయని అన్నారు. యుద్ధం త్వరలో ముగిసే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్‌ను కనికరించాలని పుతిన్‌కు తాను విజ్ఞప్తి చేసినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ పరిణామాల వేళ పుతిన్ మళ్లీ తాజా హెచ్చరికలు చేయడం చర్చనీయాంశమైంది. కాల్పుల విరమణను తిరస్కరించేందుకు రష్యా సిద్ధమవుతోందని ఇప్పటికే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఆరోపించారు.

## జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

ఎత్తివేయాలని కోరారు. "సభాపతి అంటే మాకు ఎంతో గౌరవం. ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించాం. సభా సంప్రదాయాలు పాటించాలని మాకు మా అధినేత ఎప్పుడూ చెబుతుంటారు. సభాపతిని అగౌరవపరచాలనన్న ఉద్దేశం మాకు ఎప్పుడూ లేదు. జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్‌ను పునఃపరిశీలించాలని కోరుతున్నాం" అని హరీశ్‌రావు తెలిపారు.

## ఓటర్ కారుతో ఆధార్ అనుసంధానం!

– ఓటరు ఐడీల్లో అవకతవకల పరిష్కారానికి కీలక నిర్ణయం తీసుకోనున్న సీఈసీ

**న్యూఢిల్లీ, మార్చి15(జనంసాక్షి):**ఓటరు ఐడీల్లో జరిగిన అవకతవకల ఆ సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటు యూఐడీఏఐ సీఈవోతో భేటీకానున్నారు. ఓటరు ఐడెంటిటీ కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలన్న అంశంపై చీఫ్ ఎలక్షన్ కమీషనర్ నిర్ణయం తీసుకోనున్నారు. ఎలక్టోరల్ డేటాలో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టే ఆలోచనతో ఓటరు-ఆధార్ కార్డు సీడింగ్ గురించి చర్చించనున్నారు. అయితే వాలంటరీ పద్ధతిలో ఆధార్ డేటాబేస్‌తో ఓటరు ఐడీలను సీడింగ్ చేసే అవకాశం ఇప్పటికే ఉన్నది. కానీ అక్రమాలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో.. ఈ ప్రక్రియను కచ్చితంగా పాటించే రీతిలో చర్యలు చేపడుతున్నారు. ఉడాయ్ సీఈవోను కూడా చీఫ్ ఎన్నికల అధి కారి ఈ అంశంపై కలవనున్నారు. ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో .. ఓటరు రోల్స్‌లో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు బీజేపీ ఓటర్ జాబితాలను మార్చేసినట్లు ఆమ్ ఆద్మీ ఆరోపించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఈసీఐ తొలగించినట్లు కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

## కోకాపేటలో అగ్నిప్రమాదం..

### ఐటీ ఉద్యోగులకు తీవ్ర గాయాలు

హైదరాబాద్: కోకాపేటలో ఉన్న జీఏఆర్ భవనంలో శనివారం సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ఐటీ ఉద్యోగులు తీవ్రంగా గాయపడ్డారు. స్పందించిన సహోద్యోగులు గాయపడిన వారిని వెంటనే సమీపంలోని కాంటినెంటల్ ఆస్పత్రికి తరలించారు.అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

## సోషల్ మీడియా ద్వారా భారాస లబ్ధి పొందాలని చూస్తోంది

– మంత్రి సీతక్క

హైదరాబాద్: భారాస.. సోషల్ మీడియా ద్వారా లబ్ధి పొందాలని చూస్తోందని మంత్రి సీతక్క ఆరోపించారు. "సోషల్ మీడియా ద్వారా నేను కూడా చాలా ఇబ్బంది పడ్డాను.నాపై పెట్టిన పోస్టులకు మానసికంగా ధైర్యం కోల్పోయా. నిజాయతీగా పనిచేసే మహిళల ధైర్యాన్ని సోషల్ మీడియా దెబ్బతీస్తుంది. ఒక మంచి పని చేసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తే దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరో పది మంది సాయం చేసేలా ఉండాలి. మార్చురీ అన్న పదం ఒక వ్యక్తిని ఉద్దేశించి అన్నది కాదు.. ఒక పార్టీని అన్నారు.రాజకీయంగా ఎదుర్కోవాలి.. కానీ, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడమేంటి? బాడీ షేమింగ్ చేయకూడదు. సోషల్ మీడియాకి హద్దు ఉండాలి. అబద్ధాలకి బ్రాండ్ అంబాసిడర్‌గా భారాస మారింది. ఒక అబద్ధాన్ని వంద సార్లు చెబితే నిజం అవుతుందని ఆ పార్టీ నమ్ముతోంది. సోషల్ మీడియాలో భాజపా, భారాస అన్నదమ్ములు. సోషల్ మీడియాలో పెట్టే పోస్టుల విషయంలో కట్టడికి ఒక చట్టం తీసుకు రావాలి" అని మంత్రి సీతక్క అన్నారు.

## హిందీకి మేం వ్యతిరేకం కాదు

### జాతీయ విద్యా విధానం పేరుతో దక్షిణాదిపై ఇతర భాషలను బలవంతంగా రుద్దే విధానాన్ని మాత్రమే ఆమోదించం:డీఎంకే ప్రతినిధి డాక్టర్ సయ్యద్ హఫీజుల్లా

**చెన్నై(జనంసాక్షి):**తమిళనాడు ఎప్పుడూ హిందీని వ్యతిరేకించినట్టు కాదని, మేము వ్యతిరేకించేది ప్రజలపై హిందీ లేదా మరే ఇతర భాషను బలవంతంగా రుద్దొద్దని డాక్టర్ హఫీజుల్లా అన్నారు. తమిళనాడు సుదీర్ఘ కాలంగా హిందీకి బలవంతపు ప్రాధాన్యత ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో భాషా విధానం, విద్యలో ప్రాంతీయ భాషల ప్రాముఖ్యతను ప్రోత్సహించేందుకు డీఎంకే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా కేంద్రం హిందీని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తోందని, అయితే తాము దీన్ని నిరంతరం వ్యతిరేకిస్తున్నామని ఆయన చెప్పారు. హిందీని స్వేచ్ఛగా నేర్చుకోవాలనుకునే వారికి ఎలాంటి అభ్యంతరం లేదని, ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ క్రమంలో తమిళనాడు భాషా విధానంపై పవన్ కల్యాణ్‌కు సరైన అవగాహన లేనట్లు ఉందన్నారు. తమిళ సినిమాలు హిందీలోకి డబ్ చేయడం వాణిజ్య ప్రయోజనాల కోసం మాత్రమేనని డీఎంకే నాయకులు అన్నారు. మూవీలు డబ్బింగ్ చేయడం ఒక వ్యాపార నిర్ణయం. కానీ భాషా విధానం ఒక సామాజిక, రాజకీయ అంశం. వీటిని కలిపి చూడటం తగదని హఫీజుల్లా స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇష్టంతో హిందీ నేర్చుకోవాలనుకుంటే వారికి ఎలాంటి అడ్డంకులు లేవన్నారు. కానీ, ప్రభుత్వం అనుసరించాల్సిన భాషా విధానం వేరుగా ఉంటుందని డీఎంకే తెలిపింది. సీనియర్ డీఎంకే నాయకుడు టికెఎస్ ఎలంగోవన్ మాట్లాడుతూ తమిళనాడు భాషా విధానం చాలా కాలంగా స్థిరంగా ఉందని చెప్పారు. 1938 నుంచే తమిళనాడు హిందీకి వ్యతిరేకంగా పోరాడుతోంది. 1968లో ద్విభాషా విధానం అమలులోకి వచ్చింది. పవన్ కళ్యాణ్ అప్పటికీ జన్మించలేదు కూడా. తమిళనాడు భాషా విధానంపై ఆయనకు అవగాహన ఉండకపోవచ్చని ఎలంగోవన్ వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ ఇటీవల తమిళనాడు రాజకీయ నాయకులపై విమర్శిస్తూ, తమిళ సినిమాలు వాణిజ్య ప్రయోజనాల కోసం హిందీలోకి డబ్ చేయించుకోవడం అర్థం అయితే, అదే హిందీని వ్యతిరేకించడమంటే ఏంటని ప్రశ్నించారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేయడంతో డీఎంకే, ఇతర తమిళ రాజకీయ నేతలు తీవ్రంగా స్పందించారు.



# రాష్ట్రంలో పాలన అదుపు తప్పింది

- కాంగ్రెస్, బీఆర్ఎస్ రహస్య సమావేశాలు
- జాకీ పెట్టిలేసినా బీఆర్ఎస్ లేవదు : బండిసంజయ్

**కరీంనగర్‌బ్యూరో, మార్చి15 (జనంసాక్షి) :** రాష్ట్రంలో పాలన అదుపు తప్పిదని.. కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై బండి సంజయ్ స్పందించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు.. బీజేపీని అడిగే ఇచ్చారా అని ప్రశ్నించారు. పంటలు ఎండుతుంటే కాంగ్రెస్‌కు పట్టదా అని నిలదీశారు. బీఆర్ఎస్‌ను జాకీ పెట్టి లేపినా ఇక లేవదని విమర్శించారు. డిలీమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు. ఒక వర్గం, ప్రాంతం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు. కేంద్రం ప్రకటన చేయకముందే ప్రతిపక్షాలు హడావుడి చేస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారిందని బండి సంజయ్ ఆరోపించారు.

# బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలి

- ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారం
- శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




**హైదరాబాద్, మార్చి 15 (జనంసాక్షి) :** బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదికను వెంటనే బహిర్గంత చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి లేరు కాబట్టి ప్రజల మనోభావాలను అనుగుణంగా ఆయన నిర్ణయాలు ఉండడం లేదని, ముఖ్యమంత్రికి తెలంగాణ ఆత్మ లేదని మండిపడ్డారు. శనివారం నాడు శాసన మండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొని ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... రికార్డు స్థాయిలో వరి పండిందని గవర్నర్ తన ప్రసంగంలో అన్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే 2.6 కోట్ల మెట్రిక్ టన్నుల వరి పండిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ముందు కేవలం 64 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే పండేదని గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం జరిగిందో చెప్పడానికి ఇదే నిదర్శనమని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విస్మరిస్తోందని నిలదీశారు. కాళేశ్వరంలోని మేడిగడ్డను బూచిగా చూపించి మొత్తం తెలంగాణ పంటలను ఎండబెట్టడం సబబు కాదని సూచించారు. డెడికేటెడ్ కమిషన్ తో పాటు ఎస్సీ వర్గీకరణపై షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలను ప్రభుత్వం ఎందుకు అసెంబ్లీలో పెట్టడం లేదు ? అని నిలదీశారు. సర్వే ద్వారా సేకరించిన వివరాల్లో కులాల వారీగా, గ్రామాల వారీ వివరాలను ఎందుకు బహిర్గతం చేయడం లేదు ? అని అడిగారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టే లోపు చట్టసభల్లో ఆ వివరాలు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికను కూడా అసెంబ్లీలో, మండలిలో పెట్టాలని సూచించారు. గత 15 నెలల్లో రాష్ట్రానికి వచ్చిన పెట్టబడులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలు తెలంగాణ నుంచి తమిళనాడు, గుజరాత్ కు తరలివెళ్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, కాబట్టి ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ పడిపోయి ప్రజల్లో అభద్రత భావం ఏర్పడిందని, ఎల్ఆర్ఎస్ కు ఫీజులు తీసుకోబోమని.. ఇప్పుడు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని విమర్శించారు. హైడ్రాతో హైదరాబాద్ లో విధ్వంసం సృష్టించడం సరికాదు. ఇక జయజయహే తెలంగాణ గీతానికి ఆంధ్రా వ్యక్తితో సంగీతం ఇప్పించడం సరికాదని, తెలంగాణలో సంగీత దర్శకులు లేరా ? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉద్యమ కాలంలో పార్టీలకతీతంగా తెలంగాణ తల్లికి నాయకులు దండలు వేశారని, ఇప్పుడు అదే తెలంగాణ తల్లి విగ్రహ రూపం మార్చడం బాగలేదని తేల్చిచెప్పారు. ఆత్మగౌరవానికి చిహ్నంగా ఉందని ప్రభుత్వం చెబుతున్నదాన్ని ప్రజలు అంగీకరించడం లేదని తెలిపారు. దాశరథి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం ఒక కార్యక్రమం కూడా చేయడం లేదని, వెంటనే దాశరథి శతజయంతి సందర్భంగా ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వానికి సూచన చేశారు. అలాగే, మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం రాజకీయంగా అవకాశాలు ఇవ్వకపోవడం సరికాదని సూచించారు. గంగా జమునా తెహజీబ్ వంటి తెలంగాణలో మైనారిటీలను కాంగ్రెస్ పార్టీ విస్మరిస్తోందని, మైనారిటీ మంత్రి లేకుండా ఎప్పుడూ మంత్రివర్గం లేదని అన్నారు. మరోవైపు, ఎమ్మెల్సీ తాతా మధును ఉద్దేశించి సభలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేసిన "న్యూసెన్స్" అనే వ్యాఖ్యను ఎమ్మెల్సీ కవిత తప్పుబట్టారు. ఆ పదాన్ని రికార్డుల్లో నుంచి తొలగించాలని చైర్మన్ కు మండలిలో విజ్ఞప్తి చేశారు. దానికి స్పందించిన చైర్మన్ సుఖేందర్ రెడ్డి.. అది అన్ పార్లమెంటరీ పదమైతే తప్పకుండా తొలగిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... శాసన మండలిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెబుతున్న పచ్చి అబద్దాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తుంటే... న్యూసెన్స్ చేయవద్దని చైర్మన్ సుఖేందర్ రెడ్డి కామెంట్ చేశారని, ఆ వ్యాఖ్యను రికార్డుల్లో నుంచి తొలగించాలన డిమాండ్ చేశారు. గతంలోనూ తమ సభ్యులను ఉద్దేశించి ఏకవచనంతో మాట్లాడారని, బీఆర్ఎస్ ఎమ్మెల్సీలకు శాసన మండలిలో సముచిత గౌరవం ఇవ్వలేదని, ఇది ప్రభుత్వ కక్షసాధింపులో భాగమేనని ధ్వజమెత్తారు.

# బీసీ గురుకుల పాఠశాలల్లో బ్యాగ్ లాగ్ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

- దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఈనెల 31
- ఎంజేపి కార్యదర్శి బడుగు సైదులు

**హైదరాబాద్, మార్చి 15 (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న 6, 7, 8, 9వ తరగతుల సీట్లను భర్తీ చేయడానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఈ నెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్ లైన్‌లో **www.mjptbcwreis.telangana.gov.in** లేదా **https://mjptbcadmissions.org** వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. 6, 7, 8, 9వ తరగతుల (ఇంగ్లీష్ మీడియం)లో మొత్తం 6,832 బ్యాగ్ లాగ్ సీట్లు ఉన్నాయని, అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 20-04-2025 (ఆదివారం)న ఉదయం 10.00 గంటల నుంచి నుండి మధ్యాహ్నం 12. 00 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ప్రవేశ పరీక్షలో వచ్చిన మెరిట్ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని, ప్రవేశ పరీక్షకు అర్హతగల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం, అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని కార్యదర్శి సూచించారు.



# బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకొస్తే అసదుద్దీన్‌ను దేశం నుంచి వెళ్లగొడతాం

- రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మార్చి 15 (జనంసాక్షి) :** బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా చేస్తామని హెచ్చరించారు. లేదా నేను బీజేపీలో జాయిన్ అవుతానని అసదుద్దీన్ ఒవైసీ తమ నేతల కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. రంజాన్ సందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ లేనిపోని కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. యూపీ తరహాలో తెలంగాణలో కూడా జమ్మికి నమాజ్ చేస్తే బాగుంటుంది అన్న యోగి ఆదిత్య నాథ్ మాటలకు అసదుద్దీన్ ఓవైసీకి కౌంటర్ ఇచ్చారు. నిన్న హెూలీ ప్రశాంతంగా జరగకుడదని అసద్దుద్దీన్ ఒవైసీ కుట్ర చేశారని ధ్వజమెత్తారు. కమ్యూనల్ వయొలెన్స్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని అసదుద్దీన్ ఒవైసీ చూస్తున్నారని రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అసదుద్దీన్ ఒవైసీ మెంటల్ అయిపోయిండు.. రేవంత్ రెడ్డి గారు మీ కొత్త దోస్తులకు మెంటల్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేపియండి' అని రాజాసింగ్ సెటైర్లు గుప్పించారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములు విక్రయిస్తే ఊరుకోం

- రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



**హైదరాబాద్, మార్చి15 (జనంసాక్షి) :** సెంట్రల్ యూనివర్సిటీ భూములను విక్రయిస్తే అడ్డుకుంటామని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ప్రభుత్వం నిర్వహించే వేలంలో ఎవరూ పాల్గొనవద్దని, ఆ భూములను కొనుగోలు చేస్తే అందులో అడుగుపెట్టనీయబోమన్నారు. భూముల విక్రయంపై ప్రధాని మోదీకి ఫిర్యాదు చేస్తామన్నారు. భూముల విక్రయాలను ఆపకపోతే ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాచిగూడలోని ఓ హెూటల్‌లో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. గచ్చిబౌలిలో సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూమిని అమ్మడానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, ఓయూ జేఏసీ చైర్మన్ రాజు, బీసీ సంఘాల నేతలు కోల జనార్ధన్, నందగోపాల్, ఉదయ్, చెరుకు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండలో రైతులకు రుణమాఫీ కాలేదు

- బాల్కొండ వేముల ప్రశాంత్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి15 (జనంసాక్షి) :** తెలంగాణ అసెంబ్లీలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల మధ్య వాడీవేడి చర్చ జరుగుతోంది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించిన చర్చలో పాల్గొన్న బీఆర్ఎస్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. ప్రభుత్వం చెబుతున్నట్టుగా రాష్ట్రంలో ఎక్కడా పూర్తి రుణమాఫీ కాలేదని అన్నారు. దీనికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ తాము పూర్తిస్థాయిలో రుణమాఫీ చేశామని, లెక్కలతో సహా వెల్లడిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం అంశాన్ని భట్టి ప్రస్తావించారు. బాల్కొండలో కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ అయ్యిందన్నారు. దీనిపై బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తన నియోకవర్గంలో మొత్తం 51 వేల మంది రైతులకు రుణమాఫీ జరగాల్సి ఉంటే కేవలం 20 వేల మందికే రుణాలు మాఫీ చేశారని చెప్పారు. ఇంకా 31 వేల మందికి రుణమాఫీ కాలేదని అన్నారు. అంతేగాక బీఆర్ఎస్ హయాంలో రెండు విడతల్లో చేసిన రుణమాఫీ కంటే ఇప్పటి కాంగ్రెస్ సర్కారు చేసిన రుణమాఫీ చాలా తక్కువగా ఉందని విమర్శించారు. నేను చెప్పింది అవాస్తవమైతే చర్చకు ఇచ్చే సమాధానంలో ఆ విషయాన్ని ప్రస్తావించాలని అన్నారు. రుణ మాఫీ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీ యడంతో కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. మీ హయాంలో ఏం చేశారని ప్రశ్నంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ తీరును వేముల ఎద్దేవా చేశారు. మేం ఏం చేశామనేది గతమని, మీరేం చేస్తున్నారో చెబుతుంటే మా మీద ఏడవడం దేనికని ప్రశ్నించారు. మీరు అధికారంలోకి వచ్చి 17 నెలలు పూర్తయ్యిందని, 17 నెలలుగా మా మీద ఏడుస్తూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు ఏడుస్తారని..? వ్యంగ్యంగా ప్రశ్నించారు.

# ముఖ్యమంత్రి పర్యటన సభ ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 15 (జనంసాక్షి) :** నియోజకవర్గ కేంద్రంలోని శివుని పల్లి లో 16న (నేడు) ఆదివారం రోజున జరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు పూర్తైనట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ సందర్భంగా పర్యట నకు సంబంధించి వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, హైదరాబాదు నుంచి టీఎస్ఎస్పీడీసీఎల్, సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ,వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, సీఎంఓ భద్రతా బృందాలు, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్,(రెవెన్యూ) రోహిత్ సింగ్,డీసీపీ రాజమహేంద్ర నాయక్ లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గం లోని శివునిపల్లివద్ద ప్రజాపాలన ప్రగతిబాటకార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. అదే విధంగా డీఆర్డీఏ ఆధ్వర్యంలో పెంబర్తి హస్తకళలు, సిలికాన్ కాటన్ టెక్స్టైల్స్, ఫుడ్ ప్రొడక్ట్స్ స్టాళ్లు, మహిళా,శిశు సంక్షేమ శాఖ, విజయ డెయిరీ, ఉద్యాన వనశాఖ స్టాళ్లతో కలిపి మొత్తం ఆరు స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా సమాఖ్యల కు బస్సుల పంపిణీకార్యక్రమం ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాంక్ అధికారుల వేధింపులే కారణమంటూ బట్టల షాప్ నిర్వాహకులు ఆత్మహత్యాయత్నం

- ఇరువురికి తీవ్ర గాయాలు
- ఆర్థిక ఇబ్బందులే కృంగతీశాయి




**వరంగల్ ప్రతినిధి, మార్చి 15 (జనంసాక్షి):** వరంగల్ నగరంలోని చౌరస్తా సమీపంలో బట్టల దుకాణం నిర్వహించే ఇద్దరు వ్యక్తులు ఆర్థిక ఇబ్బందులతో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం జరిగింది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి వరంగల్ నగరంలోని జేపీఎన్ రోడ్ లో గల ఆనంద్, హేమ్ కుమార్ గత రెండేళ్లుగా బట్టల షాపును నిర్వహిస్తూ ఆర్థిక పురోభివృద్ధి కోసం కాజీపేటలో గల యూనియన్ బ్యాంకులో 20 లక్షల రుణం జేపీఎన్ రోడ్లో గల చిలుకూరు బ్రదర్స్ క్లాత్ స్టోర్ నిర్వహిస్తున్నారు. ఆర్థిక అవసరాల రీత్యా తీసుకున్న బ్యాంక్ అప్పు ఉంది సకాలంలో కట్టలేక పోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. దీంతో బ్యాంక్ అధికారులు ఆనంద్ హేమ కుమారులకు సంబంధించిన ఆస్తులను వేలం వేశారు. ఇట్టి ఆస్తిని నగరానికి చెందిన ఒక బిల్డర్ కొనుగోలు చేసినట్లు తెలిసింది. శనివారం కొనుగోలు చేసిన బిల్డర్ ప్రాపర్టీ దగ్గరికి రాగానే మనస్థాపానికి గురైన ఆనంద్, తేజస్వి అనే ఇరువురు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయాల పాలైన ఇరువురిని వైద్య సేవల కోసం స్థానికులు ఆసుపత్రికి తరలించారు. బ్యాంక్ అధికారులు వేధింపుల వలన తమకు ఇబ్బందులు కలిగేయని తీవ్రంగా మానసికంగా ఆందోళన గురైనట్లు వెల్లడించారు. బ్యాంక్ అధికారులు తమ కుటుంబాన్ని వేధింపుల గురి చేయడంతోనే ఇబ్బందులు పడ్డట్లు పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని వరంగల్ ఏసిపి నందిరా నాయక్ పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .

# గుత్తా సుఖేందర్‌రెడ్డి అసహనం

- తప్పుపట్టిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, మార్చి15 (జనంసాక్షి) :** శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శనివారం సభలో అసహనం ప్రదర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై కోపాన్ని చూపించారు. 'ఏందయ్యా నీ లొల్లి.. రోజూ న్యూసెన్స్ చేస్తున్నావ్..' అంటూ గద్దింపు ధోరణిలో మాట్లాడారు. సాటి సభ్యుల ముందు తాతా మధును అగౌరవపరిచారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీరును బీఆర్ఎస్ పార్టీ తప్పుపట్టింది. సభలో ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి తమ సభ్యుడిని ఉద్దేశించి న్యూసెన్స్ అనే పదం వాడటం కరెక్టు కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీనిపై ఆమె మండలిలో మాట్లాడుతూ.. సభలో మా సభ్యుడిని ఉద్దేశించి మీరు న్యూసెన్స్ అనే పదం వాడారని, తాను మీకు చెప్పేందుకు పెద్దదాన్ని కాదని, ఆ పదాన్ని దయచేసి రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. కాగా, మండలి ఛైర్మన్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మీడియా సమావేశం పెట్టనున్నట్లు తెలిసింది. మీడియా సమావేశం పెట్టి స్పీకర్ తీరును విమర్శించనున్నట్లు సమాచారం.

# పత్తి కొనుగోలు అవినీతిపై విచారణ చేపట్టాలి




**హుస్నాబాద్, మార్చి 15 (జనంసాక్షి) :** హుస్నాబాద్ సిసిఐ కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోల్లలో జరిగిన అవినీతిపై మంత్రి పొన్నం ప్రభాకర్ క్షుణ్ణంగా విచారణ జరిపించి బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 15 నెలల పాలన కాలంలో అన్ని కుంభకోణాలు జరుగుతున్నాయని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ ఏర్పడ్డ కొన్ని నెలల్లోనే పత్తి కొనుగొల్లలో దళారుల పేరిట పెద్ద కుంభకోణం చేశారని మండిపడ్డారు. ఇందులో తూతు మంత్రంగా విచారణ జరిపించి హుస్నాబాద్ మండల వ్యవసాయ అధికారిని, కార్యదర్శిని సస్పెండ్ చేయించి అసలు సూత్రధారులను పక్కన పెట్టారన్నారు. జిల్లాలో ఉన్నత పదవులు అనుభవిస్తూ మంత్రి అనుచరుడుగా ఉన్న ప్రముఖ వ్యక్తి ఈ పత్తి కొనుగోలు గొల్ మల్ లో కీలకపాత్ర పోషించారన్నారు. ఆయన మార్కెట్ కార్యాలయంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న అటెండర్ తో ఫోన్ చేసి ఏకంగా 670 టోకెన్లు కొట్టించారని ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సదరు నాయకుని పై విచారణ జరిపి చర్యలు తీసుకోకుంటే ఈ అవినీతిలో మంత్రి ప్రమేయం కూడా ఉన్నట్లుగా తాము భావిస్తామన్నారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలన్నారు. మక్కల కొనుగోలు కేంద్రం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. ఈ రెండు విషయాలపై మంత్రి చర్యలు తీసుకోకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐలెని మల్లికార్జున్, ఎండి అన్వర్. బీ, తిరుపతి రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ వచ్చింది కానీ నీళ్లు మాత్రం రాలేదు

- నీళ్లు ఇవ్వకుండా తెలంగాణ ఇచ్చారు
- తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులు నదులు కేంద్రం చేతిలోకి వెళ్ళాయి
- తుఫాన్ కంటే తీవ్రమైంది కరువు
- 80 సంవత్సరాలు దాటినా పాలమూరు జిల్లాకు నీళ్లు రాలేదు
- పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి



**షాద్‌నగర్, మార్చి 15 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చింది కానీ తెలంగాణకు నీళ్లు మాత్రం రాలేదని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి అన్నారు ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని భారత రాజ్యాంగం సవాళ్ళు అనే అంశంపై సెమినార్ కార్యక్రమాన్ని టిజెఎసి నాయకులు ఏర్పాటు చేశారు ఈసమావేశానికి పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి హాజరై మాట్లాడారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కానీ తెలంగాణకు నీళ్లు మాత్రం రాలేదు. నీళ్లు ఇవ్వకుండా తెలంగాణ ఇచ్చారని తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులు నదులు కేంద్రం చేతిలోకి వెళ్ళాయని రాబోయే రోజుల్లో కరువు వచ్చే అవకాశం ఉందని తుఫాను కంటే తీవ్రమైంది కరువు అని 80 సంవత్సరాలు దాటిన పాలమూర్ జిల్లాకు చుక్క నీళ్ళు రాలేదని అన్నారు నీళ్ల కోసం పాలమూరు జిల్లా 14 నియోజకవర్గాల ప్రజలు ఉద్యమానికి సిద్ధమవులన్నారు ముఖ్యంగా లక్ష్మీదేవి రిజర్వాయర్ ను నిర్మించి రైతులకు త్రాగు సాగునీరు అందించాలని అలాంటి వారే ప్రజలను ఓట్లు అడగాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అర్జునప్ప రవీంద్రనాథ్ తిరుమలయ్య నర్సింహులు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో భారత రాజ్యాంగం

- ప్రొఫెసర్ హరగోపాల్



**షాద్‌నగర్, మార్చి 15 (జనంసాక్షి) :** ప్రస్తుతం భారత రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని దాన్ని ఆ ప్రమాద ఘంటికల నుండి మేధావులు ప్రజలు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని పెన్షనర్ భవన్ లో భారత రాజ్యాంగం ఎదురవుతున్న సవళ్ళు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ హరగోపాల్ హాజరై మాట్లాడారు స్వాతంత్రం అనంతరం భారత రాజ్యంగా పీఠికలో ఈ దేశ ప్రజలకు కుల మతాలకతీతంగా స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం లాంటివి భారత రాజ్యాంగంలో వ్రాసుకున్న నేటికీ రాజ్యంగా ఫలాలు ప్రజలకు అందడం లేదన్నారు నేటికీ పెద విద్యార్థులకు విద్య పెద ప్రజలకు వైద్యం అందడం లేదు రాను రాను పేదలు మరింత పేదలుగా ధవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ప్రశ్నించే మేధవులపై అక్రమ కేసులు పెట్టీ జైల్లో నిర్బందిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం కుల మతాల మధ్య చిచ్చు పెట్టే మాటలు మానుకోవాలని మనుషులను మనుషులుగా గుర్తించాలని అన్నారు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాడానికి ప్రజలు సిద్ధమవ్వలన్నారు ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవచారి టిజెఎసి నాయకులు జనార్దన్ అర్జునప్ప రవీంద్రనాథ్ మందారం నర్సింలు తిరుమలయ్య బిజిలి సత్యం కరుణాకర్ నర్సింలు గౌడ్ సిద్ధార్థ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాప్ మర్డర్ నిందితుడికి రిమాండ్

- రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్




**షాబాద్, మార్చి 15 (జనం సాక్షి) :** షాబాద్ మండల కేంద్రంలోని శ్రీ దుర్గా వైన్స్‌లో మార్చి 12 నాడు వైన్స్ వెనకాల గోడకు రంధ్రం చేసి వైన్స్ లో 40 వేల నగదు, మద్యం బాటిల్స్ ఎత్తుకెళ్తున్న క్రమంలో అక్కడే సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తూ పర్మిట్ రూమ్ ల నిద్రిస్తున్న చేగూరి బిక్షపతి(35) కి శబ్దం రావడంతో అరుపులు చేయగా గోడకు రంధ్రం చేయడానికి తెచ్చిన ఇనుప కడ్డీలతో బిక్షపతి తలపై గట్టిగా కొట్టడంతో బిక్షపతి అక్కడికక్కడే మరణించిన సంగతి విధితమే. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని వికారాబాద్ జిల్లా, పూడూరు మండలం, పుడుగుర్తి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి నరేందర్‌గా గుర్తించి మండల పరిధిలోని సీతారామపురం గ్రామంలో అదుపులోనికి తీసుకొని రిమాండ్‌పై తరలించామని రాజేంద్రనగర్ జోన్ డిసిపి విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. నిందితుడి నుండి దొంగలించబడిన మద్యం బాటిల్స్ , కొంతమేరకు నగదు స్వాధీనం చేసుకొని నిందితుడి బ్యాంక్ అకౌంట్ ఖాతాను సీజ్ చేశారు. కాగా నరేందర్ పై ఇదివరకే నేర చరిత్ర ఉందని గుర్తించగా, బహదూర్ పుర, అత్తాపూర్ పోలీస్ స్టేషన్లో 4 దొంగతనాల కేసులపై నేరస్తుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పది రోజుల క్రితం మండల పరిధిలోని నగరగూడ వైన్స్ లో దొంగతనానికి పాల్పడ్డాడని నిర్ధారించారు. జల్సాలకు అలవాటు పడి ఇలా క్రమేనా దొంగతనాలు చేయడం పనిగా పెట్టుకున్నాడు అని అన్నారు. కేసును చాకచక్యంగా చేదించినందుకు రాజేంద్రనగర్ జోన్, చేవెళ్ల ఏసీపీలు ప్రశాంత్, కిషన్, ఎస్ఓటి ఇన్స్పెక్టర్ శశాంక్ రెడ్డి, షాబాద్ ఇన్స్పెక్టర్ కాంత రెడ్డి బృందాలను డిసిపి శ్రీనివాస్ అభినందించారు.


# ఏఐ సాంకేతిక విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎంఈవో బుచ్చానాయక్



**శివ్వంపేట, మార్చి 15 (జనంసాక్షి) :** ప్రభుత్వం తీసుకువచ్చిన ఏఐ అనే సాంకేతిక విద్య ను ఈ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యా శాఖ అధికారి బుచ్చానాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చండి, చిన్నగొట్టిముక్ల గ్రామాల ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఏఐ ఆధారిత బోధనా అభ్యసన కార్యక్రమాన్ని ఆయా పాఠశాలల హెచ్ ఎం లతో కలిసి ఎం ఈ వో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంఈవో మాట్లాడుతూ పిల్లలకు కంప్యూటర్ ద్వారా కృత్యాల ద్వారా ఎఫ్, ఎల్, ఎన్ ద్వారా పాఠాలు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్, ఇందుమతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాములమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్ప, హెచ్ ఎం సురేష్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు దయానంద్ రెడ్డి, నారాయణరావు, జీవరత్నం, అరుణ, వరగంటి సంతోష్ కుమార్, గౌరీశంకర్ శర్మ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు నారాయణ గౌడ్, రాజేందర్ రెడ్డి సుబ్బారెడ్డి ఈశ్వరమ్మ స్వాతి సిఆర్పీ దాసు, నాయకులు నరేందర్, నర్సింగరావు, నారాయణ రావు, పాపయ్య చారి లతో పాటు విద్యార్థుల తల్లీదండ్రులు పాల్గొన్నారు.

# మార్చి 20 నాటికి ఉప్పల్ స్టేడియం సిద్ధం



**ఉప్పల్, మార్చి 15 (జనంసాక్షి) :** ఐపీఎల్ నిర్వహించేందుకు ఉప్పల్లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం మార్చి 20 నాటికి సిద్ధం కానుందని హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు తెలిపారు. ఉప్పల్ స్టేడియం వద్ద కొనసాగుతున్న పనులను ఆయన పరిశీలించినట్లు (ట్విట్టర్) యేక్స్ ట్వీట్ చేశారు. రూ.5 కోట్లతో వివిధ రకాల పనులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐపీఎల్ సమయంలో ప్రేక్షకులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి


- నిర్మాణం పనులు నాణ్యతతో జరిగేలా చూడాలి
- రామేశ్వరంబండలో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్



**పటాన్‌చెరు, మార్చి 15 (జనం సాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం పటాన్చెరువు మండలం రామేశ్వరంబండ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇండ్లు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా శిక్షణ పొందిన మహిళా మేస్త్రీలు ఇండ్ల నిర్మాణంలో భాగస్వాములయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన సిమెంట్ ఇటుకలను ఇండ్ల నిర్మాణంలో వినియోగించుకోవాలన్నారు. దీంతో తక్కువ ధరకు నాణ్యమైన ఇటుకలు లబ్ధిదారులకు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి ఇండ్ల నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు నిర్మాణం పనులను పరిశీలిస్తూ నిర్మాణం పనులు నాణ్యత జరిగేలా చూడాలని ఈ సందర్భంగా లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ,పి డి చలపతి రావు, తహసీల్దార్ రంగారావు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పనిసరి

- ఆకునూర్ ఎంపీపీఎస్ హెచ్‌ఎం అయోధ్య



**చేర్యాల, మార్చి 15 (జనంసాక్షి) :** పిల్లలు ఉన్నతస్థాయి చదువుల్లో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని, విద్యపట్ల వారుకూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆకునూరు ఎంపీపీఎస్ హెచ్‌ఎం మేడిచెల్మి అయోధ్య సూచించారు. శనివారం మండలంలోని ఆకునూరు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశానికి ఆయన హాజరరై మాట్లాడారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారా లేదా ? పిల్లలు బాగా చదువుతున్నారా ? అనే విషయాలు తెలుసుకోవాలంటే ప్రతీ తల్లిదండ్రి ఉపాధ్యాయులు నిర్వహించే సమావేశాలకు తప్పనిసరి హాజరుకావాల్సి ఉంటుందని అన్నారు. పిల్లలు ఎలా చదువుతున్నారు. వారికి ఎలాంటి సమస్యలు ఉన్నాయి. అనే విషయాలను తల్లిదండ్రులు తెలుసుకోవాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలకు వస్తే పిల్లల సామర్థ్యం తెలుస్తుందని హెచ్ ఎం వివరించారు. అనంతరం విద్యార్థుల చేత చిత్రలేఖన చేపించి, కథలు రాసి చెప్పించారు. ఇటీవల టీఎల్ఎం మేళాలో ఆకునూరు పాఠశాలకు గణితంలో మొదటి బహుమతి రావడంతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అందే అశోక్, ఉపాధ్యాయులు సమ్మయ్య, రాజయ్య, ప్రేమ్ కుమార్, రాధాబాయి, సరోజినీ దేవి, భవాని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన మేడ్చల్ జిల్లా ఆర్‌టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి



**శామీర్‌పేట్, మార్చి 15 (జనం సాక్షి) :** శామీర్‌పేట్ మండల, పాఠశాల కాంప్లెక్స్ క్లస్టర్ స్థాయి విద్యార్థుల పోటీలలో బహుమతులు సాధించిన దేవరయంజాల్ మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీమెంబర్, తూంకుంటమున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి అభినందించారు. విద్యార్థు లలో ఉన్న నైపుణ్యాలు వెలికి తీయ్యాలంటే ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. శనివారం తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల మహిళా ఉపా ధ్యాయులకు మహిళా దినోత్సవ సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కట్ట మీనా కుమారి, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు రవీంద్రా చారీ, శివలక్ష్మి, లలిత, రాఖి, మమత పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాతే ఉద్యోగాలను భర్తీ చేయాలి

- చేర్యాలలో ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

**చేర్యాల, మార్చి 15 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయనున్న గ్రూప్1,2, 3 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, ఉద్యోగాలను, ఎస్సీ వర్గీకరణ అమలు జరిగే వరకు నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం చేర్యాల మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఇంఛార్జి మల్లిగారి యాదగిరి, ఎమ్మార్పీఎస్ చేర్యాల మండల ఇంచార్జీ సనవాల ప్రసాద్ మాట్లాడుతూ.. దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తానని హామి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతూ మాదిగలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణనకు చట్టబద్ధత కల్పించిన అనంతరం ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు కందుకూరి సిద్ది లింగం దీక్ష శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు భూమిగారి మధుకర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గడిపే బాల్ నర్సయ్య, బండ ఐలయ్య, ఎర్రోళ్ల శ్రీనివాస్, మల్లిగారి నర్సింహులు, ఎర్రమైసగల్ల రమేష్, ముస్త్యాల కుమార్, గుడ్ల నర్సింహులు, కుర్రోళ్ళ యాదగిరి, వట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు చౌదరిపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**కొత్తపల్లి, మార్చి 15 (జనం సాక్షి) :** కొత్తపల్లి మండలంలోని నిడిజింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను శనివారం రోజు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న అల్పాహారం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సరైన సమయానికి అందుతుందా లేదా అని ఆరా తీశారు. అల్పాహారం నాణ్యత లేకుంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు ఏర్పాటు చేయాలన్నారు. 10వ తరగతి విద్యార్థుల గత సంవత్సరం ఫలితాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరము మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థుల తరగతి పరిశీలించి సబ్జెక్టు విషయాలపై పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ గురించి అడిగి తెలుసుకున్నారు. వాటిని చెవిలో పెట్టుకొని విన్నారు. విద్యార్థులతో ముఖాముఖి ప్రశ్నలను అడిగి వారి ఉన్నతిపై ఆరా తీశారు. అనంతరం ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పేరెంట్ టీచర్ మీటింగ్లో తల్లిదండ్రుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బయోపార్క్‌లో నాటిన మొక్కలను, వాటి పరిరక్షణ గురించి ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమయ్యారు. పూర్తి స్థాయిలో పార్క్‌ను సంసిద్ధం చేయాలన్నారు. అందుకు తగిన నీటి ఏర్పాటు



చేసుకోవాలన్నారు. బోరు విషయమే ఉపాధ్యాయులు అడిగిన వెంటనే గ్రామ కార్యదర్శి, ఎంపీడీఓ ను దానికి సంబంధించి తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల ప్రత్యేక స్పోర్ట్స్ డ్రెస్ విషయమే ప్రశంసించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ కృష్ణారావు, గ్రామ కార్యదర్శి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, లాజర్, విజయ్, సుజాత, దేవేంద్రప్ప, రంగ శ్రీనివాస్, కె. శ్రీనివాస్, నగేష్, వెంకట్రాములు, ఆనందం, రామకృష్ణ, వరలక్ష్మి, హన్మంతు, షఫీ, పీడీ కతలప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
16 మార్చి 2025

# శాంతి భద్రత పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

- **సీపీ సుధీర్ బాబు**
- **ఘనంగా ఆర్.కె.ఎస్.సి నాలుగవ వార్షిక జనరల్ బాడీ సమావేశం**




**మల్కాజిగిరి, మార్చి 15 (జనంసాక్షి) :** రాచకొండ పోలీస్ కమిషనరేట్ మరియు రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యంను మరింత బలోపేతం చేస్తామని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ నాలుగవ వార్షిక జనరల్ బాడీ సమావేశము నేరెడ్‌మెట్‌లోని రాచకొండ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆర్కెఎస్ఎల్సి సభ్య కంపెనీల ప్రతినిధులు మరియు పలువురు డీసీపీలు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్, కమిషనర్ సుధీర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, నేర నియంత్రణ, మహిళల భద్రత కోసం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యంతో ఎన్నో విభిన్న అంశాల మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం రోడ్డు భద్రత పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించమని, పలు కళాశాలల్లో నిర్వహించిన ప్రత్యేక సెషన్లకు విద్యార్థుల నుండి విశేష స్పందన వచ్చినట్లు పేర్కొన్నారు. ఉమెన్ ఫోరమ్, రోడ్ సేఫ్టీ ఫోరమ్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్ వంటి విభిన్న ఫోరమ్ ల ద్వారా రాచకొండ పోలీసులకు పలు విధాలుగా సహాయకారిగా ఉంటూ సమాజంలో నేర నియంత్రణలో తమ వంతు పాత్ర నిర్వహిస్తున్నందుకు ఆర్కెఎస్సిని కమిషనర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. యువతను మరియు విద్యార్థులను ఆర్.కె.ఎస్.సి లో భాగస్వామ్యం చేయాలని, వారికి క్రీడలు మరియు ప్రతిభ ప్రదర్శన వంటి పోటీల నిర్వహణ ద్వారా వారిలో మరింతగా నూతన ఉత్తేజాన్ని నింపవచ్చని, సమాజం పట్ల వారి బాధ్యతను మరింతగా గుర్తు చేయవచ్చని తెలిపారు. మహిళా భద్రతతో పాటు వారి సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యమిస్తున్నామని, మహిళల కోసం ఉమెన్ ఫోరం ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళాను సోమవారం 16న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1500 ఉద్యోగ ఖాళీలకు గాను దాదాపు 1800 మంది ఆశావహులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఉద్యోగమేళాకు విశేష స్పందన వస్తున్నట్లుగా కమిషనర్ ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఆర్.కె.ఎస్.సి సభ్య కంపెనీలకు సమాజం పట్ల ఫ్యాషన్ ఉండాలని, సంస్థలో మరిన్ని కంపెనీలు భాగస్వామ్యం తీసుకోవాలని, సభ్యులందరూ మరింత ఉత్సాహంగా రాచకొండ కమిషనరేట్ తో కలిసి పని చేయాలని, నేర నియంత్రణకు అవసరమైన తమ వంతు సూచనలను అందించాలని సూచించారు. అనంతరం ఆర్.కె.ఎస్.సి జనరల్ సెక్రటరీ రఘువీర్, సంస్థ యొక్క వార్షిక బ్యాలెన్స్ షీట్ సభ్యులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పివి పద్మజ, డీసీపీ యాదాద్రి అక్షాంశ్ యాదవ్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాసులు, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఆర్ కె ఎస్ సి వైస్ చైర్మన్ సుధాకర్, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి, ఇన్ఫోసిస్ ప్రోగ్రాం మేనేజర్ వంశీ, వివిధ కంపెనీల డైరెక్టర్లు సీఈవోలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి సహకరించండి



**మల్కాజిగిరి, మార్చి 15 (జనంసాక్షి) :** మౌలాలి డివిజన్ లోని పలు కాలనీలో పాత డ్రైనేజీ కాలువలను తొలగించి ప్రస్తుత జనాభా కనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచే విధంగా నిధులు మంజూరు చేసి సహకరించాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డిని డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ వినతి పత్రాన్ని అందజేసి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డివిజన్‌లో డ్రైనేజీలకు గత కొన్ని సంవత్సరాలుగా నిధులు రావడం లేదని,పీబీ కాలనీ, సూర్య నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారనీ, పెరిగిన జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ పైపులు లేవని, సంతోషిమానగర్, సుధా నగర్, ఆఫీసర్స్ కాలనీ, నెహ్రూ నగర్, హనుమాన్ నగర్ కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని గతంలో ఈ సమస్య గురించి జలమండలి ఎండి దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదని ఆయనకు గుర్తు చేశారు. నిధులు మంజూరు చేసి ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని కోరామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యలను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఆమె తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు రాయితీపై అవగాహన కల్పించాలి


- **సంగారెడ్డి మున్సిపాలిటీ ఆకస్మిక తనిఖీ**
- **జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 15 (జనం సాక్షి) :** ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారు లకు రాయితీపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరి సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఈనెల 31 వరకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయతీపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఈనెల 31 లోగా తమ దరఖాస్తు చెల్లిస్తే 25 శాతం రాయితీ ప్రకటించింది అన్నారు. ఈ విషయంపై ప్రతి ఒక్క ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారు కు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి దరఖాస్తుదారు కు అధికారులు ఫోన్ ద్వారా, ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి లోకి వెళ్లి ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీపై అవగాహన కల్పించాలన్నారు. వంద శాతం దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారులకు ఫోన్ చేసి మాట్లాడారు. తమ ప్లాట్లను ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణం లో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి ఎద్దడి రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. పట్టణంలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎక్కడైనా లోపాలను గుర్తిస్తే వెంటనే వాటిని పరిష్కరించాలని అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలోని ఇంటి పన్ను, ప్రాపర్టీ టాక్స్ వసూలు ప్రక్రియపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. 100 శాతం పన్ను వసూలు లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యానికి చోటు లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, సరళమైన విధానంలో పన్ను వసూలు ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్, సిబ్బంది పాల్గొన్నారు.

# గూడెం ఇంట కళ్యాణ వైభోగం

- **వైభవంగా గూడెం సంతోష్ రెడ్డి వివాహ వేడుకలు**
- **పెద్ద ఎత్తున హాజరైన రాజకీయ నేతలు, సన్నిహితులు**



**పటాన్‌చెరు, మార్చి 15 (జనంసాక్షి) :** గూడెం ఇంట కళ్యాణ వైభోగం సంబురంగా సాగింది. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ప్రథమ కుమారుడు సంతోష్ రెడ్డి - సంగీతల వివాహం హైదరాబాద్ లోని హైటెక్స్ హాల్లో వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. టీటీడీ నుంచి హాజరైన వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. ఈ వివాహానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ముఖ్య రాజకీయ నాయకులతోతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు, అధికారులు, పటాన్ చెరు నియోజకవర్గం ప్రజలు హాజరై గూడెం ఆతిథ్యాన్ని స్వీకరించి వధూవరులను ఆశీర్వదించారు. వివాహనికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల దంపతులు, మాజీ మంత్రులు హరీష్ రావు, మల్లారెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, వద్దిరాజు రవిచంద్ర, సురేష్ షెట్కార్,టిటిడి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, బండారు లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి, మాణిక్ రావు, అనిరుద్ రెడ్డి,ఎమ్మెల్సీలు శంభిపూర్ రాజు, శేరి సుభాష్ రెడ్డి, యెగ్గే మల్లేశం,మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నవీన్ రావు,మాజీ ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి, క్రాంతి కిరణ్ లతో పాటు అరబిందో ఎండి నిత్యానంద రెడ్డి, హెట్టిరో ఎండి సుధాకర్ రెడ్డి, కాంటినెంటల్ చైర్మన్ గురు రెడ్డి బ్రదర్స్, ఐజి సత్యనారాయణ, సీఎం రేవంత్ రెడ్డి బ్రదర్స్ కొండల్ రెడ్డి, తిరుపతిరెడ్డి లతో పాటు పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రేవంత్ రెడ్డివి దిగజారుడు రాజకీయాలు

- **ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలు నెరవేర్చాలి**
- **ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**మల్కాజిగిరి, మార్చి 15 (జనంసాక్షి) :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలతో కెసిఆర్ చావును కోరే విధంగా మాట్లాడడం దిగజారుడు రాజకీయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆదేశానుసారం మల్కాజిగిరి చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి నిరసన చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పార్టీ నాయకులను గానీ తెలంగాణ సమాజాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడితే తగిన విధంగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించి రాష్ట్రాన్ని సాధించిన నాయకున్ని అవమానపరిచే విధంగా మాట్లాడడం తగదని అన్నారు, ముఖ్యమంత్రి మాటలను తెలంగాణ సమాజం సహించదని తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పాలన ఉండాలే తప్ప ఈ విధంగా వ్యక్తిగత దూషణలతో రాజకీయం చేయడం తగదని హెచ్చరించారు. దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత రామ యాదవ్, రావుల అంజయ్య, బద్దం పరశురాం రెడ్డి, జగదీష్ గౌడ్, మురుగేష్ రాము యాదవ్, ఉస్మాన్, భాగ్యానందరావు, చిన్న యాదవ్, నర్సింగ్ రావు, బైరు అనిల్, శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిరాములు , శోభ, రాధిక, ఉపేందర్, బాబురావు, శివ గౌడ్, సాయి గౌడ్, మల్లేష్ యాదవ్, శంకర్, సుమన్, నవాబ్, మారుతి, సంతోష్ గుప్తా, మురళి నాయుడు, సంతోష్ నాయుడు, గడ్డమీది రాజు, శ్రీనివాస్ రెడ్డి, రమ, శ్రీలత, హంస, వేణి తదితరులు పాల్గొన్నారు.

## శివకుమార్ మృతదేహాన్ని వెలికితీసిన గజ ఈతగాళ్లు

- **24 గంటల అనంతరం మృతదేహం లభ్యం**
- **ఉద్దేశపూర్వకంగానే చంపారని కుటుంబసభ్యుల ఆరోపణ**



**న్యాల్‌కల్, మార్చి 15 (జనం సాక్షి) :** హెూలీ అనంతరం మద్యం మత్తులో ఓ వ్యవసాయ బావిలో స్నానానికి వెళ్లి నీటిలో గల్లంతైన వ్యక్తి ఆచూకీని ఎట్టకేలకు గుర్తించారు. స్థానిక ఎస్సై చెల్లా రాజశేఖర్ పర్యవేక్షణలో.. గజ ఈతగాళ్ళ చొరవతో దాదాపు 24 గంటల అనంతరం మృతదేహాన్ని గెలికి తీశారు. మండలంలోని హద్దునూర్ ఎస్సై చెల్లా రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. న్యాల్ కల్ మండలం, వడ్డీ గ్రామానికి చెందిన గాలమ్మ కుమారుడు శివకుమార్ (18) ఈ నెల14న గ్రామానికి చెందిన పలువురు స్నేహితులతో కలిసి హెూలీ సంబరాన్ని జరుపుకున్నారు. అనంతరం శంషాల్లాపూర్ గ్రామ శివారులోని దశాబ్దాల కాలం నాటి ఓ వ్యవసాయ బావిలో స్నానానికి వెళ్లారు. మృతుడు శివకుమార్ స్వయంగా ఈత రాకున్నా మద్యం మత్తులో బావిలోకి స్నానానికి వెళ్లేందుకు దిగాడు. బావిబొడ్డున ఉన్న యువకులు చూస్తూ, చూస్తుండగానే ప్రమాదవశాత్తు శివకుమార్ (18) నీట మునిగాడు. విషయం తెలుసుకున్న మృతుని కుటుంబీకులు ఘటనా స్థలికి వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రమాదం జరిగిన రోజే చేపలు పట్టే వారు, స్థానికులు నీట మునిగిన వ్యక్తి కోసం తీవ్రంగా గాలింపు చేపట్టారు. రాత్రి వరకు గాలింపు చేపట్టిన ఫలితం లేకుండా పోయింది. తిరిగి శనివారం ఉదయం వడ్డీ గ్రామానికి చెందిన చేపలు పట్టే గజ ఈతగాళ్ళు పాండు,శివాజీ, కృష్ణ, గోపాల్, తదితరులతో గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మృతదేహాన్ని గుర్తించారు. గుర్తించిన మృతదేహాన్ని వెలికి తీసి జహీరాబాద్ ప్రభుత్వ మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. మృతుడు శివకుమార్ (18) ప్రమాదవశాత్తు మృతి చెందలేదని, ఉద్దేశపూర్వకంగానే ఎవరో చంపారని అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మృతుని తల్లి గాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కెమికల్ అనాలసిస్ కోసం ఎఫ్ఎస్ఎల్ కు పంపనున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని కుటుంబీకుల ఆరోపణ నేపథ్యంలో మృతునితో కలిసి బావి వద్దకు వెళ్లిన ఆ నలుగురు యువకుల్ని కస్టడీలోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు సమాచారం.

# గ్రామపంచాయతీ కార్మికుల భిక్షాటన



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మార్చి 15 (జనం సాక్షి) :** పంచాయితీ కార్మికులకు వేతనాలు లేక నారాయణపేట జిల్లా కేంద్రంలో కార్మికులు బిక్షాటన చేశారు. అనంతరం తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయల ముందు ధర్నా చేసి అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి బి.నర్సిములు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. నరసింహ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలల పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన ఫలితంగా డిసెంబర్‌లో 139 కోట్లు విడుదల చేయగా కొన్ని నెలలకే సరిపోగా మళ్లీ యధావిధిగా రెండు మూడు నెలలుగా పెంటింగ్‌లో మిగిలి పోయన్నారు. గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఇచ్చేది 9500 రూపాయలు. అది కూడా నెల నెల ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలు అవుతున్నారు. కాయ కష్టం చేసే కష్టజీవులైన గ్రామ పంచాయతీ వర్కర్లకు పూట గడవని పరిస్థితిలో ఉన్నారనీ అన్నారు. ప్రభుత్వం డిసెంబర్ నుంచి నేరుగా వర్కర్స్ అకౌంట్‌లో జమ చేస్తామని చెప్పినా, మూడు నెలలు గడచిన రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్కరికీ అకౌంట్లో నెల జీతాలు పడలేదన్నారు. రోజు పనిచేసే శ్రవజీవులకు కడుపునిండా తిండి ఉండాలి కనీస అవసరాలు తీరాలంటే పైసలు అవసరం అన్నారు. పని చేస్తూ చేయించుకున్న ప్రభుత్వాం జీతాలు ఇవ్వక పోతే శ్రామిక వర్గం కష్టాలను తీర్చే వారే లేరని అర్థమవు తుందనీ అన్నారు. ప్రభు త్వానికి ఎన్నిసార్లు మొర పెట్టుకున్న చెవిటి వాని ముందు శంఖం వుదిన చందంగా ఉందన్నారు. కొన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు చెక్కులు రాసిచ్చిన నెలల తరబడి ఎస్ టి ఓ ఆఫీసులో రాకపోవడం ఈ కుబేర్ అకౌంట్లో వేసిన అది ఇప్పటికి ఓపెన్ కావడం లేదన్నారు..ఈ కుబేరుడు అకౌంట్లో ఉన్న చెక్కుల్ని వెంటనే ఓకే చేసి జీతాలు చెల్లించా లని డిమాండ్ చేషారు. నెలల తరబడి జీతాలు లేని కార్మికుల బతుకులు ఎలా ఉంటాయో ఉన్నత అధికారులకు రాష్ట్రాన్ని పాలిస్తున్న ప్రభుత్వాది నేతలకు అర్థం కాకపోవడం శోచనీయం అన్నారు. ఒకపక్క కోట్లాది రూపాయలు అభివృద్ధి పనుల కోసం, పెట్టుబడి దారుల కోసం ఖర్చు చేస్తున్న ప్రభుత్వం కాయకష్టం చేసే చిన్న ఉద్యోగులపై కనికరం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. జీతాలు ఇవ్వక పోతే జిల్లా వ్యాప్తంగా కార్మి కులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చ రించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకు లు, వెంకటయ్య, కృష్ణయ్య, రామ్ చందర్, కోడెప్ప, రాజు, భీశప్ప ఆశప్ప సాయిబాబా, వెంకటప్ప, మొన్నే నాయక్, మనమ్మ, లక్ష్మి, సిద్ధిరాం, హనుమంతు,తదితరులు పాల్గొన్నారు.

## భారత కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (జనం సాక్షి) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలని కోరుతూ ఈనెల 26వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం లో భాగంగా శనివారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ లో గోడప్రతులను సి ఏ పీ ఎస్ ఎస్ జాతీయ అధ్యక్షులు జగ్రిపోతుల పరుశురాం ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంలో కీలకపాత్ర వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మహనీయుని చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఈనెల 26వ తేదీన తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. న్యాయమైన తమ డిమాండును నెరవేర్చుకునే దిశగా తాము ధూంధాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కోఆర్డినేటర్ గ్యార యాకన్నా, దళిత బహుజన నాయకులు రషీద్, భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యవర్గ సభ్యులు ప్రవీణ్, బి ఆర్ ఎస్ నాయకులు మాచర్ల భద్రయ్య, కాంగ్రెస్ నాయకులు అల్వాల భాస్కర్, దౌపాటి మల్లేష్, తొండ వెంకన్న, గణేష్, స్వామి పాల్గొన్నారు.

# పాఠశాలల్లో అభ్యాసన సామర్థ్యాలు పెరగాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**

ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని, కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విద్యా బోధన ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చెప్పారు. శనివారం భూపాలపల్లి మండలం గుర్రంపేట ఎంపీపీఎస్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యాబోధన కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం నిర్వహణలో భాగంగా ఈ నెల 11న రాష్ట్రస్థాయిలో ఒక రోజు క్వాలిటీ కోఆర్డినేటర్స్, జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు మెరుగైన సామర్థ్యాలు అంటే చదవడం, రాయడం, లెక్కించడం వంటి ప్రక్రియలలో మెరుగుపరచడానికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించడంలో భాగంగా కృత్రిమ మేధతో విద్యా బోధన ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా ఈ కార్యక్రమం రూపొందించబడినట్లు తెలిపారు. 3నుండి 5వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు భాష, గణితంపై కృత్రిమ మేధ ఏఐ ద్వారా పాఠాలు బోధిస్తారని సూచించారు. ఈ తరహా బోధన ద్వారా విద్యార్థి స్థాయిని పరీక్షించి వారి స్థాయికి అనుగుణంగా సులభతరం నుండి కఠినతరం వరకు విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. ఈ విద్యాబోధన విద్యార్థులలో విషయం పట్ల అవగాహన, ఆసక్తిని పెంపొందిస్తుందని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఈ బోధన ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఏఐతో మదింపు చేయడంతో పాటు వారి పురోగతిని పరిశీలించి నివేదిక రూపొందిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా వేగాన్ని, కచ్చితత్వాన్ని, సృజనాత్మకతను పెంపొందించవచ్చని సూచించారు. సృజనాత్మకంగా ఆలోచించేవారికి ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చాలా ఉపయోగకరమని తెలిపారు. అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అలాంటి విద్యార్థులు ఆసక్తితో స్వతహాగా నేర్చుకునే విధంగా ఈ బోధన జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థి సమస్యను గుర్తించి సామర్థ్యాల పెంపునకు ఎలా సాధన చేయాలో ఏఐ కార్యక్రమం తోడ్పడుతుందని, జిల్లాలో భూపాలపల్లి మండలంలోని గుర్రంపేట ప్రాథమిక పాఠశాల, కాటారం మండలంలోని చింతకాని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఏఐతో విద్యాబోధన కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామని ఇది చాలా సంతోషమని ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రాథమిక స్థాయిలో ఏఐ బోధన కార్యక్రమ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి విద్యార్థుల సామర్థ్యాల సాధనకు, విద్యార్థి స్థాయిని గుర్తించి అనుగుణమైన బోధనను చేపట్టడానికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని, దీనితో పాటు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి ఈ బోధన క్షేత్రస్థాయిలో సత్ఫలితాలు సాధించాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ కాటారం మండలంలోని చింతకాని ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేదతో బోధన కార్యక్రమాన్ని ప్రారంభించి, వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐ క్వాలిటీ కో ఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



# ఆర్అండ్ఆర్ కాలనీలో వసతుల కల్పనకు చర్యలు



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**తాగునీటి సమస్య పరిష్కారానికి సింగరేణి కృషి చేయాలి**

**రోడ్డు, కాల్వల మళ్ళింపు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**ఓసిపి-2, లద్నాపూర్, రాజాపూర్, గ్రామాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్**



**మంథని, (జనంసాక్షి)**

సింగరేణికి సంబంధించి లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ మైనింగ్ 2, లద్నాపూర్, రాజాపూర్ గ్రామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. లద్నాపూర్ గ్రామంలో ఉన్న ఇండ్ల క్రింద ఉన్న 88 ఎకరాల భూమిని సైతం తప్పనిసరిగా సింగరేణి కు అప్పగించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. లద్నాపూర్ గ్రామ ఆర్ అండ్ ఆర్ కాలనీ వద్ద అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు మళ్లింపు, నీటి పారుదల శాఖ కాల్వల మళ్ళింపు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. లద్నాపూర్ గ్రామంలోని శ్రీరాముని ఆలయంలో రాబోయే శ్రీరామనవమి వేడుకల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సమస్య లేకుండా సింగరేణి అధికారులు చూసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. డిసెంబర్ 4, 2024 నాడు వచ్చిన స్వల్ప భూకంపం వల్ల పెద్దపల్లి మంథని రోడ్డు, కాల్వలో చిన్న క్రాక్స్ ఏర్పడ్డాయని, వీటిని సరి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,సింగరేణి ఆర్జి 3. జిఏం సుధాకర్ రావు, ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, రామగిరి తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి బాలికలందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తాం





**హాస్టళ్ల లో బాలికలకు సదుపాయాలు కల్పిస్తాం.**

**ఆడపిల్లల కోసం కేంద్రం అనేక సంక్షేమ పథకాలు.**

**కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.**

**కరీంనగర్ బ్యూరో, మార్చి 15 (జనంసాక్షి) :**

ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతూ సైకిల్ అవసరం ఉన్న బాలికలు అందరికీ సైకిళ్లను అందిస్తామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ద్వారా వంద మంది ప్రభుత్వ పాఠశాల బాలికలకు సైకిళ్లను అందజేశారు. కరీంనగర్ లోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. బాలికలకు సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆడపిల్లలు భారం కాదని కుటుంబానికి, సమాజానికి భరోసా అని అన్నారు. ఆడపిల్ల పుట్టినప్పటి నుండి వివాహం అయ్యే వరకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కిశోర శక్తి, భేటీ బచావో భేటీ పడావో, జన్మోత్సవ్, ముద్ర యోజన వంటి పథకాల ద్వారా ఆడపిల్లలకు అనేక సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు. ఆడపిల్ల ఉన్న ఇల్లు పండగ వాతావరణంలో ఉంటుందని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివే ఆడపిల్లలకు సైకిల్ అందిస్తామని తెలిపారు. బాలికల హాస్టల్ లో వాషింగ్ మిషన్ వంటి ఉపకరణాలు అందిస్తామన్నారు. భేటీ బచావో బేటి పడావో లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అధికారులు ముందుకు వెళ్లాలని సూచించారు. అంతకుముందు ఇక్కడ పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ... బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా పాఠశాలకు దూరంగా ఉండి సైకిల్ లేని వారిని గుర్తించి వంద మందికి సైకిల్ అందజేస్తున్నామని అన్నారు. ఇందులో 30 సైకిళ్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందజేసిందని అన్నారు. జిల్లాలో స్నేహిత కార్యక్రమం ద్వారా కెరియర్ గైడెన్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, సంక్షేమ పథకాలపై బాలికలకు అవగాహన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అంధుల పాఠశాలలో వాషింగ్ మిషన్లు అందించామని తెలిపారు. జిల్లాలో పదో తరగతి మధ్యలో ఆపేసిన 110 మంది విద్యార్థులు గుర్తించి వారందరికీ పరీక్ష రాయించామని, 90 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ... ఆడపిల్లల స్వీయ రక్షణకు పోలీస్ శాఖ తరఫున అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఆడపిల్లలకు విద్య ఎంతో అవసరమని, చదువుతో బాలికలు తమ లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా బాలికలు ప్రదర్శించిన నాటకాలు, నృత్యాలు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ శోభారాణి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఎస్బిఐ ఏజిఎం ఎస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శాఖలో సిబ్బంది పనితీరు మెరుగుపడాలి

## డిఎంఅండ్ హెచ్ఓ డా. మధుసూదన్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



వైద్య శాఖలో సిబ్బంది పనితీరు మెరుగుపడాలని డిఎంఅండ్ హెచ్ఓ డా. మధుసూదన్ అన్నారు. ఐడిఓసి కార్యాలయంలో శనివారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ ఆయుష్మాన్, ఆరోగ్యం, మందిర్ ఆక్టివిటీస్,ఓపి, సర్వీస్ డెలివరీ, ఆరోగ్య శివిర్, ఆబహ, ఈ సంజీవిని, టెలి మానస్, హెచ్ఎమ్ఐఎస్, ఏ ఏ ఏం పోర్టల్, మెడిసిన్ అవైలబిలిటీ, హెల్త్ డేస్ యాక్టివిటీస్ తదితర విషయాలపై చర్చించినారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. పనుల్లో పురోగతి కనిపించాలని,ఇచ్చిన టార్గెట్స్ ఏంటి, అచీవ్మెంట్స్ ఎన్ని అనే విషయాలపై ఎప్పటికప్పుడు చూసుకొని పనితీరును మెరుగుపరుచుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డా. రవి రాథోడ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, డిపిఎంయు యూనిట్,జిల్లాలోని ఎంఎల్ హెచ్ పిలు, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

# 44 ప్రాథమిక పాఠశాలల్లో కృత్రిమ మేధ ద్వారా విద్యా బోధన

**బోధన్, మార్చి 15 ( జనంసాక్షి )**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు అర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ కోర్సును బోధించాలని నిర్ణయించడము జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లాలో ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలు ఒకే ప్రాంగణంలో ఉండి కంప్యూటర్లు అందుబాటులో గల పాఠశాలలో ప్రయోగాత్మకంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి కోర్సు బోధనను ప్రారంభించడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పఠనా సామర్థ్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో, ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐని ప్రవేశపెట్టాలని ప్రభుత్వ నిర్ణయించడం జరిగిందని తెలియజేశారు.



ప్రయోగాత్మక నిర్ణయం ద్వారా విద్యార్థుల బుద్ధి వికాసాన్ని పెంపొందించడంతో పాటు వారి నైపుణ్యాలను మెరుగుపరిచే అవకాశాలు లభిస్తాయని, ఆధునిక సాంకేతికతను ఉపయోగించి విద్యను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలియజేశారు. దీనిలో భాగంగా బోధన్ మండలంలోని ప్రభుత్వ మధుమలంచ ప్రాథమిక పాఠశాలలో ఏఐ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ఇనగురేషన్ ను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్, బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్యలు ప్రారంభించారు. బోధన్ మండలంలోని ప్రభుత్వ మధుమలంచ ప్రాథమిక పాఠశాలలో 197 మంది విద్యార్థులు ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యనందించేకు ఎంపిక చేసి పాఠశాలలో 10 కంప్యూటర్లను సిద్ధం చేశారు. పాఠశాలల్లో కంప్యూటర్లను, హెడ్ ఫోన్స్, ఇంటర్నెట్ సదుపాయంతో పాటు ఇతర అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను ఏర్పాట్లు చేశారు. ఆయా స్కూళ్లలో ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎడ్యుటెక్ ఆధారిత శిక్షణ అందించనున్నారనీ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆరిఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, సాయికిరణ్, ఉపాధ్యాయులు ప్రీతి, శివతేజ, సాగర్, శ్రీకాంత్ సి ఆర్ పి విజయ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులకు భంగం వాటిల్లకూడదు..

## డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)**



సమాజంలోని ప్రతి వ్యక్తి వినియోగదారుడే నని, అయినప్పటికీ వినియోగదారుల హక్కులు, విధుల గురించి చాలా మందికి అవగాహన లేదని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ అన్నారు. జిల్లాలోని రేగొండ మండలం కొడవటంచ దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన న్యాయసేవాధికార సంస్థ స్టాల్ ను శనివారం ఆమె సందర్శించారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె మాట్లాడుతూ నిత్య జీవితంలో అందరం చిన్నదో పెద్దదో, ఏదో ఒక వస్తువు కొంటూనే ఉంటామని అన్నారు. అవగాహన రాహిత్యం వలన ఇటు వినియోగదారులకు అటు ఆర్థిక వ్యవస్థకి నష్టం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు పొందిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మించి ఇవ్వండి

## సర్వే నెంబర్ 252 లో 36 మంది పట్టాల లబ్ధిదారులు

**భువనగిరి కలెక్టరేట్, మార్చ్ 15 ( జనం సాక్షి)**




పాతిక సంవత్సరాలకు పూర్వమే ఇంటి స్థలాల పట్టాలు పొందిన వారికి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోరు బాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలం చీమలకొండూరు గ్రామంలో సమస్యలపై అధ్యయనం చేశారు.

ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ, 1999లో నాటి ప్రభుత్వం సర్వే నెంబర్ 252లోని రెండు ఎకరాల భూమిని 36 మంది లబ్ధిదారులుగా, నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చినప్పటికీ, నేటికి ఆర్థిక స్తోమత లేక పోవడంతో ఇండ్లు నిర్మించు కోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు . గత ప్రభుత్వము డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేపట్టి లబ్ధిదారులకు అప్పగిస్తాం అని చెప్పి 10 సంవత్సరాలు కాలం వెల్ల దీశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని చెప్తున్న పరిస్థితులలో ఆ ప్లాట్లు ఉన్న ప్రతి ఒక్కరికి 15 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ బాధ్యత తీసుకొని ఆ ప్లాట్ల స్థలాలలో పెరిగిన పిచ్చి మొక్కలు, కంప చెట్లను తొలగించి లబ్ధిదారులకు ఇవ్వాలని సూచించారు. కొత్త కాలనీలో సీసీ రోడ్డు లేక అవార్డులో 30 కుటుంబాలు గత 25 సంవత్సరాలుగా బాధపడుతుంటే ,ఎందుకు పాలకులు పట్టించుకోరని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రావుల కృష్ణయ్య ఇంటి నుండి వడ్డెబోయిన స్వామి ఇంటి వరకు ,సిసి రోడ్డు లేకపోవడంతో పాములు, తేళ్లు, క్రిమి కీటకాలు వచ్చి ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని, ఇప్పటికైనా రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరాటాలలో ప్రజలు పాల్గొనాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు, సిపిఎం నాయకులు, గ్రామ ప్రజలు పల్లెర్ల వినోద్, నార్కాడపు గోపాల్, జంగంపల్లి రాములు, నార్కాడపు స్వామి, పల్లెర్ల పెద్ద అంజయ్య, ఎలిమినేటి అయిలయ్య, పల్లెర్ల పెద్ద స్వామి, డప్పు పోచమ్మ, పల్లెర్ల స్వామి, లాలయ్య అంజయ్య, లింగయ్య, శ్రీనివాసు, మల్లమ్మ, భారతమ్మ, జానమ్మ, పద్మ, రాంనర్సమ్మ ,అంజమ్మ, జంగంపల్లి రాములు, ఎలిమినేటి ఐలయ్య, కిషన్, స్వామి, రమేష్ ,సాయమ్మ, సుగుణ, లక్ష్మి, మాతమ్మ, శంకరమ్మ, శ్రీశైలం, సుగుణ, పద్మ, శ్రీనివాస్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేలిముద్రలు పడక ఇబ్బందిపడుతున్న తాపీ మేస్త్రీలు

**లేబర్ కార్యాలయాల్లో ఐరీస్ మిషన్లు ఏర్పాటు చేయాలి**

**కార్మికులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి**

**భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం అధ్యక్షులు చిలువేరు స్వామి**



**మంథని, (జనంసాక్షి) :**

తాపీ పని చేస్తున్న మేస్త్రీలకు క్లెయిమ్స్ రెన్యువల్ చేసే సమయంలో వేలిముద్రలు పడక ఇబ్బందులు ఎదుర్కోవా ల్సి వస్తుందని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లేబర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయడంతో సిమెంటు పని చేస్తున్న తాపీ మేస్త్రీలకు వేలిముద్రలు పడక సంక్షేమ పథకాల వల్ల వచ్చే డబ్బులు కోల్పోవాల్సి వస్తుందన్నారు. క్లెయిమ్స్, కార్డు రెన్యువల్ చేసే సమయంలో సమస్యలు తలెత్తుతున్నాయి అన్నారు. వెంటనే ఆన్లైన్ సమస్యలను మెరుగుపరిచి కార్మిక శాఖ కార్యాల యాల్లో, మీసేవ కేంద్రాలలో "ఐరిష్" మిషన్ ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్ క్లెయిమ్స్ లను త్వరగా పరిష్కరించాలన్నారు. 55 సంవత్సరములు నిండిన కార్మికులకు 5 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,ప్రమాద బీమా 10.లక్షల రూపాయలు, సాధారణ మరణం 5.లక్షలు, మ్యారేజ్ గిఫ్ట్, మరియు మెటర్నటీ 1.లక్ష ఇవ్వాలని, నిర్మాణ కార్మికులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, అడ్డాల వద్ద రెస్ట్ షెడ్, టాయిలెట్, కనీస సదుపాయాలు కల్పించాలని, వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే షరీఫ్, కొయ్యడ సంపత్,కుసుమ సురేష్, బండి తిరుపతి,రాములు, రాజమల్లు, రమేష్, అంజయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగర్ జలాలు అందిస్తాం

- ఆయకట్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చింతకాని , మార్చి 15 (జనం సాక్షి) :** శనివారం చింతకాని మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్అధికారులతో కలిసి మండలంలోని నాగులవంచ, సీతంపేట గ్రామాల్లో సాగర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు సీతంపేట మేజర్ కాల్వ ద్వారా వదులుతున్న సాగునీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఆనతరం కలెక్టర్ స్థానిక రైతులతో కలిసి సాగర్ ఆయకట్టు కెనాల్ గుండా నడుచుకుంటూ వారితో ముచ్చటించారు. కెనాల్ గట్టు వద్ద కూర్చొని సాగునీరు పై రైతుల అభిప్రాయాలు వాస్తవాలను చెప్పమన్నారు. పోలాల్లో పంటల పరిస్థితి, సరిపడా సాగునీరు వస్తుందా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, కరెంటు సమస్యలు ఏర్పడుతున్నాయా అంటూ రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పుడు సాగునీటి సమస్యలు లేవని మరికొన్ని రోజులు ఆయకట్టుకు సజావుగా నీరు ఇస్తే పంటలకు ఏలాంటి నష్టం ఉండదని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలుకు కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. చెరువులు, ఎన్ఎస్పి కాల్వకట్టలు ఆక్రమణకు గురవకుండా చర్యలు చేపట్టాలన్నారు. నాగులవంచలో ఎస్బిఐ శాఖ, ఆధార్ కేంద్రం, శాఖా గ్రంధాలయాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. పామాయిల్ పంటపై రైతులకు అవగాహన కల్పించాలని, లాభదాయక పంటలపై రైతుల దృష్టి మళ్లేలా చూడాలని అన్నారు. పామాయిల్ పంట ఎంతో లాభదాయకమని, చీడపీడలు ఉండవని, కోతుల బెడద ఉండదని, మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని కలెక్టర్ అన్నారు. అన్ని ఖర్చులు పోనూ, ఎకరానికి లక్షకు తగ్గకుండా ఆదాయం వస్తుందని, ప్రభుత్వం పంటకు సబ్సీడీ కూడా యిస్తుందని తెలిపారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ సాగునీటి సరఫరా సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాల్వ ద్వారా నీరు ఆయకట్టు చివరి ప్రాంతాలకు చేరకుండా ఎగువ ప్రాంతాల్లోని రైతులు మోటర్లు, పంప్‌సెట్లు ఉపయోగించి నీటిని వినియోగిస్తున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. రైతుల పంటలను కాపాడేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎవరూ అందోళన పడవద్దని సూచించారు. సాగునీటి సరఫరా పద్ధతులు మెరుగు పరిచేందుకు తగిన చర్యలు చేపడుతామని కలెక్టర్ రైతులకు భరోసా కల్పించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సాగునీటిని పర్యవేక్షణ చేయాలని, సాగు నీరు ఎక్కడ దారి మల్లకుండా చూడాలన్నారు. లస్కర్ లందరూ కాల్వపై అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల తాసిల్దార్ కూరపాటి అనంతరాజు మండల వ్యవసాయ శాఖ అధికారి మానస కరెంటు ఏఈ మల్లేశ్వరి, ఏఈఓ కళ్యాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల పంచాయతి సిబ్బంది, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం హేయమైన చర్య

- టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి
- సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**భువనగిరి కలెక్టరేట్, మార్చి 15 (జనం సాక్షి) :** ఎమ్మెల్యే గుంతకంట్ల జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ హేయమైన చర్య అని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసిస్తూ ప్రిన్స్ చౌరస్తాలో రాస్తారోకో, నిరసన ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. సందర్భంగా చింతల మాట్లాడుతూ శాసనసభలో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష నిర్ణయం అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు జగదీశ్ రెడ్డి తెలంగాణ ప్రజల పక్షాన ప్రజా గొంతు కై తనదైన శైలిలో రైతుల కోసం ప్రజల పక్షాన నిలబడి గలం విప్పుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కక్షపూరితమైన చర్యకు పాల్పడిందన్నారు. స్పీకర్ పట్ల సీనియర్ శాసనసభ్యుడైన జగదీశ్ రెడ్డి అమర్యాదగా ప్రవర్తించలేదు అని సస్పెన్షన్‌పై ఫ్లోర్ లీడర్ల అభిప్రాయం, బీఆర్ఎస్ పార్టీ తరఫున వివరణ, సస్పెన్షన్‌కు గురైన సభ్యుడు జగదీశ్ రెడ్డి వివరణ కానీ తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకుంది అన్నారు. సస్పెన్షన్‌పై నిర్ణయాన్ని పునఃపరిశీలించి, ఎత్తివేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, పిఎసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఏనబోయిన ఆంజనేయులు, పట్టణ,మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి,మాజీ జడ్పీటిసి సుబ్బురు బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్ రెడ్డి ,నీల ఓం ప్రకాష్,అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,చిందాం మల్లికార్జున్,ఇటబోయినా గోపాల్,తుమ్మల పాండు, సిరిపంగా సుభాష్, అందే శంకర్, బాబులు, అంజాద్,కటిక జంగయ్య, నక్కల చిరంజీవి యాదవ్,వీరేశ యాదవ్,సురేష్ యాదవ్,తడురి భిక్షపతి,రత్నపురం పద్మ,సింగిరెడ్డి నర్సిరెడ్డి, వెల్దుర్తి రఘునందన్,బర్రె రమేష్, ఏనబోయిన జహంగీర్, పెంట నితీష్ ,బురుగు లక్ష్మ రెడ్డి,సాబర్కర్ వెంకటేశ్,,సిల్వర్ మధు, పల్లపాటి రవికుమార్, కుశంగల జంగయ్య,శ్రీశైలం, శగంటి నరసింహ, రహీమ్, నిలగొండ శివ,మోత్కుపల్లి అజయ్,హెరేకర్ నాగరాజు,ఇస్మాయిల్, దర్గాయి గణేష్,అమీర్, హరికిషన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్,వాళ్లపూ విజయ్, దండ బోయిన బాలరాజు, దోసపాటి హరీష్, ఇర్ఫాన్,మోతే మనోహర్,నాగారం నరేష్, వెంకటేష్ ,ఆనంద్, తదితరులు ఉన్నారు.

## అత్యాచారం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 15 (జనంసాక్షి) :** జగిత్యాల జిల్లాలో గత వారం రోజుల క్రితం ఆశా వర్కర్ పై జరిగిన హత్యాచారం ఘటనకు నిరసనగా శనివారము వేములవాడ పరిధిలోని ఆశ వర్కర్లు వేములవాడ పిహెచ్సి వద్ద సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఆశా వర్కర్ పై అత్యాచార ఘటన జరిగినందుకు నిరసనగా పిహెచ్సి ముందు నిరసన వ్యక్తం చేశామన్నారు. సామాజిక సేవ చేస్తున్నటువంటి ఆశా వర్కర్లపై ఇలాంటి అత్యాచార ఘటనలు జరగడం ఆశా వర్కర్లను దిగ్భ్రాంతికి గురి చేస్తుందన్నారు. అత్యాచారం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. సామాజిక సేవ చేస్తున్నటువంటి ఆశ వర్కర్లకు ప్రభుత్వం భద్రత కల్పించాలన్నారు. జగిత్యాల జిల్లాలో జరిగిన అత్యాచార ఘటనలో నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మల్లీశ్వరి, పుష్పలత, ఉమా, వైష్ణవి, భాష,లత,దేవ,సరిత కవితతో పాటు మరో 30 మంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## జ్ఞాపకశక్తి పెంపొందించే సలహా సూచనలు చేయండి

- కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి కలెక్టరేట్, మార్చి 15 (జనం సాక్షి) :** జ్ఞాపకశక్తి పెంపొందించే సలహా సూచనలతో విద్యార్థులను తీర్చిదిద్దాలని కలెక్టర్ హనుమంతరావు సూచించారు. విద్యార్థులకు మంచి విద్యను, సలహాలు అందించాలని అన్నారు. శనివారం బీబీనగర్ మండలంలోని జమీలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ సందర్శించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సపోర్ట్ ఎఫ్ఎల్ఎన్ (ఎఫ్ఎల్ఎన్) ప్రోగ్రామును ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంచి సూచనలు, సలహాలు ఇవ్వడం ద్వారా వారికి అవగాహన కలిగి జ్ఞాపకశక్తి పెరిగి చదువులో ముందు ఉంటారన్నారు. విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా పలు సలహాలు ఇస్తూ నేర్పించడం జరిగింది. తదుపరి రాకేష్ అనే విద్యార్థిని కలెక్టర్ మ్యాథ్స్ సబ్జెక్టు నుండి సూటి ప్రశ్న వేయగా మంచిగా సమాధానం చెప్పడంతో విద్యార్థి మ్యాథ్స్ లో చాలా చురుకుగా ఉన్నాడని రాకేష్ ను కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందజేత

- ప్రముఖ సినీ నటులు సుమన్ చేతుల మీదుగా ఉగాది ప్రతిభా పురస్కారం




**హుజూర్‌నగర్, మార్చి 15 (జనంసాక్షి) :** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోలా నాగేశ్వరరావుకి జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును అందజేశారు. హైదరాబాదులోని రవీంద్ర భారతిలో తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉగాది ప్రతిభా పురస్కారాలలో భాగంగా శుక్రవారం ప్రముఖ సినీ నటులు సుమన్, ప్రముఖ సంగీత దర్శకులు ఘంటాడి కృష్ణ, తెలంగాణ బిసి కమిషన్ మాజీ చైర్మన్ ఒకలాభరణం కృష్ణమోహన్రావు చేతులు మీదుగా హుజూర్ నగర్ కు చెందిన కోలా నాగేశ్వరరావుకి జాతీయ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును ప్రధానం చేశారు. గత రెండున్నర దశాబ్దాలుగా జర్నలిజంలో విశేష సేవలు అందించడంతోపాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఇతర కార్యక్రమాలు నిర్వహించిన నేపథ్యంలో కోలా నాగేశ్వరరావుకి ఉత్తమ జాతీయ జర్నలిస్ట్ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిద్ధారెడ్డి, మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, దైవజ్ఞ శర్మ, ప్రముఖ సింగర్ లు ప్రణయ్ కుమార్, తార అకాడమీ సంస్థ చైర్మన్ సంకే రాజేష్, శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వింత వ్యాధితో కాకుల మృతి

- ఆందోళనలో గ్రామస్తులు
- కాకులు మరణానికి కారణం తేల్చాలని పశువైద్యాధికారులకు వినతి



**తూప్రాన్, మార్చి 15 (జనం సాక్షి) :** వింత వ్యాధితో కాకులు మృతి చెందటంతో గ్రామస్తులు ఆందోళనకు గురి అవుతున్నారు. మొన్నటి వరకు వింత వ్యాధులతో కోళ్లు చనిపోగా ఇప్పుడు మండలంలోని వెంకటాయపల్లి గ్రామంలో వింత వ్యాధితో కాకులు చనిపోతుండడంతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామ శివారులో గల దేవాలయ సమీపం ప్రాంతంలో చెట్టు మీద నుండి పడి చనిపోతున్నాయని గ్రామస్తులు తెలిపారు. రోజు సుమారు 15 నుండి 20 కాకు ల వరకు చనిపోతున్నాయని గ్రామస్తులు తెలిపారు. చనిపోయే ప్రాంతానికి కొద్ది దూరంలో కోళ్ల ఫారం లు ఉన్నాయని డంపింగ్ యార్డ్ సైతం ఉందని ఏ కారణంతో చనిపోతున్నాయి. విషయం తమకు తెలియదని గ్రామస్తులు తెలిపారు. గతంలో ఎప్పుడు కాకులు చనిపోలేదని ప్రస్తుతం కాకు లు చనిపోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివారులో కాకులు చనిపోవడంతో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాకులు చనిపోవడానికి గల కారణాలు పశువైద్యాధికారులు పరీక్షలు నిర్వహించాలని కోరుతున్నారు. ఈ విషయంపై పశువైద్యాధికారి లక్ష్మీ వివరణలుగా అనేక కారణాలతోటి చనిపోతాయని ఎండ వేడిమికి విద్యుత్ లైన్లపై వాలిన ఇతర అనేక వైరస్ కారణాలతో చనిపోయే అవకాశాలు ఉన్నాయని తాము ఆ ప్రాంతానికి వెళ్లి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

# వీడిన 'నిర్లక్ష్యం'..!


- 'జనంసాక్షి' ప్రచురించిన వార్తకు స్పందన



**మంగపేట, మార్చి 15 (జనంసాక్షి) :** మండలంలోని పూరెడిపల్లి గ్రామంలో వైకుంఠధామం నిరుపయోగంగా మారి పెద్ద ఎత్తున పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలతో ఏపుగా పెరిగి అటవిని తలపిస్తుందన్న విషయాన్ని పంచాయతీరాజ్ అధికారుల నిర్లక్ష్యాన్ని ఉన్నతాధికారులకు తెలిసే విధంగా జనంసాక్షి దినపత్రికలో ఈనెల 12న ప్రచురించగా వెంటనే స్పందించిన పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు వెంటనే వైకుంఠ ధామంలో ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్ళ పొదలను తొలగించారు. అస్తవ్యస్తంగా ఉన్న వైకుంఠధామం విషయాన్ని జనంసాక్షి దినపత్రిక ద్వారా వెలుగులోకి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించే విధంగా కృషిచేసిన జనంసాక్షి దినపత్రికకు, సమస్యను వెంటనే పరిష్కరించినందుకుగాను పంచాయతీరాజ్ ఉన్నతాధికారులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## మొక్కలను కాపాడేదెవరు...?

- పాతూరు గ్రామపంచాయతీలో రోడ్డుకు ఇరువైపులా కాలిన మొక్కలు
- పట్టించుకోని సంబంధిత అధికారి



**ఆళ్లపల్లి, మార్చి 15 (జనంసాక్షి) :** గతంలో రోడ్డుకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ భాగంగా మొక్కలు నాటారు. ఇప్పుడు అవి సుమారు 20 నుండి 30 అడుగుల వరకు ఎత్తుకు ఎదిగాయి. అగ్నికి ఆహుతి అవుతున్నాయి. మండల పరిధిలోని పాతూరు గ్రామపంచాయతీలో మొక్కలు కాలిపోవడంతో పలురు విమర్శలు గుప్పిస్తున్నారు. మొక్కలు ఈ విధంగా కాలిపోవడంతో అధికారులు అవగాహన కల్పించడం లోపమా, చెట్ల వల్ల మనుషులకు ఎంతో లాభం ఉన్న పట్టించుకునే నాధులు కరువై ఈ విధంగా సంఘటనలు జరుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఇదేవిధంగా కొనసాగితే రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు మొత్తం కాలిపోయే అవకాశం ఉందని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి సంఘటన జరగకుండా చూడాలని అంటున్నారు.

# యువత బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలి

- క్రికెట్‌ను వ్యాపారమయం చేస్తున్న ఐపీఎల్ ను రద్దు చేయాలి
- ఆర్. తిరుమలై రామన్, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి




**ఆదిలాబాద్, మార్చి 15 (జనంసాక్షి) :** యువత బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని, క్రికెట్ ను వ్యాపారమయం చేస్తున్న ఐపీఎల్ ను రద్దు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్ పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్లో మూడవ రోజు ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మూడవ రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై మాట్లాడుతూ క్రికెట్ ను వ్యాపారమయం చేస్తున్న ఐపీఎల్ ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేవలం డబ్బులు ఉన్న బడా వ్యక్తులకు మాత్రమే అవకాశాలు వచ్చేలా ఉన్న వ్యవస్థను రూపుమాపాలని వారు అన్నారు. ఏఐవైఎఫ్ సంఘం ద్వారా క్రీడాకారుల సమస్యలపై పోరాటాలు సల్పిస్తామని వారు అన్నారు. బీసీసీఐ అంటే ప్రధాన మంత్రి, ప్రభుత్వం కాదని కేవలం క్రీడాకారులను తయారు చేసి, క్రీడల నిర్వహణ చేయడమే ప్రథమ కర్తవ్యం అన్నారు. కానీ, బీసీసీఐ క్రీడల అభివృద్ధి కన్నా ధన దోపిడీకే అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. యువత బెట్టింగ్లు, ఆన్లైన్ గేమ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. యువత ఆన్లైన్ గేమ్స్ ఆడి డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా తమ విలువైన ప్రాణాలు తీసుకుంటూ కుటుంబాలకు శోకాన్ని మిగిలిస్తున్నారన్నారు. బెట్టింగులకు పాల్పడవద్దని,ఆన్లైన్ గేమ్ కు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్య ప్రసాద్,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, సీపీఐ సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు లెనిన్,డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి, డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు విజయ్ కుమార్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనిల్,హేమంత్, బాలు, విజయ్,మహేష్‌తో పాటు 10జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# నిడ్జింత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 15 (జనం సాక్షి) :** నారాయణ పేట జిల్లా కొత్త పల్లి మండలంలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఉద యం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల లో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలు సుకున్నారు. అల్పాహారం సరైన సమయానికి అందుతుందా..? లేదా అని ఆరా తీశారు. అల్పాహారం నాణ్య తగా లేకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఏర్పాటు చేయాల న్నారు. పదో తరగతి విద్యార్థుల గత సంవత్సరం ఫలితాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థుల తరగతి పరిశీలించి సబ్జెక్టు వారీగా పురోగతిని అడిగి, ఆర్టిఫీ షియల్ ఇంటిలిజెన్సీ గురించి అడిగి తెలుసుకున్నారు. వాటిని చెవిలో పెట్టుకొని విన్నారు. విద్యార్థులతో ముఖాముఖి ప్రశ్నలను అడిగి వారి విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పేరెంట్ టీచర్ మీటింగ్ లో తల్లిదండ్రుల నుంచి వివరాలు అడిగి తెలుసు కున్నారు. బయో పార్క్ లో నాటిన మొక్కలను, వాటి పరిరక్షణ గురించి ఉపాధ్యా యులు విద్యార్థులతో మమే కమయ్యారు. పూర్తి స్థాయిలో పార్క్ ను సంసిద్ధం చేయాల న్నారు. అందుకు తగిన నీటి ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోరు విషయమే ఉపాధ్యా యులు అడిగిన వెంటనే గ్రామ కార్యదర్శి, ఎంపీడీఓను దానికి సంబంధించి తగిన ఏర్పాటు చేయాలని ఆదేశం చారు. పాఠశాలలో శనివారం విద్యార్థులు ధరించిన ప్రత్యేక స్పోర్ట్స్ డ్రెస్ విషయమై ప్రశం సించారు. ఈ కార్యక్రమం లోఎంపీడీఓ కృష్ణారావు, గ్రామ కార్యదర్శి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, లాజర్ ,విజయ్, సుజాత, దేవేంద్రప్ప, రంగ శ్రీనివాస్.,శ్రీనివాస్, నగేష్, వెంకట్రాములు, ఆనం దం, రామకృష్ణ, వరలక్ష్మి, హన్మంతు, షఫీ, పీడీ కతలప్ప విద్యార్థులు పాల్గొన్నారు.




# పుకార్లు నమ్మొద్దు..

### ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఆర్థిక పరిస్థితి మెరుగ్గానే ఉంది:ఆర్‌బీఐ

**జనంసాక్షి:**ప్రముఖ ప్రైవేటు రంగ బ్యాంక్ ఇండస్ ఇండ్ ఆర్థిక పరిస్థితి మెరుగ్గానే ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. బ్యాంక్‌పై వస్తున్న ఊహాజనిత కథనాలకు డిపాజిటర్లు స్పందించవద్దని సూచించింది. బ్యాంక్‌కు చెందిన డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో అవకతవకలు ఉన్నట్లు గుర్తించడంతో స్టాక్‌మార్కెట్లలో బ్యాకింగ్ షేర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డిపాజిటర్లు ఆందోళనకు గురికాకుడదన్న ఉద్దేశంతో ఈ ప్రకటన విడుదల చేసింది.ప్రైవేట్ రంగ ఇండస్‌ఇండ్ బ్యాంక్‌లో దాదాపు రూ.2,100 కోట్ల మేర అకౌంటింగ్ తేడాలు వెలుగుచూశాయి. కరెన్సీ డెరివేటివ్స్‌కు సంబంధించిన అవకతవకలను గత ఏడాది సెప్టెంబరు–అక్టోబరులో గుర్తించినా, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఇప్పుడు బహిర్గతం చేసింది. ఫలితంగా ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేరు భారీగా పతనమై చిన్న మదుపర్లు, మ్యూచువల్ ఫండ్ సంస్థలకు భారీ నష్టం వాటిల్లింది. ఖాతాల్లో లోపాల కారణంగా మార్చి త్రైమాసికంలో ఇండస్‌ఇండ్ బ్యాంక్ రూ.1600 కోట్ల నష్టాన్ని చవిచూడొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత త్రైమాసికంలోనే పరిష్కార చర్యలను పూర్తిచేయాలని ఇండస్‌ఇండ్ బ్యాంక్ బోర్డుకు ఆర్‌బీఐ తాజాగా ఆదేశాలు జారీ చేసింది.




### గోల్డ్ బాండ్స్ కొనుగోలు దారులకు
# తీపికబురు




**జనంసాక్షి:**ముందుచూపుతో ఎనిమిదేళ్ల క్రితం సావరిన్ గోల్డ్ బాండ్లను కొనుగోలు చేసినవారికి జాక్‌పాట్. 2016–17 సిరీస్ బాండ్లకు సంబంధించిన రిడెంప్షన్ తేదీని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ప్రకటించింది. మార్చి 17ను మెచ్యూర్ తేదీగా నిర్ణయించింది. దీంతో అప్పట్లో పెట్టుబడులు చేసిన వారు దాదాపు మూడింతలు లాభం పొందనున్నారు.దేశంలో భౌతిక బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో 2015 నవంబర్‌లో ఆర్‌బీఐ ఈ పథకం తీసుకొచ్చింది. వీటి కాలపరిమితి 8 ఏళ్లు. 2017లో మార్చిలో జారీ చేసిన నాలుగో విడత బాండ్లకు మెచ్యూరిటీ ధరను తాజాగా ఆర్‌బీఐ ప్రకటించింది. అప్పట్లో గ్రాము రూ.2,943 చొప్పున బాండ్లు జారీ చేయగా.. తాజా ధరను రూ.8624గా పేర్కొంది. అంటే అప్పట్లో లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేసిన వారికి ఇప్పుడు దాదాపు రూ.3 లక్షలు లభిస్తుంది. దీనికి గోల్డ్ బాండ్లపై ఇచ్చే వడ్డీ అదనం. ఏటా 2.50 శాతం నామమాత్ర వడ్డీని బాండ్ల కొనుగోలుపై ఆర్‌బీఐ చెల్లిస్తుంది.గ్రాము ధర నిర్ణయించేందుకు రిడెంప్షన్‌కు ముందు వారం 999 స్వచ్ఛత కలిగిన బంగారానికి ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధరను పరిగణనలోకి తీసుకుంటారు. అలా గ్రాము ధరను రూ.8,624గా నిర్ణయించారు. దీంతో పాటు 2019–20 సిరీస్ %×ు%కు సంబంధించిన ప్రీ మెచ్యూర్ రిడెంప్షన్ విండోను కూడా మార్చి 17గా ఆర్‌బీఐ నిర్ణయించింది.

# ఆకాశమే హద్దుగా..

## హైదరాబాద్‌లోనూ జోరందుకుంటున్న ఆకాశహర్మ్యాలు



**జనంసాక్షి:**ముంబై, ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లలో ఎక్కువగా కనిపించే హైరైజ్ నిర్మాణాలు క్రమంగా హైదరాబాద్‌లోనూ జోరందుకుంటున్నాయి. అత్యంత ఎత్తులో నివాసం ఉండాలని కోరుకునే వాళ్ల సంఖ్య పెరగడం, భవనాల ఎత్తుకు నిబంధనలు లేకపోవడం వంటి కారణాలతో నగరంలో ఆకాశహర్మ్యాలు పెరుగుతున్నాయి.గతేడాది హైదరాబాద్‌లో 10, అంతకంటే ఎత్తయిన హైరైజ్ ప్రాజెక్టులు 57 ప్రారంభం కాగా.. బెంగళూరులో 51, చెన్నైలో 10 ప్రాజెక్టులు మొదలయ్యాయి. దక్షిణాది రాష్ట్రాలలోనే భాగ్యనగరం ప్రథమ స్థానంలో నిలిచిందని అనరాక్ రిపోర్ట్ తెలిపింది. హైదరాబాద్‌లో ఏటా సగటున 1,400 అపార్ట్‌మెంట్లు నిర్మాణం చేపడితే అందులో సగటున 200 వరకు ఐదు అంతస్తుల పైన ఉండే బహుళ అంతస్తుల నివాస సముదాయాలుంటాయి. ఇందులో నాలుగో వంతు 10 అంతకంటే ఎక్కువ అంతస్తులపైన ప్రాజెక్టులుంటాయి. – సాక్షి, సిటీబ్యూరోముంబై, ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లలో భూమి లభ్యత తక్కువ కాబట్టి వర్టికల్ నిర్మాణాలు సహజమే. కానీ, హైదరాబాద్‌కు ఆ సమస్య లేదు. ఔటర్ చుట్టుపక్కల కొన్ని వేల ఎకరాలు అందుబాటులో ఉన్నాయి. అయినా ఆకాశహర్మ్యాలు పెరగడానికి కారణం సిటీలోనే ఉండాలని ఎక్కువ మంది కోరుకోవడమేనని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. దీంతో డెవలపర్లు కూడా స్కై స్క్రాపర్లను నిర్మించేందుకే ఆసక్తి చూపిస్తున్నారు. హైదరాబాద్‌లో ఐదేళ్లలో భూముల ధరలు బాగా పెరిగాయి. ప్రభుత్వమే వీటిని వేలం వేయడంతో ఈ ప్రభావం ధరల పెరుగుదలకు కారణమైందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.వెస్ట్ హైదరాబాద్‌లోని హైరైజ్ ప్రాజెక్టులలో నివసించేందుకు నివాసితులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. ఎస్ఏఎస్, బ్రిగేడ్, అపర్ణా, ప్రణీత్ గ్రూప్, పౌలోమీ, రాఘవ, మైహోమ్, వాసవి, ఐరా రియాల్టీ, హానర్ వంటి సంస్థలు నగరం నలువైపులా హైరైజ్ ప్రాజెక్టులను చేపడుతున్నాయి.కోకాపేట వంటి ప్రాంతాల్లో ఎకరా ధర రూ.50 కోట్లకు చేరింది. మరోవైపు అపరిమిత ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్(ఎఫ్ఎస్ఐ)తో ఎన్ని అంతస్తులైనా నిర్మించుకునే వెసులుబాటు ఏర్పడింది. దీంతో ఎకరా రూ.10 కోట్లు ఉన్న చోట పది అంతస్తులు, రూ.20 కోట్లుంటే 20 ఫ్లోర్లు.. ఇలా పెంచుకుంటూ పోతున్నారు. కోకాపేట, రాయదుర్గం, శేరిలింగంపల్లి, మణికొండ, నార్సింగి, గచ్చిబౌలి, గోపన్‌పల్లి, మదీనాగూడ, మియాపూర్, తెల్లాపూర్, పుప్పాల్‌గూడ వంటి పశ్చిమ హైదరాబాద్‌లోనే ఎక్కువగా హైరైజ్ ప్రాజెక్టులు వస్తున్నాయి. ప్రస్తుతం పశ్చిమ హైదరాబాద్‌లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయితే అక్కడ జనసాంద్రత, వాహనాల రద్దీ తట్టుకోలేం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని అక్కడ మౌలిక వసతులను కల్పించాలి. వ్యయాలలో ఆయా ప్రాంతాల్లోని నిర్మాణ సంస్థలనూ ఇందులో భాగస్వామ్యం చేయాలి.ప్రాజెక్ట్ మొత్తం స్థలంలో 20 శాతంలోపు మాత్రమే నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి. మిగిలిన స్థలాన్ని గ్రీనరీకి, మౌలిక వసతుల కల్పనకు వినియోగించాలి. సాధారణ భవన నిర్మాణలతో పోలిస్తే హైరైజ్ భవనాల అనుమతుల జారీలో ప్రత్యేక శ్రద్ధ, నిరంతర తనిఖీ, పర్యవేక్షణ అవసరం. పర్మిషన్ ఫీజులు వస్తున్నాయి కదా అని ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా.. భవిష్యత్తులో జరిగే ప్రమాద నష్టాలను ఊహించలేం. ప్రతి అంతస్తును ప్రత్యక్షంగా పర్యవేక్షించాలి. పార్కింగ్, డ్రైనేజీ, అగ్ని ప్రమాద నివారణ ఏర్పాట్లు వంటి ఇతరత్రా అంశాలను తనిఖీ చేయాలి. హైరైజ్ భవనాలు భూకంపాలు, వరదల వంటి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణంలో నాణ్యతను పరిశీలించాలి.ఇతర మెట్రో నగరాలలో అందు బాటులో ఉన్నంత స్థాయిలో హైదరాబాద్‌లో మెయింటనెన్స్, సపోర్టింగ్ సర్వీస్‌లు అందించే కన్సల్టెన్సీలు అందుబా టులో లేవు. అందుకే కనీసం ఐదేళ్ల పాటు హైరైజ్ భవనాల నిర్వహణ నిర్మాణ సంస్థలే సామాజిక బాధ్యతలా చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే మెయిం టనెన్స్‌లలో బిల్డర్లకు ఉన్నంత అనుభవం నివాసిత సంఘా లకు ఉండవు.హైరైజ్ అపార్ట్‌మెంట్‌లలో నివాసం ఉండ టాన్ని కొనుగోలుదారులు సమాజంలో హోదాగా భావిస్తున్నారు. మెరుగైన రాబడి, అద్దెలు వస్తాయని మంచి పెట్టుబడి సాధనంగా చూస్తున్నారు. ఆయా ప్రాంతాలు ఇప్పటికే అభివృద్ధి చెంది ఉండటం, మెరుగైన రవాణా విద్యా, వైద్య సదుపాయాలు ఉండటం అన్నింటికీ మించి సకల సౌకర్యాలతో గేటెడ్ కమ్యూనిటీగా తీర్చిదిద్దుతుం డటంతో కొనుగోలుదారులు ఆసక్తి చూపిస్తున్నారు. ఆకాశమంత ఎత్తులో అపార్ట్‌మెంట్ ఉంటుంది కాబట్టి వాహనాల ధ్వని, వాయు కాలుష్య సమస్యలూ ఉండవు.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 3.85 | ₹ 3.87 |

### బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 82,200 (22 క్యారెట్లు) | ₹ 89,670 (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్

₹ 1,12,000

## ట్రిపుల్ బెడ్ రూమ్ ఇళ్లకే మొగ్గు

**జనంసాక్షి:**ఇంటి డిజైన్ల విషయంలో టేస్ట్ ఎప్పటికప్పుడు మారుతున్నట్లే.. ఇంటీరియర్‌లోనూ ఎన్నో మార్పులు వస్తున్నాయి. గతంలో చిన్న ఇల్లు ఉండాలనే ఆశలతో ఉన్నవారు కరోనా తర్వాతి నుంచి విశాలంగా ఉండే ఇళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆలస్యమైనా సరే.. కాస్త స్పేస్ ఎక్కువ ఉన్న ఇళ్లనే కొనుగోలు చేయాలని అనుకుంటున్నారు. నగరం మధ్యలో ఇరుకు ఇళ్లలో ఉండేకంటే శివారు ప్రాంతాలు, పచ్చదనం ఉండే ప్రాంతాలను ఇష్టపడుతున్నారు. అపార్ట్‌మెంట్లలో అయితే డబుల్, ట్రిపుల్ బెడ్ రూమ్ ఇళ్లను కొనుగోలు చేస్తున్నారని హౌసింగ్.కామ్ ఇండియన్ రెసిడెన్షియల్ ఇండెక్స్ ఫర్ ఆన్‌లైన్ సెర్చ్ తెలిపింది.కరోనా తర్వాతి నుంచి వైద్య సదుపాయాలకు ఎంత దూరంలో ఉంది? భద్రత ఎంత? అనే అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా వైద్య సదుపాయాలు, భద్రత, ఓపెన్ స్పేస్ ఎక్కువగా ఉన్న ప్రాజెక్టులకు డిమాండ్ పెరిగింది. త్రీ బీహెచ్‌కే, ఆపై పడక గదుల గృహాలలో అంతకు క్రితం ఏడాదితో పోలిస్తే 2024లో 15 శాతం వృద్ధి నమోదైంది. గతేడాది పెద్ద సైజు ప్లాట్లలో 42 శాతం పెరుగుదల కనిపించింది.






### జాఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ ఘటన..
# 214 మంది సైనికులను చంపేశాం
### మా డిమాండ్‌కు ప్రభుత్వం స్పందించని కారణంగానే వారిని హత్యచేశాం
### బలోచ్ తిరుగుబాటుదారుల ప్రకటన

**ఇస్లామాబాద్(జనంసాక్షి):**పాకిస్థాన్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ ఘటన సంచలనంగా మారింది. ఈ ఘటనలో 214 మంది పాక్ సైనికులను చంపేసినట్లు బలోచ్ తిరుగుబాటుదారులు తాజాగా ఓ ప్రకటనలో తెలిపారు.తమ డిమాండ్‌కు ప్రభుత్వ స్పందించని కారణంగానే తాము వారిని చంపేసినట్లు ప్రకటించారు.బలోచ్‌స్థాన్‌లో ప్రధాన వేర్పాటువాద సంస్థగా ఎదిగిన బీఎల్ఏ.. సామాన్య పౌరులు సహా భద్రతా దళాలు, చైనా జాతీయులు, బలోచిస్థాన్‌లో పనిచేస్తున్న ఇతర ప్రావిన్సుల వారిపై దాడులకు పాల్పడుతోంది. ఆ ప్రావిన్సులో 18 భారీ దాడులు చేసింది. ఇక, తాజాగా జరిగిన రైలు ఘటన సంచలనంగా మారింది. ఈ హైజాక్‌పై తాజాగా బలోచ్ లబరేషన్ ఆర్మీ స్పందించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది.ఈ సందర్భంగా బీఎల్ఏ..'రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని విధించిన 48 గంటల గడువు ముగిసింది. ప్రభుత్వం స్పందించని కారణంగా జాఫర్ ఎక్స్‌ప్రెస్ నుంచి బందీలుగా అదుపులోకి తీసుకున్న 214 మంది సైనికులను చంపేశాం. జాఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ ఘటనలో మా ఆపరేషన్ ముగిసింది. ప్రభుత్వం మొండితనంగా వ్యవహరించిన కారణంగానే మా చేతులకు పని చెప్పాల్సిన అవసరం ఏర్పడింది అని చెప్పుకొచ్చారు. దీంతో, పాకిస్థాన్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.

# నా పట్ల దారుణంగా వ్యవహరించారు

- తెల్లపేపర్లపై సంతకాలు చేయించారు
- నటి రన్యారావు ఆరోపణలు



**జనంసాక్షి:**దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకొస్తూ దొరికిపోయిన కన్నడ నటి రన్యా రావు డీఆర్ఐ అధికారులపై పలు ఆరోపణలు చేశారు. తనను వారు పలుమార్లు చెంపదెబ్బ కొట్టారని తెల్ల కాగితాల మీద సంతకాలు తీసుకున్నారని ఆరోపించారు. ఈ మేరకు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అడిషనల్ డైరెక్టర్ జనరల్‌కు లేఖ రాశారు "నన్ను అరెస్టు చేసిన దగ్గరి నుంచి ఓ పది, పదిహేను సార్లు చెంపదెబ్బకొట్టారు. పదేపదే దాడి చేసినా వారు సిద్ధం చేసిన కాగితాలపై సంతకాలు చేయడానికి నిరాకరించాను. కానీ పెట్టిన ఒత్తిడి తట్టుకోలేకపోయాను. టైప్ చేసిన 50 నుంచి 60 కాగితాలు, 40 తెల్ల కాగితాలపై బలవంతంగా సంతకాలు చేయించారు. వారు చెప్పిన దానికి అంగీకరించకపోతే.. నా తండ్రిని ఇరికిస్తామని బెదిరించారు. ఈ వ్యవహారంతో అసలు ఆయనకు ఏం సంబంధం లేదు. నన్ను నిర్బంధించిన తర్వాత 24 గంటల పాటు ఉద్దేశపూర్వకంగా నిద్ర, ఆహారం అందకుండా చూశారు. నాపై తప్పుడు కేసు పెట్టారు. నా దగ్గరి నుంచి ఎలాంటి బంగారం స్వాధీనం చేసుకోలేదు. ఢిల్లీ నుంచి వచ్చిన కొందరు వ్యక్తులు అధికారులుగా నటించి, వేరే వ్యక్తులను రక్షించడం కోసం నన్ను ఇరికించారు" అని పేర్కొన్నారు.స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన దగ్గరినుంచి రన్య నుంచి విరుద్ధమైన వ్యాఖ్యలు వినిపించాయి. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వచ్చాయని, దుబాయ్‌లో వారు చెప్పిన దగ్గరకు వెళ్లి బంగారం తీసుకొని డెలివరీ చేయాలని చెప్పారని గతంలో వాంగ్మూలం ఇచ్చారు. ఇటీవల కోర్టు ముందు హాజరుపర్చినప్పుడు.. కస్టడీలో అధికారులు తనను కొట్టలేదు కానీ బెదిరించారని చెప్పారు. దాంతో తాను మానసికంగా ఎంతో వేదనకు గురయ్యానని చెప్పడం గమనార్హం. బెంగళూరులోని ప్రత్యేక న్యాయస్థానం నిన్న ఆమె బెయిల్‌ను తిరస్కరించిన నేపథ్యంలో ఈ లేఖ రాశారు.అవినీతి నిరోధక చట్టం కింద నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో నిందితుల పేర్లు రాసేందుకు కేటాయించిన కాలమ్‌ను దర్యాప్తు సంస్థ ఖాళీగా ఉంచిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. బంగారం అక్రమ రవాణా కేసులో రాజకీయ నేతలు, అధికారుల పాత్ర ఉండొచ్చని కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆ కాలమ్‌ను సీబీఐ ఖాళీగా ఉంచిందని సమాచారం. దాంతో అనుమానితులుగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, చట్టసభ ప్రతినిధుల గుండెల్లో గుబులు మొదలైంది. కొందరు వ్యక్తులు సిండికేట్‌లా ఏర్పడి ఈ దందాను నడిపిస్తున్నట్లు డీఆర్ఐ అధికారులు ఇప్పటికే గుర్తించి, సీబీఐకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

# టెస్లా షోరూంలపై కొనసాగుతున్న దాడులు




**న్యూయార్క్,జనంసాక్షి:**అమెరికాలో టెస్లా షోరూంపై మళ్లీ దాడి జరిగింది. ఒరెగాన్‌లోని షోరూమ్‌పై గురువారం కొందరు దుండగులు కాల్పులకు దిగారు. ఈ దాడిలో షోరూం అద్దాలు ధ్వంసం కాగా..పలు వాహనాలు సైతం దెబ్బ తిన్నాయి. అయితే అదృష్టం కొద్దీ ఎవరికీ హాని జరగలేదు. వారం వ్యవధిలో ఇదే షోరూమ్‌పై ఇలా దాడి జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం.డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో ఇలాన్ మస్క్ కీలకంగా మారిన సంగతి తెలిసిందే. ఎప్పుడైతే ఆయన డోజ్ ఓవెల్ ఆఫీస్‌లో అడుగుపెట్టారో.. అప్పటి నుంచి ఆయనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. డోజ్ చీఫ్ పేరిట ఫెడరల్ ఉద్యోగుల తొలింపు చర్యలతో ఆ వ్యతిరేకత పెరుగుతూ వస్తోంది. ఈ క్రమంలో ఆయన సీఈవోగా వ్యవహరిస్తున్న టెస్లా కంపెనీ లక్ష్యంగా వరుసగా దాడులు జరుగుతున్నాయి.మార్చి 6వ తేదీన ఒరెగాన్ పోర్ట్‌లాండ్ సబర్బ్ అయిన టిగార్డ్‌లోని టెస్లా డీలర్‌షిప్‌పై కాల్పులు జరిగాయి. ఈ దాడిలో పలు ఈవీ వాహనాలు ధ్వంసం అయ్యాయి.కొలరాడో లవ్‌ల్యాండ్‌లోని షోరూమ్‌ను ఓ మహిళ ధ్వంసం చేసింది. ఆపై మస్క్ వ్యతిరేక రాతలు రాసి.. బొమ్మలు గీసింది బోస్టన్‌లోని టెస్లా ఛార్జింగ్ స్టేషన్‌కు దుండగుల నిప్పు సియాటెల్‌లో టెస్లా వాహనాలకు మంట పెట్టిన ఆగంతకులు వాషింగ్టన్ లీన్‌వుడ్‌లో టెస్లా సైబర్ ట్రక్కులపై స్వస్తిక్ గుర్తులతో పాటు మస్క్ వ్యతిరేక రాతలు వారం వ్యవధిలో రెండుసార్లు ఒరెగాన్ షోరూంపై దాడి జరిగింది. దీంతో ఎఫ్‌బీఐ, ఇతర దర్యాప్తు సంస్థల సమన్వయంతో పని చేస్తామని పోలీసులు ప్రకటించారు. మరోవైపు టెస్లాపై జరుగుతున్న దాడులను దేశీయ ఉగ్రవాదంగా అభివర్ణించిన ట్రంప్.. ఘటనలపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపిస్తామని చెబుతున్నారు. ఇలాంటి చర్యలు ఓ గొప్ప కంపెనీకి తీరని నష్టం కలిగిస్తాయని.. అమెరికా ఆర్థిక వ్యవస్థకు మస్క్ కంపెనీలు అందిస్తున్న సేవలు మరిచిపోకూడదని ట్రంప్ చెబుతున్నారు.

# జాతీయం అంతర్జాతీయం

## రష్యా, ఉక్రెయిన్ యుద్ధ సమస్యను పరిష్కరిస్తా

**న్యూయార్క్(జనంసాక్షి):**తాను మరోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఒక్క రోజులోనే ఆపేస్తానని ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఆ వ్యాఖ్యలపై స్పందించారు. ఆ మాటల్లో కొంచెం వ్యంగ్యం దాగి ఉందని తాజాగా అంగీకరించారు. అయితే యుద్ధ సమస్యను పరిష్కరించాలని అనుకుంటున్నానని, ఆ దిశగా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తంచేశారు అతిశయోక్తి కలిగించే ప్రకటనలు చేయడం ఆయనకు కొత్తేం కాదు. అయితే యుద్ధం గురించి అలా చేసిన వ్యాఖ్యను ఆయన అంగీకరించడం గమనార్హం. 'ఫుల్ మెజర్' టెలివిజన్ ప్రోగ్రామ్‌లో భాగంగా ట్రంప్ స్పందించారు. గతంలో ట్రంప్ మాట్లాడుతూ.. "2024లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు ముగిసేలోగా యుద్ధం కొలిక్కి రాకపోతే.. నేను అమెరికా అధ్యక్షుడిగా మళ్లీ ఎన్నికైతే.. ఒక్క రోజులో శాంతి పరిష్కారాన్ని చూపుతా. సులభమైన చర్చలతో రెండు దేశాల మధ్య వివాదానికి తెర పడుతుంది" అని తెలిపారు. 2020లోనే తాను మళ్లీ అధ్యక్షుడిగా గెలిచిఉంటే.. ఈ సంక్షోభం ఏర్పడేదే కాదన్న వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.ఇదిలాఉంటే.. ఉక్రెయిన్–రష్యా యుద్ధం ముగింపు కోసం ట్రంప్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన ప్రతిపాదించిన 30 రోజుల కాల్పుల విరమణ ఒప్పందానికి పుతిన్ సూత్రప్రాయంగా అంగీకరించిన సంగతి తెలిసిందే. ఈవిషయాన్ని అమెరికా అధ్యక్షుడు స్వయంగా వెల్లడిస్తూ హర్షం వ్యక్తంచేశారు. కాల్పుల విరమణకు సంబంధించి రష్యా నుంచి మంచి సంకేతాలు వస్తున్నాయని, మాస్కోతో జరిపిన చర్చలు ఫలప్రదమయ్యాయని అన్నారు. యుద్ధం త్వరలో ముగిసే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఉక్రెయిన్‌ను కనికరించాలని పుతిన్‌కు తాను విజ్ఞప్తి చేసినట్లు ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈ ఒప్పందానికి ఉక్రెయిన్ అంగీకరించిన సంగతి తెలిసిందే.

### దేశ విభజనలో భారత్-పాక్
# రైల్వే పంపకాలు..

**జనంసాక్షి:**పొరుగుదేశం పాకిస్తాన్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ ఘటన ప్రపంచాన్ని నివ్వెరపోయేలా చేసింది. ఈ నేపథ్యంలో భారత్–పాకిస్తాన్ మధ్య రైల్వే సంబంధాలపై చర్చ జరుగుతోంది.దేశవిభజన జరిగాక రైల్వే విషయంలో ఏం జరిగింది? ఆ సమయంలో భారత్, పాక్‌లకు ఏమేమి దక్కాయనే అంశంపై పలువురు ఆసక్తి చూపిస్తున్నారు.1947లో భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించాక దేశం విభజనతో పాటు రైల్వేలను కూడా విభజించారు. నాడు మన దేశంలో రైల్వే నెట్‌వర్క్ చాలా తక్కువగా ఉండేది. విభజన తర్వాత పాకిస్తాన్‌కు కొన్ని రైళ్లు, ఉద్యోగులు, కొంత నగదు అప్పజెప్పారు. భారతదేశంలో రైల్వేలను ప్రవేశపెట్టిన ఘనత బ్రిటిష్ వారికే దక్కుతుంది. భారతీయ రైల్వేలు 1845 మే 8న ప్రారంభమయ్యాయి. అయితే రైల్వే లైన్ వేసే పని 1848లో ప్రారంభమైంది. ఇందుకు సంబంధించిన ప్రణాళిక, భూసేకరణ తదితర పనులకు మూడేళ్లు పట్టాయి.1853లో బొంబాయి (ఇప్పుడు ముంబై)– థానే మధ్య దాదాపు 34 కి.మీ.ల మొదటి ట్రాక్ నిర్మించారు. ఈ ట్రాక్‌పై మొదటి రైలు 1853, ఏప్రిల్ 16న నడిచింది. 1947లో దేశ విభజన జరిగినప్పుడు 11 వేల కి.మీ.లకు పైగా పొడవైన రైల్వే లైన్ పాకిస్తాన్ వైపునకు వెళ్లింది.

### పాలస్తీనాకు అనుకూలంగా నిరసనల ఫలితం
## అమెరికాలో రంజనీ శ్రీనివాసన్
# వీసా రద్దు



**వాషింగ్టన్,జనంసాక్షి:** భారత్‌కు చెందిన రంజనీ శ్రీనివాసన్‌కు వీసా రద్దు కావడంతో ఆమె తనంతట తానుగా అమెరికాను వీడారు. పాలస్తీనాకు అనుకూలంగా నిరసనల చేసిందుకు అక్కడి అధికారులు..ఆమె వీసాను రద్దు చేశారు. దీంతో, రంజనీ శ్రీనివాస్ స్వదేశానికి వచ్చేశారు. దీనికి సంబంధం చిన వీడియోను హోంలాండ్ సెక్యూరిటీ శాఖ విడుదల చేసింది.భారత పౌరురాలు, కొలంబియా విశ్వవిద్యాలయ విద్యార్థిని రంజనీ శ్రీనివాసన్ వీసాను అమెరికా ప్రభుత్వం రద్దు చేసింది. కాగా, ఆమె పాలస్తీనాకు అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలపై వీసాను రద్దు చేసినట్టు ప్రభుత్వ యంత్రాంగం తెలిపింది. అయితే, రంజనీ శ్రీనివాసన్ హింసకు మద్దతు ఇచ్చారనేందుకు వారి వద్ద ఏ ఆధారాలు ఉన్నాయో అధికారులు మాత్రం చెప్పలేదు. ఇక, 2025 మార్చి 5న విదేశాంగ శాఖ ఆమె వీసాను రద్దు చేసినట్టు ప్రకటనలో ఉంది. ఈ క్రమంలో ఆమె అమెరికాను వీడుతున్న వీడియోను హోంలాండ్ సెక్యూరిటీ శాఖ విడుదల చేసింది. ఈ వీడియో లో లాగార్డియా విమానాశ్రయంలో ఆమె తన లగేజీతో వెళ్తున్నట్టు కనిపి స్తోంది. ఇదిలా ఉండగా.. గతేడాది పాలస్తీనా–ఇజ్రాయెల్ దాడుల సంద ర్భంగా పాలస్తీనాకు అనుకూలంగా కొలంబియా యూనివర్సిటీలో నిరసన లు చేప ట్టిన విదేశీయులపై ట్రంప్ సర్కార్ ఫోకస్ పెట్టింది. వారిని అమెరి కా నుంచి బహిష్కరించాలని, వారిపై చర్యలు తీసుకునేందుకు ప్లాన్ చేస్తోం దని అసోసియేటెడ్ ప్రెస్ వార్తా సంస్థ నివేదించింది. ఇందులో భాగంగానే పలువురు విద్యార్థుల వీసాలను రద్దు చేస్తున్నట్టు పేర్కొంది. ట్రంప్ ప్రభు త్వం ఏర్పడిన తర్వాత కొలంబియా విశ్వవిద్యాలయం కష్టాలను ఎదు ర్కొంటోంది. అమెరికా ప్రభుత్వం 400 మిలియన్ డాలర్ల ఫెడరల్ గ్రాంట్లు, ఒప్పందాలను రద్దు చేసింది. ఇందులో ఎక్కువ భాగం వైద్య పరిశోధనల కోసమే ఉంది. పాలస్తీనాకు సంబంధించిన నిరసనల సమయంలో ఇజ్రాయె ల్ సైనిక చర్యలను విమర్శించిన విద్యార్థులు, అధ్యాపకులపై యూనివర్సిటీ కఠినంగా చర్యలు తీసుకోకపోవడానికి శిక్షగా ఈ ఒప్పందాలను రద్దుచేసింది.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ బ్యూరో, మార్చి 15 (జనంసాక్షి)**



ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యాభోదన చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం నిర్మల్ గ్రామీణ మండలం మేడిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా ప్రాథమిక స్థాయిలో చదవడం, రాయడం, గణితం సబ్జెక్టుల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా నిర్మల్ జిల్లాలో 16 ప్రభుత్వ పాఠశాలలలో ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. 3 నుండి 5వ తరగతి విద్యార్థులకు ఏఐ ఆధారిత విద్యా యాప్‌లు, ప్లాట్‌ఫామ్‌లు ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని గుర్తించి, మెరుగుపరిచేందుకు ప్రత్యేక పాటాలను సూచిస్తాయని తెలిపారు. ఏఐ ఆధారిత యాప్‌లు కథలు, వీడియోలు, ఆటల ద్వారా పిల్లలలో చదవడం, లెక్కించడం మీద ఆసక్తిని పెంచుతాయని, కృత్రిమ మేధస్సును వినియోగించుకుని, ప్రతి విద్యార్థి ప్రాథమిక విద్యలో నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య, విద్యా, ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజేందర్, విద్యాశాఖ అధికారులు సలోని, ప్రవీణ్, లింబాద్రి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయపార్టీలు ఓటరు జాబితా రూపకల్పనలో సహకరించాలి

## మంచిర్యాల జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 15 (జనంసాక్షి) :**



జిల్లాలో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ లోని కలెక్టరేట్‌లో కలెక్టర్ చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి మంచిర్యాల,బెల్లంపల్లి, చెన్నూర్ ఈ.ఆర్.ఓ.లు శ్రీనివాస్‌రావు, హరికృష్ణ, డి.చంద్రకళ, ఎన్నికలవిభాగం అధికారి కె.వై.ప్రసాద్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతోసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయపార్టీల ప్రతినిధులు సహకరించాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2025లోభాగంగా ఓటరు జాబితా సంబంధిత దరఖాస్తు ఫారాలు 6, 7, 8 ల నిర్వహణ పకడ్బంధీగాచేపట్టాలని, నూతన ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై వచ్చేదరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిష్కరించడంపై రాజకీయ పార్టీలప్రతినిధులకు అవగాహన కల్పించాలని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 271,బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో 419, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో 596 దరఖాస్తులుపెండింగ్ లో ఉన్నాయని, 2, 3 రోజులలోగా ఈ దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు కేటయించిన రాజకీయ పార్టీలబూత్ స్థాయి ఏజెంట్ల వివరాలు అందించాలని, ఓటరు జాబితాలో మృతి చెందిన వారి వివరాలనుబూత్ స్థాయి అధికారి, రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పని చేసి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి తొలగించడంతో పాటు 2, 3 ఎపిక్కార్డులు కలిగిన వారి వివరాలను పరిశీలించి తొలగించాలని తెలిపారు. ఒక కుటుంబానికిచెందిన అర్హత గల ఓటర్లు అందరు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చర్యలుతీసుకోవాలని తెలిపారు. మినిట్స్ ఆఫ్ మీటింగ్ సంబంధిత వివరాలను ఆన్ లైన్లో నమోదుచేయాలని, రాష్ట్ర పార్టీ కార్యాలయానికి వివరాలు ఈ-మెయిల్ చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.




# పాలకుర్తిలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

**పాలకుర్తి, మార్చి 15(జనంసాక్షి)**

ఎండిన వరి పొలాలకు ప్రభుత్వం ఎకరానికి రూ. 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సీపీఎం మండల కమిటి ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు చిట్యాల సోమన్న, మాచెర్ల సారయ్య మాట్లా డుతూ సాగునీరు లేక ఎండిన వరి పొలాలకు నైతిక బాధ్యత వహించి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి, చెన్నూరు. రిజర్వాయర్ల నిర్మాణానికి గత ప్రభుత్వం నిధులు మంజూరి చేస్తే అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయలేక పోతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమ సత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, రవి, సాయిలు, పనికర భాస్కర్, కౌడగాని మల్లేష్, సోమనర్సయ్య. ఉన్నారు.

# సెల్ ఫోన్‌కు బంధీలు

## ఆనందం మరింత ఆందోళన



**పెబ్బేరు మార్చి 15 (జనం సాక్షి)**



నేటి సమాజంలో సెల్ ఫోన్ ఉపయోగం సమయాన్ని వృధా చేసే సాధనంగా మార్చారు. వయసు భేదం లేకుండా ప్రతి ఒక్కరూ సెల్ ఫోను కు బందీలుగా మారిపోతున్నారు. ఉదయం లేవగానే ఫోన్ తోనే ప్రారంభించి, అర్ధరాత్రి వరకు సెల్ ఫోన్ చూస్తూ గడుపుతున్నారు. చిన్నపిల్లలయితే మరి ఫోన్ కావాలని అల్లరి చేస్తూ లేని వ్యసనం కొని తెచ్చుకుంటున్నారు. ఒక దిశలో తల్లిదండ్రులకు ఆనందంగా ఉన్న నిరంతరం చిన్నపిల్లలు సెల్ఫోన్ని చూస్తుండడం వల్ల ఆందోళన గురవుతున్నారు. ఉమ్మడి కుటుంబంలో ఉండే చిన్న పిల్లలు బయట ఆడుకునేవారని దీంతో ఆకలి నిద్ర ఉండేది .ప్రస్తుతం సెల్ ఫోన్ లో వీడియో గేమ్ లు తదితర వాటిని చూస్తూ కాలాన్ని వృధా చేస్తున్నారు. సెల్ ఫోన్ అధికంగా వాడడంతో ప్రతి ఒక్కరూ వ్యసనపరులుగా మారి కంటి చూపు, వినికిడి లోపాలను కోల్పోతున్నారు. సెల్ ఫోన్ వాడటం వల్ల వైబ్రేషన్, కంటి చూపు తదితర రుగ్మతలకు గురికావాల్సి ఉంటుందని ప్రముఖ వైద్యులు సూచిస్తున్నారు. సెల్ ఫోన్ మంచి దానికి ఉపయోగిం చుకోవాలని, నిరంతరం దానిపైనే ద్యాస పెడితే మతిమరుపు తదితర రుగ్మతలకు బాధ్యులవుతారు .ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు ఉండటంవల్ల మరింత జాగ్రత్తలు అవసరం. సెల్ ఫోను మంచి వాటికి ఉపయోగించుకోవాలి కానీ చెడు వ్యసనాలు ఉపయోగించి జీవితాలను అగమ్య గోచరంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. శనివారం భూపాలపల్లి మండలం గుర్రంపేట జడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రేరణ కరపత్రాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి 10వ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సంతకం చేసిన ప్రేరణ కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరిక్షలంటే భయపడొద్దని, బాగా వ్రాయాలని మనో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా విద్యార్థులను సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి వారి మేధోశక్తిని పరిశీలించారు. త్వరలో జరుగనున్న 10 వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. సబ్జెక్టులల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు పరిక్షలపై వత్తిడిని జయించాలని అపుడే విజయం వరిస్తుందని ఆయన పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఆరోగ్య పరిరక్షణ చాలా ముఖ్యమని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్య మాత్రమే మనిషిని ఉన్నతస్థాయికి చేర్చగలదని, అందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంఈఓ లక్ష్మణ్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ గ్రామంనుండి వాలంటీర్లు ముందుకు రావాలి..

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



జిల్లాలోని ప్రతీ గ్రామంనుండి వాలంటీర్లు ముందుకు రావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి.నారాయణ బాబు తెలిపారు. ఈ మేరకు జిల్లాకేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డిగ్రీ చదువుకొని ఉచితంగా సేవచేయాలనే గుణం కలిగిన యువత కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. కేసులను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలనే బృహత్తర కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ శ్రీకారం చుట్టిందని అన్నారు. కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి విలువైన డబ్బులు, సమయాన్ని కోల్పోతున్నారని, వివాదలు లేని సమాజ నిర్మాణం కోసం రాజి మార్గంలో కేసులను పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామంలోని ప్రతి కమ్యూనిటీ నుంచి డిగ్రీ చదువుకున్నటువంటి యువత (ముగ్గురు యువకులు, ఒక యువతి) డబ్బులు ఆశించకుండా, స్వచ్ఛందంగా సేవచేయాలనే గుణం కలిగిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థలో సంప్రదించాలని జడ్జి కోరారు.

# కేసులలో శిక్షల శాతం పెంచాలి : జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 15 (జనం సాక్షి)**



కేసులలో శిక్షల శాతం కన్వెక్షన్ రేట్ పెంచాలని ,కేసులలో నిందితులకు శిక్షలు పడుటలో కోర్టు కానిస్టే బుల్ కీలక పాత్ర వహించాలని,నాన్ బేలబుల్ వారెం ట్స్ ఎగ్జిక్యూటివ్ చేయాలని,బాధితులకు న్యాయం జరగాలంటే కేసుల్లో నిందితులకు శిక్షలు పడాలని,

పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెంచాలని,జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు.కోర్టు డ్యూటీ విధులు నిర్వహించే సిబ్బంది సిడిఓ లతో శనివారం ఎస్పి కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమములో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ముఖాముఖీ గా మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ క్రైమ్ ఎగనెస్ట్ ఉమెన్, ఎస్సీ ఎస్టీ ఫోక్సో మర్డర్, రాబరీ కేసులలో శిక్షల శాతం కన్వెక్షన్ రేట్ పెంచాలని, నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలని తెలిపారు. సాక్షులను షెడ్యూల్ ప్రకారం తప్పకుండా కోర్టులో హాజరు పరచాలని సూచించారు. నాన్ బేలబుల్ వారెంట్ వెంటనే ఎగ్జిక్యూట్ అయ్యేవిధముగా చూడాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ట్రయిల్ బ్రేక్ కావద్దని తెలిపారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ మరియు గ్రేవ్ కేసులలో సంబంధిత సాక్షులను కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా మోటివేట్ చేయాలని సూచించారు., నేరస్థులకు కేసులలో శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు మరియు నేరస్తులలో మార్పు వస్తుందన్నారు, నేరస్తులకు శిక్ష పడితే ప్రజలలో భద్రతా భావం పెరుగుతుందన్నారు. ప్రజల భద్రతా భావాన్ని పెంచడం మనందరి బాధ్యతని తెలిపారు. నేరస్తులకు శిక్షలు పడే విధంగా కోర్టు డ్యూటీ అధికారులు విధులు నిర్వహించాలన్నారు. నాన్ బేలబుల్ వారెంట్స్ పై పెండింగ్ ఎందుకు ఉందో క్లుప్తంగా అడిగి తెలుసుకుని ఎగ్జిక్యూటివ్ గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పోక్సో క్రైమ్ ఎగనెస్ట్ ఉమెన్ కేసులలో ఉన్న ప్రాపర్టీని త్వరగా కోర్టులో డిపాజిట్ చేయాలని తెలిపారు. ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో ట్రాయల్ సమయంలో సంబంధిత ఇన్వెస్టిగేషన్ అధికారులు తప్పకుండా మానిటర్ చేయాలని సూచించారు. క్రమం తప్పకుండా కోర్టుకు వెళ్లాలని సూచించారు.చార్జిషీట్ కోర్టులో దాఖలు చేసేటప్పుడు సంబంధిత పేపర్లు అన్నీ ఒకసారి చెక్ చేసుకుని దాఖలు చేయాలని చెప్పారు.కోర్టు డ్యూటీ వర్టికల్ లో పారదర్శకంగా విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు అందజేస్తామని తెలిపారు.సమన్స్, వారెంట్ మరియు కోర్టు డిస్పోజల్ కన్వెక్షన్,కాంప్రమైజ్, అక్విటల్ తదితర సమాచారాన్ని ప్రతి రోజు సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు, సమన్స్, వారెంట్స్ పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు, ఎఫ్ఐఆర్ నుండి చార్జిషీట్ వరకు ప్రతి ఒక్కటి సక్రమంగా ఉండేటట్లు మానిటర్ చేయాలని ఎస్పి సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి కె. నరసింహ రెడ్డి, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్

మురళి, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు, కోర్టు లైజనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా, గంజాయి నిర్మూలనపై కఠిన చర్యలు

## ఏఎస్పీ శివం ఉపాధ్యాయ.

**ఏటూరునాగారం, మార్చి 15(జనంసాక్షి)**

ములుగు జిల్లా ఎస్పీ శబరిష్. ఉత్తర్వుల మేరకు ఏటూరునాగారం సబ్ - డివిజన్ లో పశువుల అక్రమ రవాణాకు మరియు గంజాయి నిర్మూలన కి అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు.2024 సంవత్సరములో అక్రమంగా పశువులను తరలిస్తున్న వారిపై ఏటూరునాగారం సబ్ - డివిజన్ లో 10 కేసులు నమోదు చేసి 162 పశువులను సంరక్షించి గోశాలలకు తరలించడం జరిగింది. ఇట్టి 10 కేసులలో 42 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. కాగా ఈ సంవత్సరం అనగా 2025 లో జనవరి 1 నుండి నేటి వరకు అక్రమంగా పశువులను తరలిస్తున్న వారిపై 10 కేసులు నమోదు చేసి అట్టి 10 కేసులలో 26 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. ఇట్టి 10 కేసులో 169 పశువులను సంరక్షించి గోశాలలకు తరలించడం జరిగింది.గంజాయి వంటి మత్తు పదార్థాలకు సంబంధించి ఏటూరునాగారం సబ్ - డివిజన్ లో 2024 సంవత్సరంలో మొత్తం 10 కేసులు నమోదు చేసి 13,74,825 విలువ కలిగిన 4805 కేజీ ల గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగింది, ఇట్టి 10 కేసులలో మొత్తం 38 మంది నేరస్తులు పాల్గొనగా 37 మంది నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలియజేశారు. 2025 సంవత్సరం జనవరి నుండి నేటి వరకు 01 కేసు నమోదు చేసి 63,000 విలువ కలిగిన 2547 కేజీ ల గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగిందని, ఇట్టి 01 కేసులో మొత్తం (04) నలుగురు నేరస్తులు పాల్గొనగా వారిలో (03) ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలియజేశారు.



గంజాయి రహిత సమాజం కోసం ఏటూరునాగారం సబ్ - డివిజన్ పోలీస్ అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. హై స్కూల్ స్థాయి నుండి డిగ్రీ కాలేజీ స్థాయి వరకు మరియు ఏటూరునాగారం సబ్-డివిజన్ లో అన్ని గ్రామాల వారీగా గంజాయి నిర్మూలన కోసం "యాంటీ డ్రగ్ వారియర్స్" పేరుతో ప్రత్యక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది, వాటిని నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుంది.

ఏటూరునాగారం సబ్ - డివిజన్ లో ఎఎస్పీ స్థాయి నుండి ఎస్ఐ స్థాయి వరకు అందరూ పోలీస్ అధికారులు ప్రభుత్వ, ప్రవేటు హైస్కూల్, ఇంటర్, డిగ్రీ కాలేజీలలో ఉన్న అధ్యాపకుల సహాయంతో అక్కడికి నేరుగా వెళ్లి గంజాయి నిర్మూలన పై విద్యార్థిని, విద్యార్థులలో అనేక అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాము. గంజాయి మరియు మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహనా కోసం సబ్ - డివిజన్ మరియు జిల్లా స్థాయిలో యువత కి వాలీబాల్ టోర్నమెంట్ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది యువ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం సబ్ - డివిజన్ పరిధిలో గంజాయి కేసులో ఉన్నటువంటి పాత నేరస్థులపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయడం జరిగింది, నిరంతరం వారిపై నిఘా పెంచడం జరుగుతుంది.

ఏటూరునాగారం సబ్ - డివిజన్ లో యాంటీ నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాలతో అన్ని అనుమానిత ప్రదేశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం నిత్యం తనిఖీలు చేయడం జరుగుతుంది.

ఇటువంటి అనేక కార్యక్రమాలను నిర్వహించి గంజాయి నిర్మూలన కోసం ములుగు పోలీసు ఎనలేని కృషి చేస్తుంది అని తెలియజేయడం జరిగింది. ప్రజలకు హాని కలిగించే గంజాయి వంటి మాదకద్రవ్యాల రవాణా గురించి ఎవరి వద్ద అయినా ఖచ్చితమైన సమాచారం ఉంటే పోలీస్ శాఖకు వెంటనే డయాల్ 100కి గాని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి గాని కాల్ చేసి సమాచారం తెలియజేయాలనీ ప్రజలను కోరుకుంటూ, అలాంటి నేరస్థులపై పోలీసులు తప్పకుండ కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరుగుతుంది.

# ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి

**ములుగు ప్రతినిధి, మార్చి 15(జనంసాక్షి)**



వడదెబ్బ నుంచి రక్షణ కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లోని సమావేశం మందిరంలో శనివారం మాతా శిశు సంరక్షణ బృంద సిబ్బంది, ఆర్బిఎస్కే ప్రోగ్రాం సిబ్బంది సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు మరియు స్కూల్ పిల్లలకు వడదెబ్బ నుండి రక్షణ పొందుటకు ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని, వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తల సమన్వయంతో శిశు సంరక్షణ సిబ్బంది, నిర్దిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకుని ప్రణాళికల యుతంగా, గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు నిరంతర పరీక్షలు నిర్వహించాలని, గర్భిణీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపాలని, గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను గుర్తించి వారికి పోషకాహార పట్ల అవగాహన కల్పించాలని, సాధారణ కాన్పు ఉపయోగాలు మరియు సిజేరియన్ కాన్పు వల్ల జరిగే నష్టాలను గర్భిణీ స్త్రీలకు వివరించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసూతులను చేయించుకోవాలనే విషయాలపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని, తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని, సమయానుకులంగా పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని బాలింతలకు తెలియజేయాలని, డిఎంఎన్ హెచ్ఓ గోపాల్ రావు తెలిపారు. అలాగే ఆర్బిఎస్కే కార్యక్రమంలోని భాగంగా జిల్లాలోని అన్ని హాస్టళ్లను, పాఠశాలలను, అంగన్వాడి సెంటర్లలోని స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించాలని, పాఠశాల, హాస్టల్ విద్యార్థులకు వడదెబ్బ వల్ల కలిగే నష్టాలను తెలియజెప్పి తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల స్కూలు విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వారికి ఓఆర్ఎస్ పాకెట్లను

అందుబాటులో ఉంచాలని తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు ఆర్బిఎస్కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ నరహరి, ఆర్బిఎస్కే ప్రోగ్రాం డాక్టర్స్ సిబ్బంది, మాతా శిశు సంరక్షణ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నితీష్... ఆగయా

- సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గుడ్‌న్యూస్
- ఐపీఎల్‌లో బరిలో నితీశ్‌కుమార్ రెడ్డి
- నితీశ్‌కు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్




సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గుడ్‌న్యూస్. యంగ్ ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్ రెడ్డి ఈ ఐపీఎల్‌లో బరిలో దిగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో గాయపడ్డ నితీశ్ ప్రస్తుతం నేషనల్ క్రికెట్ అకాడమీ కోలుకుంటున్నాడు. తాజాగా అతడు పూర్తి ఫిట్?నెస్ సాధించాడు. ఈ మేరకు బీసీసీఐ నుంచి నితీశ్‌కు ఫిట్‌నెస్ క్లియరెన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో జరిగిన ఫిట్‌నెస్ టెస్టులను నితీశ్ దిగ్విజయంగా పూర్తి చేశాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. యో-యో టెస్టు కూడా పాస్ క్లియర్ చేశాడని సమాచారం. దీంతో ఐపీఎల్‌లో ఆడేందుకు బీసీసీఐ నితీశ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్లు తెలిసింది. ఇక త్వరలోనే నితీశ్ సన్‌రైజర్స్ క్యాంప్‌లో కలవనున్నాడు. అయితే దీని గురించి ఇంకా అధికారిక పకటన రావాల్సి ఉంది. కాగా, 2025 ఐపీఎల్ కోసం నితీశ్‌ను సన్?రైజర్స్ రూ.6 కోట్లకు రిటైన్ చేసుకుంది. 2023లో ఐపీఎల్ అరంగేట్రం చేసినా, గతేడాదే నితీశ్ వెలుగులోకి వచ్చాడు. 13 ఇన్నింగ్స్‌లో 303 పరుగులు బాది సత్తా చాటాడు. అందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక బంతితోనూ రాణించి 3 వికెట్లు తీశాడు. ఈ క్రమంలో సన్‌రైజర్స్‌కు కీలక ప్లేయర్‌గా మారిపోయాడు.

# ఈసారి మరింత బలంగా టైటాన్స్

### మెరికల్లాంటి ప్లేయర్లను కొనుగోలు చేసిన గుజరాత్



ఐపీఎల్లో 2022లో ప్రవేశించిన గుజరాత్ టైటాన్స్ జట్టు.. కొద్ది కాలంలోనే తన ఆటతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆడిన తొలి సీజన్ లో నే విజేతగా నిలిచిన టైటాన్స్.. తర్వాత సీజన్లో రన్నరప్ గా నిలిచింది. ఇక గతేడాది మాత్రం ఎనిమిదో స్థానంలో నిరాశపర్చింది. తొలి రెండు సీజన్లలో అటు బ్యాట్, ఇటు బంతితో కెప్టెన్ గా హార్దిక్ పాండ్యా జట్టును ముందుకు నడిపించాడు. గత సీజన్ లో అతను వెళ్లిపోవడంతో శుభమాన్ గిల్ సారథ్య బాధ్యతలు మోశాడు. ఇక గతేడాది మెగావేలంలో తాము ఎక్కడైతే బలహీనంగా ఉన్నామో, అక్కడ ఫోకస్ పెట్టి, మెరికల్లాంటి ప్లేయర్లను కొనుగోలు చేయడం ప్లస్ పాయింట్. పేపర్ పై చూస్తే చాలా బలంగా కనిపిస్తున్న టైటాన్స్, మైదానంలో అలాంటి ప్రదర్శన చేయాలని ఆ జట్టు అభిమానులు కోరుకుంటున్నారు. గతేడాది మెగావేలం సందర్భంగా కొంతమంది కీలక ప్లేయర్లను వదిలేయక తప్పలేదు. డేవిడ్ మిల్లర్, మోహిత్ శర్మ, మహ్మద్ షమీ, నూర్ అహ్మద్ లాంటి వాళ్లను రిలీజ్ చేసి, వేలంలో జోస్ బట్లర్, కగిసో రబాడ, గ్లెన్ ఫిలిప్స్ లతో పాటు కొంతమందిని కొనుగోలు చేసింది. జట్టు బ్యాటింగ్ విషయానికొస్తే కెప్టెన్ గిల్, బట్లర్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, గ్లెన్ ఫిలిప్స్, షారూఖ్ ఖాన్ లతో పటిష్టంగానే ఉంది. ఆల్ రౌండర్ గా రషీద్, వాషింగ్టన్ సుందర్ అటు బ్యాట్ తోనూ, ఇటు బంతితోనూ సత్తా చాటగలరు. ఇక బౌలింగ్ విషయానికొస్తే భారత పేసర్లు మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఇషాంత్ శర్మలతోపాటు విదేశీ ప్లేయర్లు రబాడ, గెరాల్డ్ కొయెట్జీలతో బలంగా కనిపిస్తోంది. సరైన కూర్పుతో ముందుకు వెళితే నాకౌట్ లోకి ఈజీగా వెళ్లగలుగుతుంది. వేలానిక ముందు మిల్లర్ ను రిలీజ్ చేసి టైటాన్స్ తప్పు చేసిందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మిడిలార్డర్లో తను వేగంగా పరుగులు సాధించి, ఒంటిచేత్తో మ్యాచ్ ను మలుపు తిప్పగల సామర్థ్యం అతని సొంతం. అలాంటి ప్లేయర్ ప్రస్తుతం జట్టులో లేదు. అయినప్పటికీ టాపార్డర్ లో మాత్రం బట్లర్ లాంటి విధ్వంసకర ఆటగాళ్లతో ప్రమాదకరంగా ఉంది. అతను స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే ప్రత్యర్థులకు గడ్డు కాలమే. ఏదేమైనా మరోసారి ఈ సీజన్ లో టాప్-2లో ఉండాలని ఆ జట్టు టార్గెట్ పెట్టుకుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**గుజరాత్ టైటాన్స్ పూర్తి స్క్వాడ్:**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, గ్లెన్ ఫిలిప్స్, షారుక్ ఖాన్, రాహుల్ తేవాటియా, నిషాంత్ సింధు, షెర్ఫేన్ రూథర్ ఫర్డ్, మహిపాల్ లోమ్రోర్, రషీద్ ఖాన్, సాయి కిషోర్, అర్షద్ ఖాన్, జయంత్ యాదవ్, కరీం జనత్, వాషింగ్టన్ సుందర్, కుమార్ కుషాగ్ర, అనుజ్ రావత్, జోస్ బట్లర్, గెరాల్డ్ కోయెట్జీ, మనవ్ సుథార్, గుర్నూర్ బ్రార్, ఇషాంత్ శర్మ, కగిసో రబాడ, కుల్వంత్ ఖేజ్రోలియా, ప్రసిద్ కృష్ణ, మహ్మద్ సిరాజ్.

## నా దినచర్య, అభ్యాసాన్ని మార్చుకున్నా : వరుణ్ చక్రవర్తి

భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తుతం టీమ్ ఇండియాలో సుపరిచితమైన పేరు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం యశస్వి జైస్వాల్ స్థానంలో చివరి నిమిషంలో అతన్ని జట్టులోకి తీసుకున్నారు. జట్టులోకి వచ్చినందుకు అతను సెలెక్టర్లు, కెప్టెన్ రోహిత్ శర్మ నుండి విమర్శలను కూడా ఎదుర్కొన్నాడు. అయితే, అతను ఆటతీరుతో అందర్నీ ఆకట్టుకున్నాడు. జట్టు టైటిల్ గెలవడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. 2021 టీ20 ప్రపంచ కప్ నుంచి టీమిండియా ముందుగానే నిష్క్రమించిన తర్వాత తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని అతను వెల్లడించిన షాకింగ్ విషయం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఈ సమయంలో అతను తన జీవితంలోని కొన్ని కఠినమైన అనుభవాలను పంచుకున్నాడు. టోర్నమెంట్ నుంచి భారత్ నిష్క్రమించిన తర్వాత, భారతదేశానికి తిరిగి రావద్దని తనను హెచ్చరించారని, చెన్నైలోని తన ఇంట్లో వారిని కూడా బెదిరించినట్లు వరుణ్ వెల్లడించాడు. 'ఇది నాకు చెడ్డ సమయం' అని వరుణ్ ఒక యూట్యూబ్ షోలో ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. నా దినచర్య, అభ్యాసాన్ని మార్చుకోవలసి వచ్చింది. గతంలో నేను ఒక సెషన్‌లో 50 బంతులు ప్రాక్టీస్ చేసేవాడిని, తర్వాత దాన్ని రెట్టింపు చేశాను. సెలెక్టర్లు నన్ను తిరిగి పిలుస్తారో లేదో తెలియకపోవడం కష్టంగా ఉంది. మూడవ సంవత్సరం తర్వాత, అంతా అయిపోయిందని నాకు అనిపించింది. మేము ఐపీఎల్ గెలిచాము, ఆపై నాకు కాల్ వచ్చింది. దీనితో నేను చాలా సంతోషించాను అని తెలిపాడు.

# రోహిత్ కొనసాగేనా?

### ఇంగ్లాండ్ సిరీస్‌లో రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగే అవకాశం

ఇటీవల రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీం ఇండియా ఛాంపియన్ ట్రోఫీని గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు భారత జట్టు జూన్‌లో మైదానంలోకి అడుగుపెడుతుంది. అది ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడేందుకు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. కానీ ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే రోహిత్ శర్మ ఈ పర్యటనలో టీం ఇండియా తరఫున ఆడతాడా.. ఆ సమయంలో అతడు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడా లేదా? అతని కెప్టెన్సీలో భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనలో ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది కాబట్టి ఈ ప్రశ్నలన్నీ తలెత్తుతున్నాయి. ఈ పర్యటన సందర్భంగా రోహిత్ టెస్ట్‌ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని కూడా వార్తలు వచ్చాయి. అయితే ఇటీల తన రిటైర్మెంట్ వార్తలను తిరస్కరించారు. ఇప్పుడు అతని కెప్టెన్సీ గురించి కూడా ఒక కీలక అప్ డేట్ వచ్చింది. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ కెరీర్‌లో ఒక పెద్ద మలుపు తిరిగింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన ఒక నివేదిక ప్రకారం.. రోహిత్ శర్మ మరో పెద్ద పర్యటనకు జట్టును కెప్టెన్‌గా నియమించడానికి భారత క్రికెట్ నియంత్రణ మండలి, దాని సెలక్షన్ ప్యానెల్ సపోర్ట్ దక్కించుకున్నాడు. దీని అర్థం ఇంగ్లాండ్ పర్యటనలో రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం వల్ల రోహిత్ టెస్ట్ కెరీర్ కొనసాగుతుందని అర్థం అవుతుంది. 2024-25 ఆస్ట్రేలియా పర్యటనలో టీం ఇండియా 3-1 తేడాతో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ సమయంలో రోహిత్ ప్రదర్శన పై విమర్శలు వచ్చాయి. రోహిత్ సిరీస్ చివరి మ్యాచ్‌లో ఆడకూడదని నిర్ణయించుకున్నాడు. రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకోవడంతో ఈ సిరీస్ ముగిసిన వెంటనే అతను టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతాడని అభిమానుల్లో పుకార్లు వ్యాపించడం ప్రారంభించాయి. కొంతమంది సీనియర్లు కూడా రోహిత్ టెస్ట్ ఫార్మాట్‌ను విడిచిపెట్టాలని భావించారు. కానీ రోహిత్ తన విమర్శకులకు తగిన సమాధానం ఇస్తూ ఒక పెద్ద ప్రకటన ఇచ్చాడు. సిడ్నీ టెస్ట్ రెండో రోజు లంచ్ సమయంలో స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ రోహిత్ శర్మ మాట్లాడుతూ, 'ఇప్పుడు పరుగులు రావడం లేదు, కానీ 5 నెలల తర్వాత కూడా అవి రావని హామీ లేదు. నేను కష్టపడి పనిచేస్తాను. కానీ ఈ నిర్ణయం రిటైర్మెంట్ గురించి కాదు. బయట ల్యాప్‌టాప్, పెన్ను, కాగితం పట్టుకుని కూర్చున్న వ్యక్తులు రిటైర్మెంట్ ఎప్పుడు వస్తుందో, నేను ఏ నిర్ణయాలు తీసుకుంటారో అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ సిరీస్‌లోని 3 మ్యాచ్‌లలో రోహిత్ 3, 6, 10, 2, 9 పరుగులు చేశాడు. అంటే భారత కెప్టెన్ 5 ఇన్నింగ్స్‌లలో 6.20 సగటుతో మొత్తం 31 పరుగులు చేశాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్ సిరీస్‌లో బిసిసిఐ కొత్త కెప్టెన్‌తో వెళ్లవచ్చని ప్రచారం జరిగింది. కానీ ప్రస్తుతానికి అది జరిగేలా కనిపించడం లేదు.




**టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రమోషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత జట్టును విజేతగా నిలబెట్టడంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయానంతరం రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతాడని జోరుగా ప్రచారం జరిగింది. కానీ ఈ ఊహాగానాలకు రోహిత్ శర్మ చెక్ పెట్టాడు. తాను వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం లేదని, వదంతులు వ్యాప్తి చేయవద్దని కోరాడు. కానీ ఎప్పటి వరకు జట్టులో కొనసాగుతాననే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు.**

# సూర్యకుమార్‌కు ముంబయి జట్టు పగ్గాలు?

### పాండ్య, బుమ్రా గైర్హాజరీతో నిర్ణయం

2025 ఐపీఎల్‌కు రంగం సిద్ధమైంది. మరో వారం రోజుల్లో టోర్నమెంట్ ప్రారంభం కానుంది. మార్చి 22న కోల్‌కతా- ఆర్సీబీ మ్యాచ్‌తో ఈ ఎడిషన్?కు తెర లేవనుంది. ఈ క్రమంలో ఈసారి ఏయే జట్టుకు ఎవరు కెప్టెన్‌గా వ్యవహరించనున్నారో క్లారిటీ వచ్చేసింది. అయితే మోస్ట్? సక్సెస్‌ఫుల్ ముంబయి ఇండియన్స్ జట్టు కెప్టెన్సీలో మాత్రం మార్పు జరిగే ఛాన్స్ ఉంది! ఎందుకంటే ఈ ఎడిషన్‌లో ముంబయి మార్చి 23న చెన్నై సూపర్ కింగ్స్‌తో తమ తొలిమ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కు చెన్నై చెపాక్ స్టేడియం వేదిక కానుంది. అయితే ఈ మ్యాచ్‌లో ముంబయి జట్టుకు రెగ్యులర్ సారథి హార్దిక్ పాండ్య కాకుండా స్టార్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించే ఛాన్స్ ఉంది. ఆ మ్యాచ్‌కు పాండ్య దూరం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఆ సీజన్‌లో ముంబయి క్వాలిఫైయర్‌కు అర్హత సాధించకపోవడం వల్ల, హార్దిక్‌పై సస్పెన్షన్ కొనసాగుతూ వచ్చింది. ఇలా ఐపీఎల్ నిబంధనలతో పాండ్యకు షాక్ తగిలినట్లైంది! దీంతో తాజా ఎడిషన్‌లో తొలి మ్యాచ్‌కు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది.




ఇక వైస్‌కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా కూడా గాయం కారణంగా తొలి రౌండ్ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. దీంతో పాండ్య, బుమ్రా గైర్హాజరీలో సూర్య కెప్టెన్‌గా జట్టును నడిపించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరోవైపు జట్టులో మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్ రోహిత్ శర్మ ఉన్నప్పటికీ, అకడు సారథ్యం బాధ్యతలు తీసుకోకపోవచ్చు. అందుకే మేనేజ్‌మెంట్ కూడా సూర్యకే తాత్కాలిక బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉంది. ఇక మిగిలిన సీజన్ మొత్తానికి హార్దిక్ మళ్లీ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు.

# ఈసారి మాదే విజయం

- తొలి సీజన్‌ను పునరావృతం చేస్తాం: హీలే మ్యాథ్యూస్
- మహిళల ప్రీమియర్ లీగ్ ముగింపు దశకు మూడో సీజన్




ఫైనల్లో లో దిల్లీ క్యాపిటల్స్ జట్టును ఢీకొట్టేందుకు ముంబయి ఇండియన్స్ మహిళా జట్టు సిద్ధమైంది. మంబయి ఇప్పటికే ఒకసారి టైటిల్ను సొంతం చేసుకోగా.. దిల్లీ గెలిస్తే తొలిసారి అవుతుంది. వరుసగా మూడు సీజన్లలోనూ దిల్లీ ఫైనల్కు చేరుకోవడం గమనార్హం. అయితే, మరోసారి మొదటి ఎడిషన్ ఫలితాన్నే పునరావృతం చేస్తామని ముంబయి ప్లేయర్ హీలే మ్యాథ్యూస్ వ్యాఖ్యానించింది.
"మరోసారి ఫైనల్ కు చేరుకోవడం ఆనందంగా ఉంది. దీని కోసం చాలా శ్రమించాం. తొలి సీజన్లో మేం విజేతగా నిలిచాం. ఇప్పుడు అదే ఫలితాన్ని పునరావృతం చేయాలని అనుకుంటున్నాం. టైటిల్ అందుకొన్న క్షణాలు ఇప్పటికీ గుర్తున్నాయి. ఫైనల్లో దిల్లీని ఓడించి రెండో కప్పు గెలుచుకుంటామని భావిస్తున్నా" అని హీలే వ్యాఖ్యానించింది. ప్రస్తుతం 17 వికెట్లు తీసిన హీలేనే పర్పుల్ క్యాప్ హోల్డర్. అదే విధంగా అత్యధిక పరుగుల జాబితాలోనూ మూడో స్థానం ఆమెదే. మూడు అర్ధశతకాలతో 304 పరుగులు చేసింది.

**హీలే సూపర్ ప్లేయర్..: హర్మన్**
"మాకు చక్కని అవకాశం వచ్చింది. సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతున్నాం. నాలుగు రోజుల వ్యవధిలో మేం మూడు మ్యాచ్లను ఆడాల్సి వచ్చింది. వాటన్నింటినీ ఆస్వాదించాం. ఇప్పుడు మాకు చాలా కీలకమైన మ్యాచ్. ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ఉన్నారు. హీలే గురించి ఎంత చెప్పినా తక్కువే జట్టు కోసం దేనికైనా సిద్ధంగా ఉంటుంది. బౌలింగ్ తోపాటు బ్యాటింగ్ లోనూ కీలక పాత్ర పోషిస్తోంది. తొలి ఓవర్ను ఎవరికైనా ఇవ్వాలనుకుంటే హీలే వైపే నేను మొగ్గు చూపిస్తా. ఆమెపై మాకున్న నమ్మకం అలాంటిది" అని ముంబయి కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ వ్యాఖ్యానించింది.

# బంగారు వ్యాపారస్తులపై దాడి చేసిన నిందితుల అరెస్ట్

- 10 తులాల బంగారు నగలు, 22 తులాల వెండి నగలు, ఒక కారు, రెండు బైకులు, 7 ఫోన్లు జప్తు
- 9 మంది దోషులలో ఏడుగురు అరెస్టు ఇద్దరూ పరారీ
- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్






**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 15 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల కేంద్రానికి చెందిన నలుగురు వ్యాపారస్తులు ఈ నెల 6 న వ్యాపార నిమిత్తం హైదరాబాదులో నగలు తయారు చేయించుకుని తిరుగు ప్రయాణంలో కొల్లాపూర్ సమీపంలో గల అంకిరావుపల్లి స్టేజి దగ్గర కారులో వస్తున్న వారిని అటకాయించి దాడి చేసిన 9 మంది వ్యక్తులలో 7 గురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పని పాట లేక జల్సాలకు అలవాటు పడిన కొందరు యువకులు అడ్డదారులు తొక్కి అందాలమెక్కాలని ఆశతో, పక్కవాడిని మోసం చేస్తూ అలవోకగా బతికేయాలని చూస్తూ మోసాలకు తెగబడుతున్నారు. పెంట్లవెల్లి గ్రామానికి చెందిన బంగారు వ్యాపారం స్తులు ప్రతి గురువారం మార్కెట్ కావడంతో హైదరాబాద్ వెళ్లి నగలు తయారు చేయించుకుని వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు. ఈ క్రమంలో ఆరోజు కూడా టి.ఎస్-07-ఎఫ్.ఎస్-1717 కారులో వ్యాపారస్తులు రాజవర్ధన్, వెంకటేశ్వర్లు, రమేష్, రాఘవేంద్ర చారి లు హైదరాబాద్ వెళ్ళి నగలు చేయించుకుని సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో తిరుగు ప్రయాణమయ్యారు. అదేపనిగా దొంగ తనాలకు అలవాటుపడ్డ వనపర్తికి చెందిన బోల్లమోని బాబు, బొల్లమోని అంజి, హైదరాబాద్ కు చెందిన నందిమల్ల హరి గణేష్, యాత రవి, వనపర్తికి చెందిన పుట్టపాకుల శ్రీకాంత్, పెంట్లవెల్లి గ్రామానికి చెందిన భువనగిరి గిరిధర్ నాయుడు, సాయికుమార్, హరికృష్ణ అఖిల్ లు 9 మంది కలిసి ఈ వ్యాపారస్తులపై రెక్కి నిర్వహించి టి.ఎస్ 06 ఇ.ఆర్ 1296 నెంబర్ గల కారులో హైదరాబాదు నుండి బయలుదేరుతున్న వ్యాపారస్తుల ను వెంబడిస్తూ, ఎంత దూరంలో వస్తున్నది, ఎక్కడికి వస్తున్నది, ఎంతమంది కలిసి వస్తున్నది, ఎప్పటికప్పుడు రెక్కీ నిర్వహిస్తున్న వారికి సమాచారం చేరవేస్తూ, సమీపంలో ప్రతి పరిస్థితిని గమనిస్తూ, ఏర్పాటు చేసుకున్న ప్రాంతానికి చేరుకునే వరకు అందరూ చేరుకునేలా ఎప్పటికప్పుడు చరవాణి ద్వారా మాట్లాడుకుని, కొల్లాపూర్ సమీపాన ఉన్న అంకిరావపల్లె స్టేజి దగ్గర రాత్రి పదిన్నర గంటల సమీపంలో రోడ్డుకు అడ్డంగా రాళ్లు పెట్టి కారును అటకాయించారు. ఈ లోపు అందరూ కారుకు దగ్గరగా మారణాయుధాలతో దాడికి తెగబడుతూ, ఈరోజు ఆ వ్యాపారస్తులను చంపైన సరే నగలను దొంగిలించాలని మాట్లాడుకుంటూ ఏకంగా కారు బానేట్ మీదకి అఖిల్ అనే ముద్దాయి అద్దాలు పగలగొట్టపోగా, బంగారు వ్యాపారస్తులు చాలా చాకచక్యంగా, సమయస్ఫూర్తితో కారును వేగంగా నడిపి, కారు మీద ఉన్న అఖిల్ కిందపడేలా కారును ఉరికించి, కారులో ఉన్న నలుగురు వ్యాపారస్తులు ప్రాణాపాయం లేకుండా తప్పించుకుని వెళ్ళగా, కారు మీద దాడి చేసిన అఖిల్ కు బాగా గాయాలు కావడంతో అక్కడ ఉన్న వారందరూ వెంటనే పరారై వెళ్లిపోయారు. ఈ క్రమంలో ఆ వ్యాపారస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు.నం.23/2025 కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. పోలీసులు చాకచక్యంగా ఈనెల14 న ఎస్పీ ఆదేశాల మేరకు కొల్లాపూర్ సిఐ, ఎస్ఐ, పెంట్లవెల్లి ఎస్సై,పోలీసులు రెండు బృందాలుగా సాయంత్రం 6 గంటలకు వాహనాల తనిఖీ చేస్తుండగా ఎ1 నిందితుడైన బుల్లమూని బాబును అరెస్టు చేసి, మిగతా వారి వివరాలు సేకరించి, మిగతా వారిని పట్టుకుని విచారించగా వివరాలు మొత్తం తెలిపారు, ఇప్పటికే 24 కేసుల్లో దోషులుగా ఉన్నారని తెలిపారు. వారి దగ్గర నుండి 10 తులాల బంగారు నగలు, 22 తులాల వెండి నగలు, ఒక కారు, రెండు బైకులు, 7 ఫోన్లు జప్తు చేశారు. 9 మంది దోషులలో ఏడుగురు దొరికి 2 పరారీలో ఉన్నారు అని తెలిపారు. వారినీ కూడా వెంటనే పట్టుకుంటామని తెలిపారు. చాకచక్యం చూపించిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# సామాజిక న్యాయం సౌభ్రాతృత్వమే కాంగ్రెస్ ధ్యేయం






- కార్పొరేషన్లకు 6వేల కోట్లు
- రాష్ట్ర ఎంపీల ఫోరం చైర్మన్, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి
- తెలంగాణ చరిత్రను కాపాడుకుందాం : మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 15 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో 6 వేలకోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూ రు చేసిందని రాష్ట్ర ఎంపీల ఫోరం చైర్మన్ డాక్టర్ మల్లు రవి అన్నారు. శనివారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మస్జిద్ల ఇమామ్,హాఫీజ్, మౌజన్ లను పూలమాల లు శాలువాలతో తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మలురవి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు సమన్యాయం కల్పించాలని లక్ష్యంతో 6 వేల కోట్ల రూపాయలను కేటాయించడం గాక మరో రెండు వేల కోట్లను కేటాయించి బ్యాంకుల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. జూన్ రెండవ తేదిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువతకు నిధులు కేటాయించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇఫ్తార్ పార్టీకి విచ్చేసిన ముస్లిం సోదరులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

**జామా మస్జిద్‌కు 50 లక్షలు: జూపల్లి కృష్ణారావు**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జామా మస్జిద్ ను ఎంపీ డాక్టర్ మల్లురవి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు డాక్టర్ కూచకుల్ల రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి లతో కలిసి పరిశీలించారు. నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబుర్రహ్మాన్ అభ్యర్థన మేరకు శనివారం సాయంత్రం జామా మసీదును సందర్శించి అక్కడ అవసరాలను గుర్తించారు. ఈ సందర్భంగా వారి దృష్టికి అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చేయాలని హబీబ్ వారి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పాల్గొన్న ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు 50 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రకటన చేశారు. సందర్భంగా నాగర్ కర్నూల్ ముస్లిం మైనారిటీలు ఎంపీ మల్లురవి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల రాజేష్ రెడ్డి, స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉభేదుల కోత్వాల్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అంటే గంగా జమున తహసీబ్ అన్నారు. సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన తెలంగాణ చరిత్రను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. విద్యా ద్వారానే అభివృద్ధి సాధ్యమవు తుందని అందుకు ప్రతి కుటుంబం కృషి చేయాలని జూపల్లి కృష్ణారావు కోరారు.

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ పట్టణంలో ముస్లింల కోసం షాదిఖాన కోసం నిదులు మందూరు చేస్తున్నామని ప్రకటించారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కోత్వాల్, గద్వాల మాజీ జడ్పీ చైర్పర్సన్ సరిత,నాగర్ కర్నూల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబ్ ఉర్ రహ్మాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఇర్ఫాన్, ముస్లిం మైనారిటీ మత పెద్దలు సాదిక్ పాషా, మొహమ్మద్ ఇబ్రహీం, యాకుబ్ బావాజీర్, షేక్ ఫరీద్ అహ్మద్, హబీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కోకాపేట జిపబిలోని హెూటల్లో అగ్నిప్రమాదం

**రాజేంద్రనగర్,మార్చి15(జనం సాక్షి) :**
నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో కోకాపేట జిఎబి లోని బహుళ అంతస్థులోని గ్రాండ్ ఫోర్ లోని హెూటల్లో గ్యాస్ ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఎసిపి రమణ గౌడ్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న హెూటల్లో ఒక్కసారి గ్యాస్ లీకై ఉదృతంగా వ్యాపించడంతో కిచెన్ లో పూర్తిగా మంటలు వ్యాపించాయి. అక్కడే పని చేస్తున్న వెస్ట్ బెంగాల్ కు చెందిన షేక్ రిజ్వాన్(18) వరంగల్ కు చెందిన రాకేష్, ఆంధ్రప్రదేశ్ సామర్లకోటకు చెందినశివ దుర్గ ప్రసాద్(50), వెస్ట్ బెంగాల్ కు చెందిన మహమ్మద్ అన్వర్(34), ఫారుక్ మాలిక్,(35) ఆంధ్రప్రదేశ్ రామచంద్రపురం కి చెందిన రాజు లకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే పోలీసులు క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం స్థానిక కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన ఆరుగురిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.

## వణ్యప్రాణుల వేటగాళ్లు అరెస్ట్

### పోలీసుల అదుపులో నాటు తుపాకుల కలిగిన 8 మంది

**నర్సాపూర్, మార్చి15(జనం సాక్షి) :**
వన్యప్రాణాలను హతమార్చేందుకు నాటు తుపాకులతో తిరుగుతున్న ఎనిమిది మంది వ్యక్తులను అటవీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకున్న సంఘటన మెదక్ జిల్లా నర్సాపూర్‌లో చోటుచేసుకుంది. ఎఫ్ఆర్ఓ అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం నర్సాపూర్ మండలం నత్నాయిపల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను నాటు తుపాకీలతో వేటాడేందుకు ప్రయత్నిస్తున్న బొంతపల్లి, షేర్‌ఖాన్‌పల్లి, నత్నాయిపల్లి, హత్నూరా గ్రామాలకు చెందిన ఎనిమిది మంది ముఠా సభ్యులను శనివారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి మూడు నాటు తుపాకులు, ఒక కత్తి, గన్ పౌడర్లను స్వాధీనం చేసుకున్నారు,ముఠా సభ్యులపై తెలంగాణ అటవీ చట్టం -1967, వన్యప్రాణుల చట్టం-1972 క్రింద కేసు నమోదు చేశారు. నిందితులను నర్సాపూర్‌లోని జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు తరలించామని ఎఫ్ఆర్ఓ అరవింద్ తెలిపారు. ఈ కేసులో బొంతపల్లి వాసులు యాసిన్, కృష్ణ, శంకరయ్య, వీరస్వామి, నత్నాయిపల్లి గ్రామ నివాసులు శ్రీకాంత్, విజయ్, భానుప్రసాద్, హత్నూరా వాసి పోచయ్యలను నిందితులుగా గుర్తించారు. ఈ దాడుల్లో సెక్షన్ ఆఫీసర్ సాయిరాం, బీట్ ఆఫీసర్ గోపాల్‌రెడ్డి, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
16 మార్చి 2025

# వాస్తవాలు చెబితే బిఆర్ఎస్ తట్టుకోవడం లేదు

- అందుకే ఆగీ చేయాలని చూస్తున్నారు: మంత్రి సురేఖ



**హైదరాబాద్, మార్చి15 (జనంసాక్షి) :** తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకోవడానికి బీఆర్ఎస్ భయపడుతోందని, ప్రజల ముందు తాము చేసిన తప్పులు బయటపడుతాయనే భయంతోనే అసలు విషయాలను దాచిపెట్టాలని ప్రయత్నిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో అడ్డుపడుతూ బీఆర్ఎస్ సభ్యులు అనవసరంగా అర్థం లేకుండా వ్యవహరించడం సబబు కాదని, ప్రజలు ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని అన్నారు. 'బీఆర్ఎస్ సభ్యులు నిజాలను తెలుసు కోవాలంటే భయపడుతున్నారు. వారికీ వాస్తవాలు ఎదుర్కొనే ధైర్యం లేదు. అందుకే అసలు విషయాలను వినకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు,' అని కొండా సురేఖ అన్నారు. 'సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించడం సరైంది కాదు. నిరసన తెలుపాలంటే వాకౌట్ చేసి వెళ్లాలి, కానీ సభలోనే అరుస్తూ నినాదాలు చేయడం అసంబద్ధం. ఇది అసలు ప్రజాస్వామ్యానికి తగిన విధానం కాదని ఆమె అన్నారు. అంతకుముందు, సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలిలో ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విస్తృతంగా నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక విషయాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయన ప్రసంగానికి అడ్డు తగిలేందుకు బీఆర్ఎస్ సభ్యులు ప్రయత్నించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. 'నిజాలను దాచిపెట్టాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు. సభను అడ్డుకునే ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు,' అని కొండా సురేఖ హెచ్చరించారు. 'ఇకనైనా బీఆర్ఎస్ సభ్యులు తమ వైఖరిని మార్చుకోవాలి. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ సభా విధులను కాపాడాలి.' అని ఆమె అన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించాలి

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలో ప్రజా సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాలలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు, మెనూ అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది సమయ పాలన, భోజన ఏర్పాట్లు, నాణ్యతలు తనిఖీ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసినందున యంత్రాంగం పరిపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పెండింగ్ ఫైల్స్ పరిష్కరించాలని సూచించారు. వచ్చే సోమవారం నుండి ఉదయం 10.30 గంటల నుండి అన్ని మండలాల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలపై దరకాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి సోమవారం ఎన్ని దరకాస్తులు వచ్చాయి, ఎన్ని పరిష్కారం అయ్యాయో జిల్లా అధికారులు, తహసీల్దార్లు నివేదిక ఇవ్వాలని సూచించారు. జిల్లా కేంద్రంలో అధికారులు, మండల కేంద్రంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, హాజరు నివేదిక అందచేయాలని ఆయన స్పష్టం చేశారు. సెలవుల కొరకు ముందస్తు తన అనుమతి తీసుకోవాలని, తదుపరి ప్రజావాణికి హాజరయ్యే సిబ్బంది వివరాలు ఇవ్వాలని, ముందస్తు లేకుండా గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి వారంలో కనీసం రెండు రోజులకు తగ్గకుండా మండలాలు, గ్రామాల్లో పర్యటించి సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు, మెనూ అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది సమయ పాలన, భోజన ఏర్పాట్లను తనిఖీ చేయాలని, తనిఖీ నివేదిక అందచేయాలని ఆదేశించారు. అధికారులు గ్రామస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ ద్వారా విద్యార్థులకు సులభతర విద్యా బోధన

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



చెన్నారావుపేట, మార్చి 15(జనం సాక్షి): ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా విద్యార్థులకు సులభతర విద్యా బోధన అందుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని 11 ప్రాథమిక పాఠశాలల్లో ఏఐ ద్వారా విద్యా బోధన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. శనివారం మండలంలోని జల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద శనివారం వరంగల్ జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ బోధన ప్రారంభించినట్లు తెలిపారు.

**10వ తరగతిలో పదికి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తా: జిల్లా కలెక్టర్ సత్య శారద...**

పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ సత్య శారద సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తానని తెలిపారు. మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలన్నారు. స్టోర్ రూమ్ లో సరుకులను బియ్యాన్ని పరిశీలించి సక్రమంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని తెలుసుకొని మధ్యాహ్నం అందించిన భోజనాన్ని, అందిస్తున్న ఆరోగ్య పాల ప్యాకెట్ గడువు తేదీలను పరిశీలించి తాజావి ఎప్పుడికవుడు అందించాలన్నారు. అంగన్వాడి కేంద్ర భవనానికి పెయింటింగ్ వేయకపోవడం, నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ భవనంలోని కిటికీలకు వెంటనె మెష్ లు ఏర్పాటు చేయాలని, నిర్వహణ సక్రమంగా చేస్తూ మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అంగన్వాడి సూపర్వైజర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సృజన్ తేజ, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, మండల విద్యాశాఖ అధికారజిని సరళ, జిల్లా రిసోర్స్ పర్సన్ రాయపురెడ్డి, ఎంపీఓ శ్రీధర్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు జగన్మోహన్, ఈర్య, అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడి టీచర్, సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి బీచ్‌లో అక్రమ కట్టడాల తొలగింపు

- ఏపీ హైకోర్టు ఆదేశాలతో రంగలోకి దిగిన అధికారులు

**విశాఖపట్టణం, మార్చి15 (జనంసాక్షి) :** విశాఖ జిల్లా భీమిలి బీచ్‌లో విజయసాయిరెడ్డి కుమార్తె నేహా రెడ్డి అక్రమ కాంక్రీట్ నిర్మాణాలను కూల్చివేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు పైపైన నిర్మాణాలను తొలగించి మమ అనిపించారు. పాక్షికంగా తొలగిచడంపై జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మరో మారు హైకోర్టును ఆశ్రయించారు. అక్రమ నిర్మాణాలు పూర్తిగా తొలగించాలని అధికారులను ఆదేశించింది. నిర్మాణాల తొలగింపునకు అయ్యే ఖర్చును నేహారెడ్డి నుంచి వసూలు చేయాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు.. బీచ్ సందర్శకులకు ఇబ్బంది లేకుండా కట్టడాలు తొలగిస్తున్నారు. సుమారు 10 అడుగుల మేర భూమి లోపల వరకు తవ్వి కాంక్రీట్ గోడలను ధ్వంసం చేస్తున్నారు.

# డంపింగ్ యార్డు రద్దు కోసం ఆందోళన

- 39వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు

**సంగారెడ్డి, మార్చి 15 (జనంసాక్షి) :** 39 రోజులుగా డంపింగ్‌యార్డు రద్దుపై ఆందోళనలు, నిరహారదీక్షలు చేస్తున్న సర్కారు స్పందించకుండా మౌనంగా ఉందని రైతు జేఏసీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి సర్కారుపై ధ్వజమెత్తారు. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ సమీపంలో జీహెచ్ఎంసీ అధికారులు రాంకీ సంస్థచే ఏర్పాటు చేయిస్తున్న డంపింగ్‌యార్డును వెంటనే రద్దు చేయాలని చేస్తున్న రిలేనిరహారదీక్షలు గుమ్మడిదల, నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల్లో శనివారానికి 39వ రోజుకు చేరుకున్నాయి. గుమ్మడిదలలో కానుకుంట గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరహారదీక్ష చేపట్టారు. నల్లవల్లిలో రైతు మహిళా సంఘాల సభ్యులు రిలే నిరహారదీక్ష చేపట్టారు. కొత్తపల్లిలో గ్రామయువకులు దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా రైతు జేఏసీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్యారానగర్ డంపింగ్‌యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గుమ్మడిద మండల వ్యాప్తంగా 13 గ్రామాల ప్రజలు, అఖిలపక్షాల పార్టీల నాయకులు, అన్ని కులసంఘాలు, యువజన సంఘాలు డంపింగ్‌యార్డుకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఆందోళనలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడిదల మండల ప్రజల ఓపికను పరీక్షించోద్దని హెచ్చరించారు. ఇకనైనా రాష్ట్ర సర్కారు, జిల్లా యంత్రాంగం స్పందించి డంపింగ్‌యార్డును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు జేఏసీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, పుట్ట నర్సింగ్‌రావు, మందభాస్కర్‌రెడ్డి, సురభి నాగేందర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్, నక్క వెంకటేశంగౌడ్, కాలకంటి రవీందర్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు సదానందరెడ్డి, మంద బలరాంరెడ్డి, ఆంజనేయులు యాదవ్, కుమ్మరి ఆంజనేయులు, కొరివి సురేశ్, మన్నెరామకృష్ణ, కొత్తపల్లి మల్లేశ్‌గౌడ్, దేవేందర్‌రెడ్డి, రాజుగౌడ్, రైతు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం పదవులు వదులుకున్న చరిత్ర మాది

- పదవుల కోసం వెంపర్లాడిన వ్యక్తి ఉత్తమ్: హరీష్ రావు



**హైదరాబాద్, మార్చి15 (జనంసాక్షి) :** గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సమాధానం ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రసంగంపై మాజీ మంత్రి హరీశ్ విమర్శలు గుప్పించారు. అటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై విమర్శలు చేశారు. అసెంబ్లీ లాబీలో మాట్లాడిన ఆయన.. పోతిరెడ్డిపాడుపై తాము 40 రోజులు కొట్లాడామని చెప్పారు. కిరణ్ కుమార్‌రెడ్డి తనకు మంత్రి పదవి ఇస్తాడనే ఆశతో ఉత్తమ్ కుమార్‌రెడ్డి నోరు మూసుకున్నాడని అన్నారు. తెలంగాణ హక్కుల కోసం పదవులు వదులుకున్న చరిత్ర తమదని, ద్రోహ చరిత్ర ఉత్తమ్‌దని చెప్పారు. కృష్ణా జలాలకు సంబంధించి సెక్షన్ 3 తీసుకొచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు అన్నారు. కృష్ణా జలాల కోసం పోరాడింది తామని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వ్యతిరేకించింది తామేనని చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో పంటలు ఎండడానికి కారణం కాంగ్రెస్ పార్టేనని ఆరోపించారు. వారి చేతగాని తనంవల్ల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఉత్తమ్ తప్పులు మాట్లాడి సభను తప్పు దోవ పట్టించారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలను ఖండిస్తూ తాము ఆయన ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేశామని తెలిపారు. కేసీఆర్ సభలో ప్రతిపక్ష నాయకుడని, ఆయనను అగౌరవపర్చడం సబబు కాదని సూచించారు. తమకు స్పీకర్ మైక్ ఇవ్వలేదని, సభలో ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని కోరామని అన్నారు. కానీ రేవంత్‌రెడ్డి విజ్ఞత, సంస్కారం లేకుండా మాట్లాడారని హరీశ్‌రావు అన్నారు. ఇంత నీచపు మాటలు మాట్లాడే సీఎంను తానెప్పుడూ చూడలేదని చెప్పారు. ఉత్తమ్ కుమార్ పచ్చి అబద్దాలు మాట్లాడారని, కృష్ణా జలాలలో అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టేనని ఆరోపించారు. విద్యాసాగర్ వెళ్లి తాత్కాలికంగా ఒప్పందం చేసుకున్నారని, అప్పుడు ప్రాజెక్టులు లేక 299 టీఎంసీలకు ఒక్క సంవత్సరానికి ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. తెలంగాణ అధికారులు ఈ సంవత్సరం ఎందుకు ఒప్పుకున్నారని ప్రశ్నించారు. అప్పుడు పోతిరెడ్డిపాడు కోసం 40 రోజులు అసెంబ్లీని స్తంభింపజేసింది తామేనని మాజీ మంత్రి చెప్పారు. నాడు పదవుల కోసం ఉత్తమ్ పెదవులు మూసకున్నారని, తెలంగాణకు ద్రోహం చేసి ఉత్తమ్ మంత్రి అయ్యారని విమర్శించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి చంద్రబాబు వద్ద భోజనం చేసి కృష్ణ నీటిని అప్పగించారని ఆరోపించారు.

# కొమ్మాల జాతరలో ఉద్రిక్తత

- పోలీసుల స్వల్ప లాఠీఛార్జీ





**వరంగల్ ప్రతినిధి, మార్చి 15 (జనం సాక్షి):** వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా గిర్ని బావి సెంటర్లో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రభ బండ్లను తరలించడంలో బల ప్రదర్శన నిరూపించుకోవడానికి చేసిన ప్రయత్నంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొని పోలీసులు ప్రశాంత వాతావరణంలో ప్రభ బండ్లను తరలించడానికి స్వల్ప లటి చార్జి చేశారు. శనివారం నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, సిఐలు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది ప్రహార కాస్తు విధులు నిర్వహిస్తుండగా దుగ్గొండి మండలం గిర్ని బావిలో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ తమ రాజకీయ ప్రాబల్యం చాటుకోవడానికి బల ప్రదర్శన చేసుకోవడానికి కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలకు ప్రభ బండ్లు కట్టడం ఆనవాయితీ. ఈ సందర్భంగా గిర్నిబావి సెంటర్లో శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలు తమ ప్రభ వాహనాల ద్వారా తరలిస్తుండగా వేలాదిమంది గిర్ని బావి సెంటర్ క వచ్చి డీజే సౌండ్లతో ప్రభలను తరలిస్తుండగా ఘర్షణ వాతావరణం నెలకొని భారీ కేడ్లను తొలగించారు. కార్యకర్తల మధ్య స్వల్ప ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు జోక్యం చేసుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అప్రమత్తమై ప్రశాంత వాతావరణన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా వరంగల్ డిసిపి అంకిత్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి పలువురు పోలీస్ అధికారులకు సూచనలు తెలిపి ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు నెలకొలకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజకీయ పార్టీల నాయకులతో ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని అన్నారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు తమ ప్రాబల్యం చాటుకోవడానికి గిర్ని బావిలో ప్రచారం నిర్వహిస్తుండగా తీవ్ర గంద్రగోళము నెలకొనడంతో పోలీసులు స్థితులను పరిస్థితులను చక్కదిద్దారు..



# నా జీవితంలో ఎన్నో అలుపెరగని పోరాటాలు

- సహకరించండి.. మరింత అభివృద్ధి చేస్తాం
- 22 ఏళ్లలో రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేస్తా : నారా చంద్రబాబునాయుడు

**అమరావతి, మార్చి15 (జనంసాక్షి) :** జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా తణుకులో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్ద ప్రజలతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంను ప్రజలు పలు ప్రశ్నలు వేశారు. దానికి చంద్రబాబు సమాధానం ఇచ్చారు. '47 ఏళ్ల క్రితం అసెంబ్లీకి వెళ్ళాను. 41 ఏళ్లుగా అసెంబ్లీకి వెళుతున్నాను. పదేళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. నా జీవితం అంతా అలుపెరుగని పోరాటం. నా చివరి రక్తపు బొట్టు వరకు మీకు సేవ చేయాలనేదే నా సంకల్పం. ఇప్పటి వరకు ఎంత పనిచేశానో, రాబోయే 5, 10 ఏళ్లలో అంతకంటే రెట్టింపుగా పనిచేస్తాను. మీ సహకారం ఇవ్వండి. రాబోయే 22 ఏళ్లలో మన రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా చేస్తాను' అని చంద్రబాబు తెలిపారు. అలాగే అడిగిన మరికొన్ని ప్రశ్నలకు కూడా సీఎం రిప్లై ఇచ్చారు. ఆరోగ్యశ్రీలో కొన్ని టెస్టులు చేయడం లేదని నందిని అనే మహిళ ప్రశ్నించారు. అలాగే పెన్షన్ కోసం సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసినా ఇవ్వడం లేదని మరొకరు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ముఖ్యమంత్రి సమాధానమిస్తూ.. 'నేను వచ్చింది మీకు బాధ్యతలు కూడా గుర్తు చేయడానికి. ఇలా ఏ సీఎం అయినా నాలాగా వచ్చారా.. ఎవరికైనా మైక్ ఇచ్చారా.. ఎవరైనా వచ్చినా పరదాలు కట్టుకుని వచ్చా రు.. విమానంలో అలా తిరిగి వెళ్ళిపోయేవారు. ఇది ప్రజా ప్రభుత్వం.. సంక్షేమం, అభివృద్ధి రెండు చేయాలనేదే నా అభిమతం. 2004లో టీడీపీని గెలిపించి ఉంటే ఏపీ ఎక్కడికో వెళ్ళిపోయేది. 2019లో నన్ను గెలిపించి ఉంటే, విభజన రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. దానిలో నా తప్పు ఉంది. గుజరాత్‌లో స్థిరమైన ప్రభుత్వం వలన అభివృద్ధి సాధ్యమైంది. స్థిరమైన ప్రభుత్వం ఉంటే అభివృద్ధి స్థిరంగా సాగుతుంది" అని చెప్పుకొచ్చారు. ఏపీలో ఇప్పుడు ఉన్నది ప్రజాప్రభుత్వమన్నారు. వైసీపీకి అధికారం ఇస్తే ఏపీని అంధకారంలోకి నెట్టేశారని మండిపడ్డారు. వేరే వాళ్లు వస్తే ఏదో చేస్తారని ఓట్లేశారన్నారు. ఐదేళ్లలో విపరీ తంగా అపపులు చేసి వెళ్లారని సీఎం వ్యాఖ్యలు చేశారు. మన ఆరోగ్యానికి ఎందుకు ఇబ్బందులు వస్తున్నాయో ఆలోచించాలన్నారు. తిండి, తాగేనీరు, అపరిశుభ్రత వలన వస్తున్నాయని కూడా గమనించాలన్నారు. ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్‌తో 25 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించామన్నారు. విజన్ రూపొందించడమే కాదని.. తలసరి ఆదాయం పెరిగిందా లేదా అని పరిశీలిస్తున్నామని అన్నారు. వారసత్వంగా 87 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలిపోయారని...దానిని తీయడానికి నాలుగైదు నెలలు పడుతుందన్నారు. స్వర్ణాంధ్ర కోసం ఉద్యమం చేస్తూనే, స్వచ్ఛాంధ్ర కోసం ఉద్యమం చేయాలన్నారు. వేస్ట్ ఎనర్జీ కింద కంపోస్టు తయారుచేయడానికి ఒక టెక్నాలజీ వచ్చిందని తెలిపారు. బయో డైవర్సిటీ పేరుతో 10 లక్షలతో మెటీరియల్ పెడితే, కంపోస్టు తయారు చేయవచ్చని చెప్పారు. తణుకు ఎన్టీఆర్ పార్క్‌ను తాను డెవలప్ చేశానని.. కానీ దానిని నాశనం చేశారని ఫైర్ అయ్యారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370